www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 352 బుధవారం, సెప్టెంబర్ 03, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు

సెమికాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ



2లో

## ఉత్తరాదిలో వర్ష బీభత్సం

పలు రాష్ట్రాల్లో వరదలతో అతలాకుతలం

ఢిల్లీని ముంచెత్తిన యుమునా వరదలు



2లో

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

నదుల అనుసంధానంతో రవాణా సులభతరం

రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినల్ల అభివృద్ధి

బల్క్ నుంచి కంటైనర్ కార్గోగా మారాలి

పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ప్రధానంగా దృష్టి

ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 02:** ఆంధ్రప్రదేశ్‌లో లాజిస్టిక్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో నదుల అనుసంధానం చేపట్టాలని ఎప్పటినుంచో కోరుతున్నానని, గంగా నుంచి కావేరీ వరకు నదులను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్‌లో ఏర్పాటు- చేసిన ఈస్ట్ కోస్ట్ మారిటైమ్ లాజిస్టిక్స్ సమ్మిట్‌లో సీఎం పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై చంద్రబాబు పారిశ్రామిక ప్రతినిధులతో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మారిటైమ్ లాజిస్టిక్స్ అభివృద్ధిపై దేశంలోని వివిధ పోర్టులు, కార్గో హ్యాండ్లింగ్ కంపెనీలకు చెందిన 62 మంది సీఈఓలతో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..

మిగతా2లో...



ఎవ్వరు కూడా రద్దు చేయని పథకాలు అవి

వైఎస్ బాటలోనే తానూ ముందుకు వెళుతున్నా

వైఎస్ కలలుకన్న ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేస్తాం

వైఎస్సార్ మెమోరియల్ అవార్డుల కార్యక్రమంలో సీఎం రేవంత్

సేంద్రియ వ్యవసాయవేత్త సుభాష్ పాలేకర్‌కు అవార్డు అందచేత

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

ఆరోగ్యశ్రీ అన్నా..వైఎస్సే

**హైదరాబాద్,సెప్టెంబర్ 02:** రైతులకు ఉచితవిద్యుత్ అందించా లన్న సంకల్పంతో దానిని అమలు చేయడం ద్వారా మాజీ సీఎం దివంగత వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తులోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్సార్ అమలు చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదు. ఆయన స్ఫూర్తిని తమ ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ దస్‌పల్లాలో నిర్వహించిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్స్ కార్యక్రమంలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సుభాష్ పాలేకర్‌కు

మిగతా2లో...

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

## కేసులో వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు



**హైదరాబాద్,సెప్టెంబర్2:** తెలంగా ణ సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. 2021లో నమోదైన కేసులో వ్యక్తిగత హాజరు నుంచి తెలంగాణ హైకోర్టు మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావును కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని సీఎం రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు 2021లో పీసీసీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదు అయింది. రేవంత్ రెడ్డిపై పలు సెక్షన్ల కింద

మిగతా2లో...



ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా

# సిబిఐకి నో

తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్,సెప్టెంబర్2:** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ వాదించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ

మిగతా2లో...

## 5వేలమంది విఆర్‌వోలకు నియామక పత్రాలు

- 5న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

**హైదరాబాద్,సెప్టెంబర్2:** నూతనం గా నియమితులైన 5వేల మంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లకు ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందజేయ నున్నట్టు- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలియజేశారు. వీఆర్వోలకు నియామక పత్రాలను మాదాపూర్ లోని హైటెక్స్ లో 5వ తేదీ నాలుగు గంటలకు అందజేయడం జరుగుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితర మంత్రులు హాజరవుతారని తెలిపారు. ఏర్పాట్లపై మంగళవారం సంబంధిత కార్యదర్శులు ఉన్నతాధికారులతో సి.ఎస్. టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి ఎంపికైన వీఆర్వోలు మధ్యాహ్నం రెండు గంటల లోపు హైటెక్స్ చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు- చేశామని చెప్పారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి దాదాపు 120 కి పైగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు- చేయాలని ఆర్.టి.సి ఎం.డి ని ఆదేశించారు. ఈ బస్సుల పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణను చేపట్టాలని సైబరాబాద్ కమిషనర్ ను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్‌లో రోడ్డు భవనాలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రెవిన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి, ఫైర్ సర్వీస్ డీజీ నాగిరెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.

## బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి అడ్డంకులు

రాహుల్ ప్రధాని కావాలన్నది వైఎస్ కోరిక

వైఎస్ వర్ధంతి సందర్భంగా పిసిసి నివాళి



**హైదరాబాద్,సెప్టెంబర్2:** గవర్నర్‌ను కలిసేందుకు బిఆర్ఎస్ నేతలు వచ్చారు కానీ.. బిజెపి ముఖం చాటేసిందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిసి రిజర్వేషన్లపై సోమవారం గవర్నర్ వద్దకు అఖిలపక్షం వెళ్లిందని అన్నారు. గాంధీ భవన్‌లో

మిగతా2లో...



2లో

## బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల

## యూరియా



సరఫరాలో రైతులకు ఇబ్బందులు రాకుండా పంపిణీ

5 రోజులలో పంట నష్టం సర్వే పూర్తి

అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

**హైదరాబాద్,సెప్టెంబర్2:** రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల సరఫరా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటు-ందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటు-లో ఉంచడానికి, కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. నిన్న ఒక్కరోజులోనే రాష్ట్రానికి 9,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కాగా, ఈ రోజు మరో 5,000 మెట్రిక్ టన్నులు చేరనున్నాయని వెల్లడించారు. ఈ యూరియా రైల్వే రేక్ పాయింట్లయిన సనత్ నగర్,

మిగతా2లో...

బుధవారం, సెప్టెంబర్ 03, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఉత్తరాదిలో వర్ష బీభత్సం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02: ఉత్తరాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వాగులు, వంకలు, నదులు ప్రమాదకర స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. యమునా ఉధృతితో ఢిల్లీ నగరం నీట మునిగింది. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరుతోంది. దిల్లీలోని యమునా నదిలో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌ల్లో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతిచెందారు. రాష్ట్రంలో పలుచోట్ల ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సిమ్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి తండ్రీ, కుమార్తె సహా ఐదుగురు మరణించారు. ఉత్తరాఖండ్‌లోని సోన్‌ప్రయాగ్ గౌరీకుండ్ మధ్య ఉన్న కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతిచెందారు. ఆరుగురు గాయపడ్డారు. దీంతో ఈ నెల 3 వరకు కేదార్‌నాథ్ యాత్రను అధికారులు తాత్కాలికంగా నిలిపివే శారు. ఉత్తరకాశీ జిల్లాలోని కమ్లా నదితో పాటు, దేహ్రాదూన్‌లోని శాలినీ నది, తెహ్రీ జిల్లాలోని అగ్లర్ నది, రుద్రప్రయాగ్‌లోని అలకనందా, మందాకిని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తు న్నాయి. పంజాబ్, హరియాణా, చండీగఢ్‌ల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. లూథి యానాలో అత్యధికంగా 216.70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పఠాన్‌కోట్, గుర్‌దాస్‌పుర్, ఫాజిల్కా, కపూర్థలా, తరన్‌తరన్, ఫిరోజ్‌పుర్, హోశియార్‌పుర్, అమృత్‌సర్ జిల్లాల్లోని పలు గ్రామాలు నీట మునిగాయి. జమ్మూ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో వరదల్లో చిక్కుకొన్న 5 వేల మందిని, 300 మంది పారా మిలటరీ దళాల సిబ్బందిని రక్షించామని సైన్యం తెలిపింది. పంజాబ్ లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర గవర్నర్ గులాబ్ చంద్ కటారియా తో పాటు- ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో అమిత్ షా ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి అధికారులతో సమీక్షించారు. వరదల్లో నష్టపోయిన పంజాబ్, జమ్మూకశ్మీర్‌లను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీఇచ్చారు.

# బీఆర్‌ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్

హైదరాబాద్ : సెప్టెంబర్ 02: ఎమ్మెల్సీ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పార్టీ అధికారికంగా బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టీ రవీందర్ రావు, పార్టీ క్రమశిక్షణ వ్యవహారాల బాధ్యులు సోమ భరత్‌ప్రకటన విడుదల చేశారు. క్రమశిక్షణ ఉల్లంఘన కింద పార్టీ నుండి బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సస్పెండ్ చేశారు. ప్రస్తుతం కవిత నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు.ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్‌ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని బీఆర్‌ఎస్ పార్టీ పేర్కొంది.కవిత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సంగతి తెలిసిందే. పార్టీ లైన్ దాటి కవిత పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కేసీఆర్ వెంట దెయ్యాలు ఉన్నారని గతంలో ఆమె వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై కూడా బహిరంగ విమర్శలు చేశారు. తాజాగా కాళేశ్వరం రిపోర్టుపై స్పందిస్తూ.. హరీశ్‌రావు, సంతోష్ రావుపై ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. కవిత వ్యాఖ్యలు పార్టీకి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉన్నాయని భావించిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కవితను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# ఘోష్ మిషన్ నివేదిక ఆధారంగా సిబిఐకి నో

(మొదటి పేజీ తరువాయి)

నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 7కి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు- కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు- హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు. సీబీఐ విచారణ తర్వాత కేసీఆర్, హరీష్‌రావులపై చర్యలు ఉంటాయని హైకోర్టుకు అడ్వకేట్ జనరల్ వెల్లడించారు. కాగా, తదుపరి విచారణ వరకు వారిపై చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్ట్.. రేవంత్ రెడ్డికి హాజరు మినహాయింపు ఇచ్చింది. తదుపరి విచారణ వచ్చే నెల 7వ తేదీకి వాయిదా వేసింది. మరోవైపు మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టేయాలని పిటిషన్ దాఖలు చేశారు. సృజన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ హైకోర్టు పీపీని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే నెల 9కి వాయిదా వేసింది.

# వారం రోజుల్లో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్, జడ్చర్ల, నాగిరెడ్డిపల్లి, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాలకు చేరుకుంటు-ందని తెలిపారు. ఇంకా, వచ్చే వారం రోజుల్లో కరాయికల్, గంగవరం, దామ్ర



పోర్టుల ద్వారా మరో 27,470 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరనుందని తెలిపారు. ఈ ఎరువులను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా డిమాండ్ కు అనుగుణంగా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత ఉండకుండా, అవసరమైన చోట తక్షణమే అందేలా సమన్వయం చేయాలని అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా ఇటీ-వల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. రైతులకు ఎటు-వంటి అన్యాయం జరగకుండా, సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అందుకోసం పంట నష్టం సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని, 5 రోజుల్లోపు పంటనష్టంపై పూర్తి నివేదికను పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసినట్లు- మంత్రిగారు వెల్లడించారు. రైతుల సంక్షేమం, వారి పంటల రక్షణ రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పునరుద్ఘాటించారు.

# సవాళ్లు ఎదురైనా..భారత్ 7.8 శాతం వృద్ధి రేటు

**పరోక్షంగా అమెరికా సుంకాలపై ఘాటు వ్యాఖ్యలు**

**సెమీకాన్ ఇండియా సదస్సులో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 02: ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందని ప్రధాని మోడీ అన్నారు. దిల్లీలోని యశోభూమిలో నిర్వహించిన సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధిస్తున్న సుంకాలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతరుల ఆర్థికస్వార్థం వల్ల ప్రపంచ పరిస్థితుల్లో అనిశ్చి తి నెలకొన్నప్పటికీ భారత్ మాత్రం స్థిరంగా అభివృద్ధి వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రపంచంలోని వివిధ కంపెనీలు మేకిన్ ఇండియా కోసం భారత్‌కు రావాలని.. ప్రపంచం కోసం తయారీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సెమీకాన్ ఇండియా 2025 సదస్సులో 40 దేశాల ప్రతినిధులు పాల్గొనడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ పాలనలో భారత్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, విధానాల్లో పారదర్శకత వంటి పలు మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్.. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని విశ్వాసం వ్యక్తంచేశారు. ఈ వృద్ధి కేవలం ఒకే రంగానికి పరిమితం కాకుండా అన్నిరంగాల్లో కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆర్థిక స్వార్థం వల్ల ఎదురయ్యే సవాళ్లు ఎదుర్కొంటామని ప్రధాని మోడీ అన్నారు. జూన్ త్రైమాసికంలో భారతదేశం బలమైన ఆర్థిక పనితీరును కనబరిచిందని ప్రశంసించారు. ఆర్థిక స్వార్థం ద్వారా నడిచే సవాళ్లను దేశం ఎలా ఎదుర్కొందో ఇదే చక్కని ఉదాహరణ అన్నారు. భారత్ 7.8 శాతం వృద్ధి రేటును సాధించిందని.. దేశ ఆర్థిక వ్యవస్థ అంచనాలను మించి రాణిస్తోందన్నారు. ఇక భారతదేశంలో సెమీకండక్టర్ భవిష్యత్తును నిర్మించడానికి అంతర్జాతీయ సమాజం సిద్ధంగా ఉందనే స్పష్టమైన సందేశాన్ని సెమికాన్ ఈవెంట్ పంపిందని తెలిపారు. తాము మేడిన్ ఇండియా ఉత్పత్తులను వినియోగిస్తున్నట్లు- ప్రపంచదేశాలన్నీ చెప్పుకొనే రోజు త్వరలోనే రానుందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో ఐదు సెమీకండక్టర్ యూనిట్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని అన్నారు. ఇటీవల జపాన్ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ భారత్-జపాన్ సంయుక్త ఆర్థిక సదస్సు లో ప్రసంగించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల నుంచి స్టార్టప్‌ల వరకూ జపాన్ భారత్‌కు అత్యంత కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. జపాన్ సంస్థలు భారత్‌లో 40 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని గుర్తుచేశారు. జపాన్ ప్రధాని ఇషిబాతో ఏఐ, సెమీ కండక్టర్లు, బుల్లెట్ రైలు, పెట్టుబడులే అజెండాగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

# గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

(మొదటి పేజీ తరువాయి)

స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలలో భాగంగా ఏపీని గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం అని అన్నారు. ఏపీ మారిటైమ్ లాజిస్టిక్స్ రంగంలో ఉన్న అవకాశాలు, పోర్టు కార్గో హ్యాండ్లింగ్ మౌలిక సదుపాయాల కల్పన, రోడ్- రైలు కనెక్టివిటీలపై సమావేశంలో చర్చించారు. పోర్టుల పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాలు, హింటర్ ల్యాండ్ కనెక్టివిటి, కార్గో రవాణా అంశాల గురించి మాట్లాడారు. రాష్ట్రంలోని వివిధ ఓడరేవుల్లో టెర్మినల్ల ఆధునీకరణ, కోల్డ్ చైన్ సదుపాయాలు, షిప్ బిల్డింగ్ మరమ్మతులు, ఎయిర్ కార్గో కనెక్టివిటీ- అంశాలపై సీఎం సుదీర్ఘంగా చర్చించారు. మారిటైమ్ లాజిస్టిక్స్‌లో అంతర్జాతీయంగా అనుసరిస్తున్న ప్రమాణాలు, ఏపీలో ఉన్న అవకాశాలు, పెట్టుబడుల గురించి సమావేశంలో ఆయన వివరించారు. ప్రతీ పోర్టుకూ కనెక్టివిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అన్నారు. రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్శిటీ, సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ త్వరలో ఏర్పాటు- చేస్తామని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. విశాఖ, అమరావతి, తిరుపతి రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు ఎయిర్ కార్గో రవాణాకు అనుకూలంగా మారుస్తామన్నారు. జీఎస్డీపీలో లాజిస్టిక్స్ రంగం వాటా 3 శాతానికి పెంచుకునే అవకాశం ఉందన్నారు. పోర్ట్ ఆధారిత ఎకానమీపైనే ఇప్పుడు ప్రధానంగా దృష్టి పెట్టామన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ త్వరలోనే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. విశాఖ పోర్టు ద్వారా ఇనుప ఖనిజాన్ని తెచ్చుకుంటారు. దానికి అనుబంధంగా టౌన్ షిప్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు చేపట్టనున్నట్లు- చెప్పారు. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం కాకినాడ సెజ్ వంటి ప్రాంతాల్లో మొత్తంగా 10 వేల ఎకరాల భూమి ఈ అవసరాల కోసం వినియోగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం 90 శాతం కార్గో అంతా బల్క్‌లోనే ఉందని, త్వరలో కంటైనర్ కార్గోగా మారాలని చెప్పారు. దుగరాజపట్నం సహా వివిధ ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, రిపైర్లు, కం-టైనర్లు, షిప్ రీసైక్లింగ్ పరిశ్రమలు పెట్టేందుకు అవకాశం ఉందన్నారు. డిజిటల్ లాజిస్టిక్స్, కార్గో ట్రాకింగ్ వంటి సాంకేతికతలు రావాలి, పోర్టులు గ్రీన్ హబ్స్‌గా మారాలని చెప్పారు. ఏపీలో రైల్ లింక్డ్ టెర్మినల్ల ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందన్నారు. లాజిస్టిక్స్ కార్పోరేషన్‌ను కూడా ప్రత్యేకంగా ఏపీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. 2046 నాటికి పోర్టులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రతి 50 కి.మీ దూరానికి ఒక పోర్టు ఉండేలా చూస్తాం. ఫార్మా, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో ఏపీదే అగ్రస్థానం. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిలోనూ మంచి వృద్ధి సాధిస్తున్నాం. మన పోర్టుల అభివృద్ధికి సహజసిద్ధ వనరులు ఉన్నాయి. షిప్‌బిల్డింగ్ విషయంలో మనదేశం చాలా వెనుకబడి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఎయిర్‌కార్గో వసతులు అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా లాజిస్టిక్ సంస్థల ప్రతినిధులు కోరారు. ఈ సమ్మిట్‌లోనే ఎయిర్‌కార్గో ఫోరమ్ ఇండియా లోగోను సీఎం ఆవిష్కరించారు. దాదాపు 20 కంపెనీల సీఈవోలు సదస్సులో పాల్గొన్నారు.సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డోలా బాలవీరాంజనేయ స్వామి, మారి-టైమ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ అంటే వైఎస్

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్సార్ మెమోరియల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రైతుల విద్యుత్ బకాయిలు రద్దు చేయడంతో పాటు-, వారిపై కేసులు కొట్టివేసి వైఎస్సార్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఉచిత విద్యుత్ ఎవరు ఇచ్చినా ఆయన పేరే గుర్తుకు తెచ్చుకుంటారని చెప్పారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.2లక్షలు ఉంటే రూ.10లక్షలు చేశాం. అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే రైతుల రుణమాఫీ అమలు చేశాం. కేంద్ర ప్రభుత్వం సహకారం లేకపోవడంతో రాష్ట్రంలోని రైతులకు యూరియా సమస్య వచ్చింది. సుభాష్ పాలేకర్ చెప్పినట్లు- సేంద్రియ వ్యవసాయం చేస్తే ఉపయోకరంగా ఉంటుంది. ఆ దిశగా రసాయన వ్యవసాయం నుంచి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అన్నారు. వైఎస్సార్‌తో తనకున్న అనుబంధాన్ని, ఆయన పాలన స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహానికి, పాలనకు వైఎస్సార్ ఒక నిలువుటద్దమని, ఆయన ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది మిత్రులుగా మన చుట్టూ చేరతారు. కానీ అధికారం పోగానే ఆ మిత్రులు కూడా మాయమైపోతారు. అయితే, వైఎస్సార్-కేవీపీల స్నేహం అలాంటిది కాదు. విద్యార్థి దశ నుంచి వైఎస్సార్ మరణం వరకు కేవీపీ ఆయనకు తోడుగా నిలిచారు. ఇప్పటికీ వైఎస్సార్ ఆలోచనలనే కేవీపీ కొనసాగిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. నేను సీఎం అయ్యాక వారానికి ఒకరిద్దరు నన్ను కలిసి, 'అన్నా, నేను మీకు కేవీపీలా పనిచేస్తా, అన్నీ నేనే చూసుకుంటా' అని చెబుతుంటారు. నేను వారికి ఒకటే చెప్పాను.. ఈ తరానికి వైఎస్ ఒక్కరే ఉంటారు.. కేవీపీ కూడా ఒక్కరే ఉంటారు. ఎవరూ కేవీపీ కాలేరు. అందుకు సర్వం వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి. వైఎస్సార్ సైతం తనపై వచ్చిన తప్పిదాలను తన ఖాతాలో వేసుకొని, జరిగిన మేలును కేవీపీ ఖాతాలో వేసే గొప్ప మనసున్న వ్యక్తి అని రేవంత్ రెడ్డి ఉద్వేగంగా ప్రసంగించారు.వైఎస్సార్ రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని, ముఖ్యమంత్రులు మారినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలను మార్చే సాహసం కూడా చేయలేని విధంగా వాటిని తీర్చిదిద్దారని సీఎం అన్నారు. 'వైఎస్సార్ స్ఫూర్తితోనే మేము రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కొనసాగిస్తున్నాం. రాష్ట్రంలో మూడు కోట్ల పది లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామంటే, ఆ స్ఫూర్తి కూడా వైఎస్సార్‌దేనని స్పష్టం చేశారు. దాన్ని పూర్తి చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. గోదావరి జలాలు చేవెళ్ల నుంచి ప్రాణహిత వరకు తరలించాలని వైఎస్సార్ ఆలోచన చేశారు. గోదావరిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్ మేమే కడతాం. ఫ్లోరైడ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వాటిని అధిగమించడానికి రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును చేపట్టారు. అది పూర్తయితే నల్గొండ జిల్లాలో 3.60లక్షల ఎకరాలకు సాగు, తాగునీరు వచ్చేది. ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నల్గొండ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఈదేశానికి రాహుల్‌గాంధీని ప్రధాని చేయాలని వైఎస్సార్ అనే వారు. ఆయన కోరిక తీర్చే బాధ్యతను నేను, షర్మిల, కేవీపీ సహా మేమంతా తీసుకుంటాం. ప్రజల సహకారం కూడా కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్‌బాబు, కేవీపీ రామచందర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సభికుల మధ్యలోనే కూర్చొని కార్యక్రమాన్ని వీక్షించారు.

# బిసి బిల్లుకు అడుగడుగునా బిజెపి అడ్డంకులు


(మొదటి పేజీ తరువాయి)

మహేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. బిసి ఓట్లతో గెలిచిన నాయకులు ఎందుకు స్పందించట్లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 3 చట్టాలు తెచ్చినా బిజెపి అడ్డుపడుతోందని మండిపడ్డారు. బిసి నాయకులమని, బిసి బిడ్డలం అని చెప్పుకునే అర్హత ఎక్కడిదని నిలదీశారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ప్రజల సొత్తు దోచుకుంటుందని, ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ కు శిక్షపడిందని విమర్శలు గుప్పించారు. ఘోష్ కమిషన్ నివేదికపై తదుపరి చర్యల నిర్ణయం బిజెపిపై ఉందని, బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎమ్మెల్సీ కవిత భాగస్వామిగా ఉన్నారని తెలియ జేశారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవాలని కెసిఆర్ ను కవిత ఎప్పుడైనా అడిగారా? అని, కవితకు ఈ రోజు కనబడుతున్న అవినీతి ఆ రోజు ఎందుకు కనబడలేదని మహేష్ గౌడ్ అని ప్రశ్నించారు. పంపకాల్లో తేడా జరిగి ఉండవచ్చని.. అవినీతి జరిగింది వాస్తవమని, వాటాల్లో తేడా తప్పు.. ప్రజా సొమ్ము దుర్వినియోగం జరిగిందనేది వాస్తవం అని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరకాల కోరిక అని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. వైఎస్ఆర్ తన కోరిక తీరకుండానే తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ తప్పకుండా ప్రధాని అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నేడు వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి. ఆ కోరిక తీరకుండానే ఆయన వెళ్లిపోయారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రతి పౌరుడు రాజశేఖరరెడ్డిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారు. రైతే ధ్యేయంగా పాలన చేసినటు-వంటి గొప్ప వ్యక్తిఆ ఆయన. కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ప్రతి కార్యకర్త వైఎస్ఆర్‌ను గుర్తుంచుకుంటారు' అని చెప్పారు. కేవీపీ రామచంద్రరావు, దానం నాగేందర్ మహానేత వైఎస్ఆర్ సేవలను గుర్తుచేసుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాదీల మృతి

హైదరాబాద్ : సెప్టెంబర్ 02: లండన్‌లో జరిగిన వినాయక నిమజ్జనం రెండు కుటుంబాల్లో విషాదం నింపింది. నిమజ్జనానికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు హైదరాబాద్ వాసులు మృతిచెందారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి వస్తుండగా రెండు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులను నాదర్‌గుల్‌కు చెందిన తర్రె చైతన్య (23), ఉప్పల్‌కు చెందిన రిషితేజ (21)గా గుర్తించారు. ఈ ఘటనలో మరో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు అక్కడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితులంతా తెలుగు రాష్ట్రాలకు చెందినవారిగా గుర్తించారు. నాదర్‌గుల్‌కు చెందిన తర్రె ఐలయ్య, మంగమ్మల చిన్నకుమారుడు చైతన్య. బీ-టెక్ పూర్తిచేసిన ఆయన.. ఉన్నత చదువుల కోసం 8 నెలల క్రితం లండన్ వెళ్లాడు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుని 8 మంది స్నేహితులతో రెండు కార్లలో నిమజ్జనానికి బయల్దేరారు. తిరిగి వస్తున్న సమయంలో వీరి కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చైతన్య, రిషితేజ మృతిచెందారు.

## లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ ప్రమాదాలపై నివారణ అవగాహన కార్యక్రమం..




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్)** :వెంకటాపూర్ మండలం విద్యుత్ శాఖ అధికారులు లక్ష్మీదేవిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించినారు వర్షాకాలంలో సంభవించే ప్రమాదాల పట్ల అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ అవగాహన కార్యక్రమం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు విద్యార్థులు సర్వత్ర హర్షం వ్యక్తం చేసినారు విద్యుత్ శాఖకు ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు, అసిస్టెంట్ లైన్మెన్ కృష్ణకర్ ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సారు..జర వేములపల్లి రోడ్ల దుస్థితిని పట్టించుకోండి

**-రోడ్లన్నీ బురదమయం**
**-అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి**
**-బస్సులు రావాయే..ప్రయాణం కష్టమాయే**
**-బురద రోడ్లపై నాట్లు వేసి నిరసన తెలిపిన గ్రామ ప్రజలు**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 02 ( పీపుల్స్ న్యూస్) :** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి రోడ్ల దుస్థితి అధ్వానంగా మారింది. ఎమ్మెల్యే సారు ..జర మా రోడ్ల దుస్థితిని పట్టించుకోండని గ్రామస్తులు మొరపెట్టుకుంటున్నారు. గ్రామంలోని రోడ్లన్నీ బురదమయమయ్యాయని, అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి దాపురించిందని, బస్సులు రాకపోవడంతో..ప్రయాణం కష్టతరమవు తుందని గ్రామస్తులు ఆందోళన చెందుతు న్నారు. ఈ సందర్భంగా బురదమయమైన రోడ్లపై నాట్లు వేసి ప్రజలు నిరసన తెలిపారు. మండల కేంద్రానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న వేములపల్లి గ్రామం ఏం శాపం చేసిందని, పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా రోడ్ల దుస్థితి మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హన్మకొండ నుండి వేములపల్లి మీదుగా బంగ్లాపల్లి వరకు వచ్చే బస్సు సౌకర్యం రోడ్లు సరిగా లేక నిలిపివేయడంతో గ్రామ ప్రజలకు రవాణా కష్టాలు మొదలయ్యాయని గ్రామస్తులు విలేకరులతో మొరపెట్టుకున్నారు. రాజకీయ గ్రహణం వీడి వేములపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం రోడ్లను మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకుడు మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.


## నీటితో పుట్టిన విద్యుత్ నీటి తడి తగిలితే ప్రాణంతకం

**.వర్షాకాలంలో విద్యుత్ తో జర భద్రం.**
**.ప్రాణాలు కాపాడుకోవాలంటే జాగ్రత్తలు పాటించండి.**
**.ఏఈ దేవ్ సింగ్ నాయక్.**
**.లైన్ ఇన్స్పెక్టర్ రామ్ చందర్.**
**.లైన్ మెన్ గుజ్జుల తిరుపతి రెడ్డి.**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్ ):**వర్షాకాలం కాలు బయట పెట్టాలంటే అప్రమత్తంగా ఉండాల్సిందే. మరి ముఖ్యంగా గ్రామల్లో కాలు బయటపెడితే నీటి గుంతలు ఎక్కడ ఉన్నాయొ అనే భయం. దాంట్లో పడితే ఇక ప్రాణాలపై ఆశ వదిలేసుకోవాల్సిందే. అంతేకాదు వర్షాకాలంలో విద్యుత్ విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ప్రాణాలకే ప్రమాదం. తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. వర్షంతో పాటు గాలి కూడా వీస్తే ఇక విద్యుత్ స్థంబాలు నేలకూలతాయి. అప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. అలాగే వాన నీటితో చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగులుతుంటాయి. ఆ సమయంలో వాటిని తాకితే ఇక పెను ప్రమాదమే సంభవిస్తుంది. నీటితో పుట్టిన విద్యుత్ కూడా నీటి తడి తగిలితే ప్రాణంతకంగా మారుతుంది.వర్షాకాలంలో ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అస్సలు నిలబడకూడదు. వీలైంతన వరకు విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. పనులమీద బయటకు వెళ్లిన సమయంలో వర్షం కురిస్తే ట్రాన్స్ ఫార్మర్ల వద్ద నిలబడకూడదు. అలాగే ఎక్కడైనా విద్యుత్ తీగలు కిందకు వంగినట్లుగా గానీ..రోడ్డుమీద పడి ఉన్నట్లుగా గానీ కనిపిస్తే వాటి వద్దకు వెళ్లకూడదు. అలాగే ఎవ్వరిని వెళ్లకుండా అప్రమత్తం చేయాలి. వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేస్తే వారు తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. మరి వర్షాకాలంలో విద్యుత్ విషయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం..ఈ జాగ్రత్తలు తప్పనిసరి..వర్షాలు పడేటప్పుడు స్టే వైర్, విద్యుత్ లైన్ల క్రింద, ట్రాన్సఫార్మర్ల వద్ద అస్సలు నిలబడవద్దు..వీలైనంతవరకు విద్యుత్ వైర్లకు, స్టే వైర్లకు, ట్రాన్సఫార్మర్లకు, ఇతర విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలి.. పశు వులను, పెంపుడు జంతువులను కూడా విద్యుత్ పరికరాలకు దూరంగా ఉంచాలి..రోడ్ మీద గానీ..నీటిలో కాని విద్యుత్ తీగ పడి వున్నట్లుగా గుర్తిస్తే తీగను తొక్కకూడదు వాటి మీద నుండి వాహనాలు నడపకూడదు..విద్యుత్ తీగలు తెగిపడినట్లుగా గుర్తిస్తే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి దృష్టికి తీసుకెళ్లాలి..-విద్యుత్ స్తంభాలను, స్టే వైర్ల ను తాకకూడదు. ఒక వేళ ఎవరైనా తాకి విద్యుత్ షాక్ బారిన పడ్డప్పుడు వారిని రక్షించడానికి విద్యుత్ ప్రవాహకాలైన లోహపు రాడ్లను ఉపయోగించకూడదు. చెక్క లేదా -ప్లాస్టిక్ తో చేసిన పైప్ లను మాత్రమే వినియోగించాలి..చెట్ల కొమ్మలపై, వాహనాలపై, భవనాలపై తెగి పడ్డ తీగలు ఉన్నట్లయితే వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి.గాలులు వీసే మయంలోను..వర్షం కురుసేసమయంలోను విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు ఉన్నట్లయితే విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసుకోవాలి..వెంటనే కంట్రోల్ రూమ్ కి తెలియజేయాలి..-లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు నీటి ప్రవాహం అధికంగా నున్నప్పుడు వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి..ఉరుములు, మెరుపులు వచ్చిన సమయంలో ట్రాన్స్ ఫార్మర్ల వద్ద గానీ, సెల్ టవర్ల వద్దగానీ, చెట్ల కింద గానీ నిలబడవద్దని సూచించారు.

## జర్నలిస్టు సుధాకర్ గౌడ్ ను సన్మానించిన గౌడ సంఘం నేతలు..





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):** సీనియర్ జర్నలిస్టు తడుక సుధాకర్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నేతలు మంగళవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జనంసాక్షి బ్యూరో గా పనిచేస్తున్న తడక సుధాకర్ గౌడ్ ఇటీవల టీఎస్ జెయు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా నియామకం అయ్యారు.కాగా సుధాకర్ గౌడ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా నియామకం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి సభ్యులు కంకటి రాజవీరు గౌడ్ తో పాటు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సుధాకర్ కు శాలువాను కప్పి, పూలబోకే అందించి సన్మానం చేశారు.సుధాకర్ మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, కోలా తిరుపతి గౌడ్, కె.వి అశోక్ గౌడ్, జక్క రమేష్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గొడిశెల సునీల్ కుమార్ గౌడ్, జాన లక్ష్మణ్ గౌడ్, కునూరు భగత్ గౌడ్, శ్రీపతి శివగౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, ముత్యాల ప్రశాంత్ గౌడ్, గొని శివ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ములుగు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**మొమెంటోలు, ప్రశంస పత్రాలు అందజేసిన ములుగు లయన్స్ క్లబ్**




**ములుగు, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):**ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ములుగు బాలుర హైస్కూల్, జడ్పీ బాలుర హైస్కూల్, జడ్పీ బాలికల హై స్కూల్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఒక్కొక్క పాఠశాల నుండి గెలుపొందిన ముగ్గురు విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేసి ప్రథమ,, ద్వితీయ,తృతీయ మొమెంటోలతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్ప హాజరై విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణ అంటే మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మన ఇండ్లలో చెట్లను నాటుకోవాలని,ప్లాస్టిక్ ను వాడకూడదని అన్నారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవగాహన కోసం ములుగు లయన్స్ క్లబ్ వారు మంచి కార్యక్రమం చేశారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లయన్ చుంచు రమేష్,లయన్ దొంతిరెడ్డి బలరాం రెడ్డి,లయన్ సానికొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ కొండి సాంబశివ, లయన్ సోమ నరసయ్య లయన్ జగన్,లయన్ ఉదయ్ తో పాటు పాఠశాలల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గోస, ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది






**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(పీపుల్స్ న్యూస్):**రైతుల గోస, ఉసురు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుందని మంగళ వారం వెంకటాపూర్ మండల కేంద్రంలో లక్ష్మీదేవి పేటలో రైతులను యూరియా కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని, యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని, పంపిణీ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుంచే రైతులు బారులు తీరుతున్నారని అయినప్పటికీ రాష్ట్రంలోని రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ..రైతాంగాన్ని అరిగోస పెడుతుందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. క్యూ లైన్లలో చెప్పులు, పాస్ పుస్తకాలు పెట్టి యూరియా కోసం రైతులు నిరీక్షిస్తున్నారన్నారు. ఒక్కో రైతుకు ఒక్క యూరియా బస్తా మాత్రమే పంపిణీ చేయడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రైతులకు సరిపడ ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు. అన్నం పెట్టే రైతులను ఆగం చేస్తున్నారంటూ మండిపడ్డారు. సకాలంలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు మండల వ్యాప్తంగా వరి నాట్లు పూర్తయ్యాయని, దీంతో పొలాల్లో యూరియా చల్లడానికి రైతులు ఎరువుల దుకాణాలకు పరిగెడుతున్నప్పటికీ..ఎరువుల దుకాణాల్లో యూరియా అందుబాటులో లేకపోవడంతో పంటలేలా పండుతాయని రైతులు దిగులు చెందుతున్నారని ఆయన ఆందోళన చెందారు. కాంగ్రెస్ ను గెలిపించినందుకే యూరియా కోసం పడికాపులు గాయాల్సిన ఆనాటి రోజులను కాంగ్రెస్ పార్టీ మళ్లీ తీసుకొచ్చిందన్నారు. రేవంత్ పాలనలో రైతులు ఎరువుల కోసం తిప్పలు పడుతున్నారన్నారు. కేసీఆర్ హయాంలో కూడా యూరియా ఇవ్వడానికి కేంద్రం సహకరించలేదని, ఇది ముందే గ్రహించిన కేసీఆర్ రెండు నెలల ముందే యూరియా బస్తాలను తీసుకువచ్చి గోడౌన్లలో నిలువ చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో రైతులు ఎప్పుడు పడితే అప్పుడు ఆనందంగా గోడౌన్లకు నడుచుకుంటూ వెళ్లి యూరియా బస్తాలు తీసుకొని వచ్చి పంటలు పండించుకునేవారని, ఇప్పుడు తెలంగాణను దోచుకోవడానికి జట్టు కట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు ఎరువుల బస్తాలు అందించలేని చేతకాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జరిగిన నష్టాన్ని గమనించిన ప్రజలు మరోమారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

## కాలేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు...

**కాలేశ్వరం పై సిబిఐ విచారణ ..కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చినందుకా..**
**కాలేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టే కుతంత్రం...**
**గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు బాబు మోడీ లతో కలిసి రేవంత్ రెడ్డి కుట్ర....**
**బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే**
**రైతులకు సకాలంలో యూరియా అందించాలి..**
**బడే నాగజ్యోతి**
**బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి**






**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):**కాలేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు.ఈ మేరకు మంగళవారం రోజున బిఆర్ఎస్ నాయకులతో కలిసి పోస్ట్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేయడం జరిగింది.ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాలేశ్వరం విచారణ పేరుతో తెలంగాణ అస్తిత్వంపై చంద్రబాబు మోడీలతో కలిసి రేవంత్ రెడ్డి భారీ కుట్ర పన్నుతున్నారని అన్నారు.తెలంగాణ వరప్రదాయని కాలేశ్వరం ప్రాజెక్టుగా మూసేసి మన గోదావరి జలాలను ఆంధ్రకు తరలించే కుట్రలు చేస్తున్నారని ఆమె అన్నారు. కాలేశ్వరం విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగించడం అంటే ప్రాజెక్టును పూర్తిగా ఎండబెట్టడమే. కాలేశ్వరం పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేయడం తెలంగాణ సమాజాన్ని మోసం చేసినట్లు లేనని ఆమె పేర్కొన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు గుండెకాయని అలాంటి ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంలో ఎస్ ఎల్ బి సి టన్నెల్ కుప్పకూలినప్పుడు సుంకిసాలులో సైడ్ వాల్ కూలితే, కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని బడే నాగజ్యోతి గుర్తు చేశారు. పదేండ్ల ప్రగతి ప్రస్థానంలో రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తెలంగాణ ఏకైక గొంతులో నిలుస్తున్న కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీని అణిచివేసే కుట్రలు తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలన్నారు.అదేవిధంగా ములుగు జిల్లాల్లో రైతులకు సకాలంలో యూరియా అందించాలని రైతులు ఇబ్బంది పడుతున్న కూడా నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి సీతక్క పట్టించుకోవడంలేదని ఆమె ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందనీ దీనికి ప్రధాన కారణం సమ్మర్ లో వచ్చే యూరియా రాష్ట్ర ప్రభుత్వం సప్లై చేసుకోకపోగా ఇప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.. రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో నిలదీయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, పోరిక విజయరామ్ నాయక్, పోమా నాయక్, భూక్య మురళి, కోగిల మహేష్, ఆకుతోట చంద్రమౌళి, గొర్రె సమ్మయ్య, గరిగే రఘు, బైకాని సాగర్, గండి కుమార్, కవ్వంపల్లి బాబు, దాసరి రమేష్, మెరుగు సంతోష్, మసిపెద్ది సత్యనారాయణ రావు, భూక్య అమర్ సింగ్, మూదం సాగర్, వాంకుడోత్ రాందాసు, దూడబోయిన శ్రీనివాస్, ఇరుప విజయ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




## వరంగల్‌లో కీటెక్స్ ఉత్పత్తి ప్రారంభం మాజీ మంత్రి కేటీఆర్ హర్షం

**హైదరాబాద్ :** ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ కీటెక్స్ వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులోని కొత్త యూనిట్‌లో వాణిజ్య ఉత్పత్తిని అధికారికంగా ప్రారంభించింది. ఈ కీలక పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ పారిశ్రామిక ప్రగతిలో ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని కేటీఆర్ పంచుకున్నారు. ఈ వార్త తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ప్రపంచమంతా కరోనా మహమ్మారితో పోరాడుతున్న క్లిష్ట సమయంలో కీటెక్స్ అధినేత సాబు జాకబ్‌తో జరిపిన వాట్సాప్ చర్చలు తనకు ఇంకా గుర్తున్నాయన్నారు. కేరళ నుంచి కీటెక్స్‌ను తెలంగాణకు రప్పించడానికి చేసిన ప్రయత్నం అంతా ఇంకా తన కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. కీటెక్స్‌తో వందలాది తెలంగాణ యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్న తన నమ్మకం వృథా కాలేదన్నారు. వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించడంపై కీటెక్స్ యాజమాన్యానికి, ఉద్యోగులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మైలురాళ్లను అందుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్ దార్శనికతకు దేశంలోనే అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్ అయిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ నిలువుటద్దం అని కేటీఆర్ అన్నారు. తమ బీఆర్ఎస్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, కేసీఆర్ నాయకత్వం, అవినీతిరహిత పాలనతోనే కీటెక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ తెలంగాణకు తరలివచ్చిందని, రాబోయే రోజుల్లో తెలంగాణ ఆర్థిక ప్రగతిలో కీటెక్స్ కీలక పాత్ర పోషిస్తుందన్న ఆశాభావాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు. కీటెక్స్ వరంగల్ యూనిట్ వివరాలుప్రపంచంలోని అతిపెద్ద పిల్లల వస్త్రాల తయారీ సంస్థలలో కేరళకు చెందిన కీటెక్స్ గార్మెంట్స్ ఒకటి. వరంగల్‌లో కొత్తగా ప్రారంభమైన ఈ యూనిట్ తో రోజుకు 1.1 మిలియన్ (11 లక్షల) పిల్లల రెడీమేడ్ వస్త్రాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడిన కీటెక్స్ ఈ వరంగల్ యూనిట్ తో త్వరలోనే యూకే, రష్యా వంటి కొత్త మార్కెట్లలోకి ప్రవేశించి తన వ్యాపారాన్ని విస్తరించాలని భావిస్తుంది. ఇప్పటికే కంపెనీ హైదరాబాద్ సమీపంలోని సీతారాంపూర్‌లో తన రెండవ భారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసింది. దీని ఉత్పత్తి సామర్థ్యం కూడా దాదాపు వరంగల్ యూనిట్‌కు సమానంగా ఉండనుంది.



## హరీశ్‌రావుపై ఆరోపణలు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏమన్నారంటే





**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. హరీశ్‌రావుపై చేసిన ఆరోపణలు తనను షాక్‌కు గురి చేశాయన్నారు ఆర్ఎస్పీ. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరి ఏడాది కాలం అయి ఉండొచ్చు. కానీ హరీశ్‌రావు సమయపాలన, ఓర్పు, స్నేహభావంతో పాటు ఆయన కృషి, ఆలోచన విధానాలపై తనకు అపార మైన అభిమానం ఏర్పడిందన్నారు. అధికార యంత్రాంగంలో కూడా చాలా మందికి ఈ లక్షణాలన్నీ లేవు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. అవినీతిమయమైన కాంగ్రెస్, బిజెపి కూటమి నుండి తెలంగాణను విముక్తి చేయడానికి సన్నద్ధం కావాల్సిన సమయం ఇది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు వద్దు - హైకోర్టు ఉత్తర్వులు





**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్?రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ చేపట్టింది. కేసీఆర్, హరీశ్‌రావు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లకు విచారణార్హత లేదని ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఏజీ వివరించారు. సీబీఐ విచారణకు ఘోష్? కమిషన్ నివేదికకు సంబంధం లేదని అడ్వకేట్ జనరల్ తెలిపారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తు చేపడుతుందని ఏజీ కోర్టుకు వివరించారు. వాదనలు విన్న హైకోర్టు విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు సిపారసు : ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు సిఫారసు, సీబీఐ విచారణ కోరుతూ కేంద్ర హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కాళేశ్వరం ఆనకట్టలపై విచారణ సీబీఐతో జరిపించాలని లేఖలో పేర్కొంది. కాళేశ్వరం నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు ఎన్?డీఎస్?ఏ గుర్తించిందని రాష్ట్ర ప్రభుత్వం లేఖలో పేర్కొంది. ప్రణాళిక డిజైన్? నాణ్యత, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని తెలిపింది. జస్టిస్ పీసీ ఘోష్ విచారణ కమిటీ కూడా లోపాలను గుర్తించిందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై అసెంబ్లీలో చర్చించామని తెలిపారు. 2022లో అప్పటి ప్రభుత్వం రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా ఇచ్చిన ఆదేశాలను సడలిస్తూ, ఇప్పటి ప్రభుత్వం జీవో విడుదల చేసిందని పేర్కొన్నారు. సీబీఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని వెల్లడించారు. నిర్మాణ లోపాల వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ నష్టం వాటిల్లందని చెప్పారు. కాళేశ్వర నష్టంపై సీబీఐ విచారణే సరైనదని అసెంబ్లీ అభిప్రాయ పడిందని అడ్వకేట్ జనరల్ న్యాయస్థానానికి తెలిపారు. రాష్ట్రంలో సీబీఐకి ప్రవేశంపై ఉన్న అడ్డంకిని తొలగిస్తూ జీవో జారీ : కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు కోసం ప్రభుత్వ ం ప్రక్రియను వేగవంతం చేసింది. రాష్ట్రంలో సీబీఐకి ప్రవేశంపై ఉన్న అడ్డంకిని తొలగిస్తూ జీవో జారీ చేసింది. తెలంగాణలో సీబీఐకి ప్రవేశం నిషేధిస్తూ 2022లో గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆంక్షల నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు జీవో ఇచ్చింది. కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణకు సహకరిస్తామని జీవోలో వెల్లడించింది. ఎన్‌డీఎస్ఏ, పీసీ ఘోష్ నివేదికలను జీవోలో ప్రభుత్వం ప్రస్తావించింది. పీసీ ఘోష్ నివేదికపై చర్చించామని జీవోలో పేర్కొంది. ప్రాజెక్టులో కేంద్ర ప్రమేయం దృష్ట్యాసీబీఐకిఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

## పంపకాల్లో తేడా వచ్చింది అందుకే ఎంపీ అనిల్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 02:** కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ సస్పెండ్ చేయడంపై కాంగ్రెస్ పార్టీ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం హైదరాబాద్‌లో స్పందించారు. కల్వకుంట్ల కవితది కుటుంబ సమస్య, డబ్బులు సమస్య అని ఆయన అవర్ణించారు. కవిత సస్పెన్షన్ విషయం కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని అంశమని స్పష్టం చేశారు. పంపకాలలో తేడా వచ్చినందుకే కవిత మాట్లాడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై పూర్తి విషయాలు బయట పెట్టాలంటూ కవితను ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. హరీష్ రావు, సంతోష్ రావు వెనక రేవంత్ రెడ్డి ఎందుకు ఉంటారని ఆయన సందేహం వ్యక్తం చేశారు. హరీష్, సంతోష్ బాగోతాన్ని బయటపెట్టిందే సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఎంపీ అనిల్ గుర్తు చేశారు. ఇక ఇదే అంశంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కవిత చెప్పిన విషయాలను సాక్ష్యంగా తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. 10 ఏళ్ల అవినీతి విషయాలను రాతపూర్వకంగా సీబీఐకి ఇవ్వాలని ఈ సందర్భంగా కవితకు ఆయన సూచించారు. తన కుటుంబంలో ఎవరెంత అవినీతి చేశారో కూడా బయట వచ్చి చెప్పాలంటూ కవితను ఆయన డిమాండ్ చేశారు. అయితేకాంగ్రెస్ పార్టీలోకికవితను తీసుకునేదే లేదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు

## హైదరాబాద్ గణేష్ నిమజ్జనం శోభాయాత్రకి ప్రత్యేక అతిథిగా అమిత్ షా.



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అలానే గణేష్ నిమజ్జన శోభాయాత్ర కూడా కన్నుల పండువగా సాగుతుంది. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో జనాలు తరలి వస్తుంటారు. అయితే ఈసారి హైదరాబాద్ గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొనేందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సెప్టెంబర్ 6న నగరానికి విచ్చేస్తున్నారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు గణేష్ శోభాయాత్రలో పాల్గొనబోతున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇక్కడ. హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం వినాయక చవితి ఘనంగా నిర్వహిస్తారు. మరీ ముఖ్యంగా ఖైరతాబాద్ బడా గణేష్ దర్శనం కోసం ప్రతి రోజు వేల మంది భక్తులు తరలి వస్తుంటారు. ఇక సెలవు దినాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. అలానే ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనానికి కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. ఖైరతాబాద్ అనేకాక భాగ్యగనరంలో గణేష్ నిమిజ్జనం శోభాయాత్ర చాలా ఘనంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఈ ఏడాది శోభాయాత్ర పాల్గొనడం కోసం కేంద్ర హోం మంత్రి అమిత్ షా హైదరాబాద్ వస్తున్నారు. ఆ వివరాలు...వినాయకుడి నిమజ్జనం నేపథ్యంలో ఆగస్టు 6, శనివారం నాడు కేంద్రం హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్ రానున్నారు. భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు అమిత్ షా నిమజ్జనం వేడుకలో పాల్గొనబోతున్నారు. ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జనం కార్యక్రమానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరు కానున్న నేపథ్యంలో నగర పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. సెప్టెంబర్ 6న ఉదయం 11 గంటలకు అమిత్ షా బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు చేరుకుంటారు. ఉదయం 11.30 గంటల నుంచి 12.30 గంటల వరకు ఐటీసీ కాకతీయలో బీజేపీ ముఖ్య నేతలతో సమావేశం కానున్నారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు చార్మినార్ దగ్గర వినాయక నిమజ్జన శోభాయాత్రలో పాల్గొననున్నారు. శనివారం మధ్యాహ్నం ఎంజే మార్కెట్ వద్ద నిమజ్జన శోభాయాత్రలో పాల్గొని.. ఆయన ప్రసంగిస్తారు. ఈ సంవత్సరం వినాయక నిమజ్జనం మీద అనేక సందేహాలు పుట్టుకొచ్చాయి. అందుకు కారణం చంద్రగ్రహణం. దీంతో నిమజ్జనం ఎప్పుడు అనే దానిపై అనేక ప్రచారాలు తెర మీదకు వచ్చాయి. ఈక్రమంలోగణేష్ ఉత్సవ కమిటీ దీనిప స్పష్టతనిస్తూ ప్రకటన జారీ చేసింది. శనివారం నాడు అనగా సెప్టెంబర్ 6వ తేదీనే గణపతి నిజమ్జనం నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దీంతో వినాయక నిమజ్జనం మీద భక్తులకు క్లారిటీ వచ్చింది. హైదరాబాద్‌లో జరిగే వినాయక నిమజ్జన వేడుకలు ప్రత్యక్షంగా చూసేందుకు భారీ ఎత్తున జనాలు తరలి వస్తుంటారు. అందుకు తగ్గట్టుగానే ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖలు ఏర్పాట్లు చేస్తున్నాయి. నిమజ్జనం కోసం ట్యాంక్ బండ్ ప్రాంతంలో పెద్దసంఖ్యలో క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంవత్సరం భారీ సంఖ్యలో విగ్రహాలు అక్కడికి చేరతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. నిమజ్జనం వేడుకలు చూడటానికి వచ్చే భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, అందిచడమే కాక ట్రాఫిక్ నియంత్రణ వంటి వాటి కోసం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## కాళేశ్వరం నివేదిక.. కేసీఆర్, హరీష్ రావుకి బిగ్ రిలీఫ్.



**హైదరాబాద్, సెప్టెంబరు 2 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్‌రావు పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో (మంగళవారం) విచారణ జరిగింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారం గా తమపై చర్యలు తీసుకోకుండా.. ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నా రు. న్యాయస్థానంలో వారు వేసిన పిటిషన్లకు అర్హత లేదని అడ్వకేట్ జనరల్ ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించినట్లు కోర్టు దృష్టికి ఏజీ తీసుకెళ్లారు. ఈ కేసును తెలంగాణ ప్రభుత్వం సీబీఐకి అప్పగించనున్నట్లు హైకోర్టుకు తెలిపారు. ఇప్పటివరకూ వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని న్యాయస్థానానికి స్పష్టం చేశారు

## చింతగూడెం వరసిద్ధి వినాయక స్వామి వద్దా అన్నదానం


**దుర్గం రాజేష్ బి ఆర్ ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల్ యూత్ నాయకులు**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం చింతగూడెం గ్రామపంచాయతి ఏజెన్సీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి వినాయక మండపం వద్దా మహిళలు పూజలు నిర్వహిస్తూ మంగళ హారతులు పట్టి ధూప నైవేద్యాలు సమర్పిస్తున్నారు దుర్గం రాజేష్ కుటుంబ సమేతంగా మండపంలో పూజలను నిర్వహించారు అయ్యగారు శ్రీకాంత్ చారి మంత్రోచరణ చేయగా కొబ్బరికాయలు కొట్టి విఘ్నేశ్వరుని మొక్కలు సమర్పించారు. ఆనందానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## దాతల సహాయం మరువలేనిది

**ముప్పనపల్లి సహాయ నిధి అధ్యక్షులు అబ్బు సతీష్,**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 ( పీపుల్స్ న్యూస్) :** కన్నాయిగూడెం మండలంలోని గుర్రేవుల గ్రామానికి చెందిన చెన్నూరు స్వరూప, గతరెండు నెలలనుండి గొంతునొప్పితో బాధపడుతుం డగా, వారం రోజుల క్రితం హన్మకొండ కూరపాటి మల్టిస్పెషాలిటి ప్రవేట్ హాస్పిటల్ లో చేర్పించగా పరీక్షలు చెసి గొంతులో గడ్డలు అవ్వగ ఆపరేషన్ చేయవలసిందిగా వైద్యులు తెలిపారు. ఆపరేషన్ చేసి డిశార్జి చేయాలంటే హాస్పిటల్ లో లక్ష రూపాయలు కట్టవలసి ఉందని స్వరూప భర్త సారయ్య రోజువారి కూలిచేస్తే గాని కుటుంబం గడవని పరిస్థితి హాస్పిటల్ లో డబ్బులు, కట్టే స్తోమత లేకపోవడంతో దాతలు ఆర్థిక సహాయం చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దీనస్థితిలో వేడుకున్నారు. స్పందించిన ముప్పనపల్లి సహాయ నిధి అధ్యక్షులు అబ్బు సతీష్, ఆధ్వర్యంలో దాతల సహాయంతో మంగళవారం హన్మకొండ కూరపాటి హాస్పిటల్ ఉన్న స్వరూపను పరామర్శించి 10.వేల రూ ఆర్థిక సహాయం అందివడం జరిగింది. దాతల సహాయం జీవితంలో మరువలేనిదని అబ్బు సతీష్ అన్నారు, సహాయం చేసిన దాతలకు పేరు పేరున ధన్యవాదములు తెలిపారు, ఈకార్యక్రమంలో సహాయ నిది సభ్యులు ఎండీ ఫైజోద్దీన్. కన్నాయిగూడెం మండలం ప్రజాపక్షం రిపోర్టర్ కొయ్యల మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత విషయంలో ఏం జరిగింది





**హైదరాబాద్:** కల్వకుంట్ల కవిత రెండు తెలుగు రాష్ట్రాలకు.. పరిచయం ఉన్న పేరు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కూతురు అయినా.. తన నైపుణ్యంతో రాజకీయాల్లో తనకుంటూ ఒక గుర్తింపు సంపాదించుకుంది. తన నాయకత్వ పటిమతో.. బీఆర్ఎస్ పార్టీలో తనకంటూ ఓ స్థానం తెచ్చుకుంది. బీఆర్ఎస్ తరఫున గతంలో ఏంపీగా.. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కవిత సేవలందిస్తున్నారు. అన్నిబానే ఉన్నాయి అనుకున్న టైమ్‌లో.. కవిత జీవితంలో పెను తుఫానుగా.. లిక్కర్ స్కామ్ కేసు వచ్చి పడింది. దీంతో ఒక్కసారిగా కవిత జీవితం.. అతాలకుతలం అయ్యింది. ఈ కేసులోనే ఆమె తీహార్ జైల్లో వంద రోజులుకు పైగా ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం కవితను అష్టకష్టాలు పడి బయటకు తీసుకొచ్చింది. బయటకు అయితే తీసుకొచ్చింది కానీ దగ్గరకు తీసుకోలేక పోయింది ఆ పార్టీ. దీంతో కవిత వెరు కుంపటి వైపు అడుగులు వేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే నాటి నుంచి నేటి వరకు కవిత ఏం మాట్లాడినా, ఏం చేసినా సెన్సేషన్‌గా మారిపోయింది. అయితే తాజాగా.. కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాలను కుదిపేసింది. బీఆర్ఎస్‌లో సునామీ సృష్టించిందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. సుదీర్ఘ చర్చల తర్వాత నేతలు, కార్యకర్తల అభిప్రాయాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కాలంలో కవిత ప్రవర్తిస్తున్న తీరు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు హైకమాండ్ ఆరోపించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కవిత సంచలన వ్యాఖ్యలు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడిన కవిత.. మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. తానిప్పుడు మాట్లాడితే తన వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర అని.. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారని అన్నారు కవిత. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారని ఆరోపించారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు కవిత. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వరకు పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? అని కవిత వ్యాఖ్యానించారు. అన్‌ఫాలో. సామాజిక మాధ్యమాల్లో కవితను వెంటనే ఆన్‌ఫాలో కావాలని బీఆర్ఎస్ ఐటీ విభాగం నుంచి పార్టీ శ్రేణులకు ఆదేశాలు వెళ్లినట్లు గులాబీ వర్గాలు చెబుతున్నాయి. ఆ వెంటనే ఎక్స్ ఖాతాలో కవితను ఫాలో అవుతున్న కార్యకర్తలు వెంటవెంటనే అన్‌ఫాలో అయ్యారు. సామాజిక మాధ్యమాల్లో ఆమెకు వ్యతిరేకంగా కామెంట్లు పెట్టడం మొదలుపెట్టారు. ఎలక్ట్రానిక్ మీడియాలో బీఆర్ఎస్ తరఫున చర్చలకు వెళ్లిన నేతలు కూడా కవిత తీరును తీవ్రంగా తప్పుబట్టారు. కొందరైతే కవిత తీరు వల్లే గత ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయం పాలైందని ఆరోపించారు. మరికొందరు తక్షణమే ఆమె పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ఎల్పీ వాట్సప్ గ్రూప్ నుంచి కవిత పీఆర్వోను తొలగించారు. హరీశ్‌రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం పోస్టులు పెట్టింది. ఆ ట్వీట్‌ను కేటీఆర్ రిట్వీట్ చేశారు. ఇది కవితకు కౌంటర్ అనే చెప్పాలి. అసలేంటీ పంచాయతీ. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవితను సీబీఐ, ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో దాదాపు 100 రోజులకు పైగా జైల్లో ఉన్న కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడంతో జైలు నుంచి విడుదలయ్యాయి. కవిత జైల్లో ఉన్న సమయంలో ఆమెకు సంఘీభావం తెలిపేందుకు కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు కూడా జైలుకు వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి. ఆమె జైలు నుంచి విడుదలయ్యాక.. ఢిల్లీకి వెళ్లి మరీ ఘన స్వాగతం పలికారు. ఇంత వరకు బాగానే ఉంది. ఆ తరువాతే ఊహించని పరిణామాలు చోటు చేసుకున్నాయి. జైలు నుంచి విడుదలయ్యాక కవిత.. కొంత కాలం సైలెంట్‌గా ఉన్నారు. ఆ తరువాత బీసీ నినాదం ఎత్తుకుని.. ఊహించని రీతిలో యాక్టీవ్ పాలిటిక్స్ నిర్వహించారు. తెలంగాణ జాగృతి పేరుతో పార్టీ అధిష్టానానికి కనీస సమాచారం ఇవ్వకుండా జిల్లాల్లో సభలు, సమావేశాలు నిర్వహిస్తూ వచ్చారు. బీసీ నినాదంతో పెద్ద ఉద్యమాన్ని చేపట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే పలు సభల్లో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కామెంట్స్ కూడా చేశారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సామాజిక న్యాయం జరుగలేదంటూ బాంబ్ పేల్చారు. అప్పటి నుంచి ఈ వివాదం మొదలైంది.

## దుండిగల్ మున్సిపాలిటి కమిషనర్ కు

# ముడుపులు. ! ?

## అదనపు అంతస్థులే... ముడుపులకు మూలం.!

**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు కొనసాగించేవారు కొందరైతే... రెసిడెన్షియల్ నిర్మాణాలకు అనుమతులు తీసుకుని కమర్షియల్ గా నిర్మాణాలు చేసే వారు మరికొందరు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు మాత్రం అక్రమ సంపాదనకు అలవాటు పడటంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శ ప్రజలలో ఉంది. కనీసం అక్రమ నిర్మాణాల వైపు కన్నెత్తి కూడా చూడకుండా... కేవలం అక్రమ సంపాదన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రూఢీ అవుతుందని ప్రజలు మండిపడుతున్నారు.




### అధికారులు అడ్డగోలు అక్రమ సంపాదన..?

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అనేక ప్రాంతాలలో అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. చాలావరకు ప్రైవేట్ హాస్టల్ల నిర్వహణ కోసం ఉరుకుల పరుగులతో అడ్డగోలుగా అంతస్తులు పెంచి నిర్మాణాలు చేస్తున్నారు. సదురు నిర్మాణదారులు అదనపు అంతస్తులు నిర్మాణం కొరకు మున్సిపాలిటీ కమిషనర్ కు, టౌన్ ప్లానింగ్ అధికారులకు పెద్ద ఎత్తున మడుపులు చెల్లిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ కారణం మూలంగానే అధికారులు కూడా అక్రమ నిర్మాణాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు .

### నోటీసులు ఇవ్వడానికి వెనకడుగు?

అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటికి నోటీసులు ఇచ్చేందుకు కూడా దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఆసక్తి చెప్పడం లేదని పలువురు విమర్శలు వినిపిస్తున్నారు. వాస్తవానికి అక్రమ నిర్మాణాలను గుర్తించిన వెంటనే... వారికి నోటీసులు అందజేసి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన పరిస్థితులు ఉన్నప్పటికీ, నిర్మాణదారులతో కుమ్మక్క అవుతున్న అధికారులు వారి వద్ద నుండి ముడుపులు తీసుకొని తమకేం పట్టుకున్నట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు దుండిగల్ మున్సిపాలిటీలో ఉన్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఖజానాకు నిధులు వెళ్లేలా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.









# మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలింది



**ఢిల్లీ:** మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆరెస్ కూలిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. అవినీతి పరులకు బీజేపీలో చోటులేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి కేసు విషయంలో కేంద్రానికి లేఖ రాసిందని తెలిపారు. సీబీఐతో దర్యాప్తు చేయాలంటూ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో 22 నెలల నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాలయాపన చేశారో.. తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.పీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు సీబీఐకి ఆ ఆధారాలు ఇచ్చి విచారణకు సహకరించాలని ఎంపీ లక్ష్మణ్ సూచించారు. కాగ్ కూడా అవినీతి జరిగింది, లోపాలు ఉన్నాయని చెప్పిందని స్పష్టం చేశారు. ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏంటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్ అవినీతికి పాల్పడ్డారు అని చెప్పారని గుర్తు చేశారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి అనకొండలు అని చెప్పిందని స్పష్టం చేశారు.ఇరువురు తెలంగాణ ఆస్తులు కొల్లగొట్టారని విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనేక మంది యువత, ఉద్యోగులు, ప్రజలు తెలంగాణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని, కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను బలిపశువును చేసారని కవిత అంటున్నారు, అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సీఎం సిద్దూ సంచలన కామెంట్స్ బీజేపీది రాజకీయ యాత్ర



**బెంగళూరు:** బీజేపీ చేపట్టిన చలో ధర్మస్థల.. అదొక రాజకీయ యాత్ర అని, తద్వారా ఎలాంటి లాభం లేదని ముఖ్యమంత్రి సిద్దరామయ్య అన్నారు. కేవలం వారు రాజకీయలబ్ధికోసమే యాత్ర చేశారన్నారు. మైసూరులో మీడియాతో మాట్లాడిన ఆయన ధర్మస్థల, చాముండి కొండలు, దసరా ఉత్సవాల విషయంలో బీజేపీ బూటకపు నిరసన సాగిస్తోందన్నారు. హిందువులను ఆకర్షించుకోవాలని వారు ప్రయత్నిస్తున్నార న్నారు. అయితే అది తప్పు అని గుర్తిస్తారన్నారు. ధర్మస్థల పట్ల మాకు అపారమైన గౌరవం ఉందన్నారు.సిట్ ఏర్పాటు చేసినప్పుడు వ్యతిరేకించని బీజేపీ, ఇప్పుడు లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందన్నారు. తానూ ఓ హిందువేనని, మా పల్లెలో రామమందిరం నిర్మించలేదా అన్నారు. బాను ముస్తాక్ ఓ కన్నడ రచయిత్రి అని, అంతర్జాతీయస్థాయిలో గౌరవం పొందారని, ఆమెతో దసరా ఉత్సవాలు ప్రారంభించడంలో తప్పేముందన్నారు. చాముండి కొండలు హిందువుల ఆస్తి అనుకున్నా దసరా పండుగ నాడహబ్బ (రాష్ట్ర పండుగ) అని అందరూ కలసి జరుపుకొనే వేడుక అన్నారు.

# ప్రైవేట్ ఫామ్‌హౌస్‌కు మారిన ధన్‌ఖడ్- అధికారిక నివాసం ఖాళీ



**ఢిల్లీ:** భారత మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సోమవారం తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఈ క్రమంలోనే సౌత్ ఢిల్లీలో ఛతర్‌పూర్ ప్రాంతంలోని ఓ ప్రైవేటు ఫామ్‌హౌస్‌కు షిఫ్ట్ అయ్యారు. ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన ఆరు వారాల తర్వాత అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. ఆయన ఈ నివాసంలో దాదాప 15 నెలలు ఉన్నారు. అయితే మాజీ ఉపరాష్ట్రపతికి టైప్-8 అధికారిక నివాసం కేటాయిస్తారు. సాధారణంగా టైప్?-8 బంగ్లాను సీనియర్ కేంద్ర మంత్రులు లేదా జాతీయ పార్టీల అధ్యక్షులకు కేటాయిస్తారు. ఈ నివాసం కేటాయించే వరకు ఆయన తాత్కాలికంగా అక్కడే ఉంటారని అధికారులు ఓ వార్తా సంస్థకు తెలిపారు. కాగా, ప్రస్తుతం ధన్?ఖడ్ షిఫ్ట్ అయిన ఫామ్?హౌస్ ఐఎన్ఎల్‌డీ నేత అభయ్ చౌతాలాకు చెందినదిగా సమాచారం.మధ్యలోనే రిటైర్మెంట్‌ఆరోగ్య కారణాలు వల్ల ధన్?ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు జులై 21న ప్రకటించారు. అదే రోజు ఆయన పదవి నుంచి తప్పుకున్నారు. అప్పటి నుంచి ధన్‌ఖడ్ ప్రజా జీవితానికి దూరంగా ఉంటున్నారు. ఆయన ఇప్పటివరకు పార్లమెంట్ హౌస్ దగ్గర్లోని ఉపరాష్ట్రపతి భవనంలో ఉన్నారు.ప్రస్తుతం ఆయన తన సమయాన్ని కుటుంబ సభ్యులతో గడుపుతున్నారు. ఆయన టేబుల్ టెన్నిస్ ఆడుతున్నారని, యోగా సాధన చేస్తున్నారని ధన్‌ఖడ్ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. కాగా, ఇటీవల ఆయన మాజీ ఎమ్మెల్యే పింఛనుకు దరఖాస్తు చేసుకున్నారు.మాజీ ఉపరాష్ట్రపతికి కల్పించే సౌకర్యాలుభారత ఉపరాష్ట్రపతిగా పనిచేసిన వారికి రిటైర్మెంట్ తరువాత పెన్షన్?తో పాటు ఉండడానికి బంగ్లా ఇస్తారు. ఇంకా పలు ఇతర సౌకర్యాలు కూడా కల్పిస్తారు. అవేంటంటే?గతంలో ధన్?ఖడ్ రాజస్థాన్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1993 ఎలక్షన్?లో కిషన్‌గఢ్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు. ఆ సమయంలో రూల్స్ కమిటీకీ సభ్యుడిగానూ పనిచేశారు. నిబంధనల ప్రకారం, రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యేలు రూ.35వేల పింఛనుకు అర్హులు. వయసు ఆధారంగా ఆ మొత్తంలో పెంపుదల ఉంటుంది. 70 ఏళ్లు దాటిన మాజీ సభ్యుడికి 20 శాతం, 80 ఏళ్లు దాటితే 30 శాతం అదనపు పింఛను అందుతుంది. దీంతో 74 ఏళ్ల ధన్‌ఖడ్‌కు రూ.42 వేలవరకు పింఛను లభించనుంది.

# పవన్ ఖేరాకు ఎన్నికల సంఘం నోటీసులు



**ఢిల్లీ:** కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరాకు ఎన్నికల సంఘం నోటీస్ జారీ చేసింది. ఆయనకు రెండు గుర్తింపు కార్డులు ఉన్న నేపథ్యంలో ఈసీ నోటీసులు జారీ చేసి సమాధానం కోరింది. న్యూఢిల్లీ జిల్లా ఎన్నికల కార్యాలయం కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరాకు ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకున్నందుకు నోటీస్ పంపింది.ఓట్ల చోరీపై కాంగ్రెస్‌ను తిడుతూ భారతీయ జనతా పార్టీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా పవన్ ఖేరాపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. పవన్ ఖేరా రెండు నియోజకవర్గాల ఓటరు జాబితాలో తన పేరును నమోదు చేసుకున్నాడని ఆయన ఆరోపించారు. ఈ రెండు గుర్తింపు కార్డు నంబర్లను బయటపెట్టారు. ఒకటి జంగ్‌పురా అసెంబ్లీ నియోజకవర్గంలో.. మరొకటి న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్నది. ఈ రెండు నియోజకవర్గాలు తూర్పు ఢిల్లీ, న్యూఢిల్లీ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోకి వస్తాయి.

# నేను చనిపోయినా సరే, దీక్ష విరమించను'

**- మరాఠా రిజర్వేషన్ ఉద్యమనేత మనోజ్ పాటిల్**



**మహారాష్ట్ర:** మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ నిరాహార దీక్ష చేపట్టిన మనోజ్ జరంగే పాటిల్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. తను చనిపోయినా సరే నిరాహార దీక్ష చేస్తున్న ఆజాద్ మైదానాన్ని వదిలి వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. ముంబయి పోలీసులు నిరాహార దీక్ష కొనసాగించడానికి అనుమతి నిరాకరించిన నేపథ్యంలో మనోజ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇకపై నిరసనకారులు ముంబయిలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంపై మనోజ్ మండిపడ్డారు. 'మరాఠా రిజర్వేషన్లకు మద్దతుగా ఎగిసిపడతున్న ప్రజా నిరసనలను మీరు తట్టుకోలేరు' అంటూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?కు గట్టి హెచ్చరిక చేశారు."నేను ముఖ్యమంత్రికి ఓ విన్నపం చేస్తున్నా. మీరు ప్రజా నిరసనలను తట్టుకోలేరు. నేను చనిపోయినా సరే, ఈ స్వేచ్ఛా మైదానం నుంచి లేవను. ఒక వేళ నేను చనిపోతే, మీరు మౌనంగా ఉండండి. ఒక వేళ మీరు పోలీసులను ఉపయోగించి, నిరసనకారులను తరిమికొట్టాలనుకుంటే, దానికి మీ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించకోకతప్పదు."- మనోజ్? జరంగే పాటిల, మరాఠా రిజర్వేషన్ ఉద్యమకారుడుస్తంభించి న జన జీవనంమరాఠాలకు రిజర్వేషన్లు కోరుతూ మనోజ్? జరంగే పాటిల్ చేపట్టిన నిరాహార దీక్ష వల్ల ముంబయి జనజీవనం స్తంభించింది. ముఖ్యంగా ఆజాద్ మైదాన్ వెలుపల నిరసనకారుల వాహనాలు ఉండడంతో ట్రాఫిక్ జామ్ అయిపోయి, సామాన్య ప్రజానీకానికి తీవ్రమైన ఇబ్బంది ఏర్పడింది. ఈ నేపథ్యంలో బొంబాయి హై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మనోజ్ పాటిల్ నిర్దేశిత నిబంధనలు, షరతులు ఉల్లంఘింటారని, అందువల్ల దీక్షకు ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. లేకుంటే కోర్టు ధిక్కరణ కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనితో ముంబయి పోలీసులు ఆజాద్? మైదాన్? ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని నిరసనకారులను కోరారు. ఈ నేపథ్యంలో మనోజ్ కుమార్? కీలక వ్యాఖ్యలు చేశారు.న్యాయం జరుగుతుందని నమ్ముతున్నా! "మేము న్యాయదేవతను నమ్ముతాం. న్యాయం జరుగుతుందని నాకు 100 శాతం నమ్మకం ఉంది. ప్రస్తుతం ముంబయిలో ఎక్కడా ట్రాఫిక్? లేదు. మావాళ్లు తమ వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించి, షెడ్లలో పార్క్? చేశారు. ఆజాద్ మైదాన్? నుంచి మమ్మల్ని తరిమికొట్టాలనుకుంటే, అది ప్రభుత్వానికే నష్టం. గత రెండేళ్లుగా మేము శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నాం. మేము ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టం పరిధిలోనే నిరసనలు కొనసాగిస్తున్నాం. కోర్టు కూడా మాకు న్యాయం చేస్తుందని మేము ఆశిస్తున్నాం."- మనోజ్ జరంగే పాటిల్, మరాఠా రిజర్వేషన్? ఉద్యమకారుడుడిమాండ్లు నెరవేరే వరకు ముంబయి నుంచి వెళ్లేదే లేదు!మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలనే తమ డిమాండ్ నెరవేరే వరకు నిరసనకారులు ముంబయి విడిచి వెళ్లరని మనోజ్ పాటిల్? స్పష్టం చేశారు. "హైదరాబాద్ గెజిట్? అమలు చేయకపోతే మేము ముంబయిని వదిలి వెళ్లం. మేము శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్నాం. కోర్టు ఆదేశాలు వచ్చిన వెంటనే, కేవలం నాలుగైదు గంటల్లోనే మావాళ్లు రోడ్లపై ఉన్న వాహనాలను, కారు షెడ్లలోకి, మైదానాల్లోకి మళ్లించారు. న్యాయదేవత బలం మావైపు ఉంది" అని ఆయన అన్నారు.

# ఢిల్లీ అల్లర్ల కేసు ఉమర్ ఖలీద్ సహా ఏడుగురు నిందితులకు బెయిల్ నిరాకరణ





**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ లో 2020లో చోటుచేసుకున్న అల్లర్ల కేసు లో నిందితులుగా ఉన్న షర్జీల్ ఇమామ్ , ఉమర్ ఖలీద్ సహా ఏడుగురు నిందితులకు బెయిల్ మంజూరు చేసేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. ఈ కేసులో ఇమామ్, ఉమర్ ఖలీద్ బెయిల్ పిటిషన్లు 2022 నుంచి పెండింగ్‌లో ఉండగా.. తాజాగా విచారణ జరిపిన ధర్మాసనం బెయిల్ పిటిషన్లను తోసిపుచ్చింది.నిందితులు ఉద్దేశపూర్వకంగానే కుట్రచేసి అల్లర్లకు పాల్పడ్డారని, దేశవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారు నిర్దోషులుగా తేలేవరకు జైల్లో ఉండటమే సరైనదని సొలిసిటర్ జరనల్ తుషార్ మెహతా వాదించారు. 2020 ఫిబ్రవరిలో ఈశాన్య ఢిల్లీలో సీఏఏ వ్యతిరేక నిరసనలు హింసాత్మకంగా మారిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ ఘటనలో దాదాపు 53 మంది దుర్మరణం పాలయ్యారు. మొత్తం 700 మందికిపైగా గాయపడ్డారు.ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి అంకిత్ శర్మను కూడా అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అతడి హత్య కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత తాహిర్ హుస్సేన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అల్లర్లకు సంబంధించి 15 మందిని నిందితులుగా పేర్కొంటూ చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద ఛార్జిషీట్

# చైనా పర్యటన బుల్లెట్ ప్రూఫ్ రైల్లో బయలుదేరిన ఉత్తరకొరియా అధ్యక్షుడు



**చైనా :** సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ తాజాగా బుల్లెట్ ప్రూఫ్ రైల్లో చైనా పర్యటనకు వెళ్లారు. తన ప్రత్యేకమైన ప్రేవేటు రైల్లో ఆయన సోమవారం సాయంత్రం చైనాకు బయలుదేరారు. రెండో ప్రపంచయుద్ధం ముగిసి 80 సంవత్సరాలు అయిన నేపథ్యంలో చైనాలో జరుగుతున్న మిలిటరీ పరేడ్‌లో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన నేటి సాయంత్రం అక్కడకు చేరుకుంటారు.గతేడాది రష్యాలో పర్యటించిన కిమ్ తాజాగా చైనా పర్యటన చేపట్టారు. కిమ్ వెంట ఉత్తర కొరియా విదేశాంగ మంత్రి, ఇతర సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. ఇక 2019లో చివరిసారిగా కిమ్, జీ సమావేశమయ్యారు. తాజా పర్యటనలో ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి పరేడ్‌ను వీక్షించనున్నారు. శక్తిమంతమైన ఇద్దరు దేశాధినేతలతో కిమ్ వేదిక పంచుకోవడం ఉత్తర కొరియా ప్రాధాన్యత పెరగడానికి సంకేతమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక కిమ్ కుటుంబం కూడా ఇదే రైలును వినియోగించింది. ఉత్తర కొరియాను ఏలిన కిమ్ తండ్రి కూడా ఇదే రైల్లో ప్రయాణించేవారు. భద్రతతో పాటు జర్నీని ఎంజాయ్ చేసేందుకు ఈ రైలును కిమ్ ఇష్టపడతారని సమాచారం. గతంలో రష్యా పర్యటనకు కూడా ఇదే రైల్లో కిమ్ వెళ్లారు.ఉత్తరకొరియాకు చైనా ఎప్పటి నుంచో అండగా ఉంటున్న విషయం తెలిసిందే. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల ఆంక్షలతో ఇక్కట్ల పాలైన ఉత్తరకొరియాకు ఒకే ఒక దిక్కుగా చైనా నిలుస్తోంది. ఇటీవల కాలంలో కిమ్ రష్యాకు కూడా దగ్గరయ్యారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆయుధాలు, సైనికులను ఉత్తర కొరియా సమకూరుస్తోందని అమెరికా ఆరోపించింది.రష్యా, చైనా, ఉత్తర కొరియా మధ్య బంధం మరింతగా బలోపేతం అవుతోందనేందుకు కిమ్ చైనా పర్యటన ప్రధాన సంకేతమని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. దౌత్య సంబంధాల్లో కిమ్ ప్రాముఖ్యత తాజా పర్యటనతో మరింత పెరిగిందని వ్యాఖ్యానిస్తున్నారు.ఇక 2019లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఉత్తరకొరియాలో పర్యటించారు. కొరియా ద్వీకల్పంలో అణ్వాయుధాలు ఉండకూడదని ఆ సందర్భంగా పిలుపునిచ్చారు. అంతకుముందు పది నెలల కాలంలో కిమ్ ఏకంగా నాలుగు సార్లు చైనాలో పర్యటించారు. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల తో పెంపొందించుకునేందుకు చైనా సహకరించాలని కోరారు.

# 17 ఏళ్ల కుర్రాడితో పిల్లల తల్లి పరార్ ఆపై 600 కి.మీ. ప్రయాణం



**కేరళ :** ఓ వివాహిత 17 ఏళ్ల కుర్రాడిపై మనసు పారేసుకుంది. ఇంకేముంది.. తన భర్తను వదిలేసి పిల్లలతో కలిసి ఆ కుర్రాడితో పరారైంది సదరు మహిళ. ఈ ఘటన కేరళలోని అలప్పుజాలో చోటు చేసుకుంది.కేరళలోని అలప్పుజాకు చెందిన 27 ఏండ్ల మహిళకు కొన్నేండ్ల క్రితం పెళ్లైంది. ఈమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే కొద్ది కాలం క్రితం ఆమెకు 17 ఏండ్ల బాలుడితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఆ బాలుడిపై ఆమె మనసు పారేసుకుంది. దీంతో ఆ బాలుడికి మాయమాటలు చెప్పి రెండు వారాల క్రితం అలప్పుజా నుంచి 600 కిలోమీటర్లు ప్రయాణించి కర్ణాటకలోని కొల్లూరుకు చేరుకుంది.ఇక బాలుడు కనిపించడం లేదని అతని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివాహిత మొబైల్ వినియోగించకపోవడంతో.. ఆమె ఎక్కడుందనే విషయాన్ని పోలీసులు కనుగోలేకపోయారు. అయితే పరారైన 12 రోజుల తర్వాత తాము బెంగళూరులో ఉన్నామని బంధువులకు మహిళ సందేశం పంపింది. దీంతో పోలీసులు ఆమె ఆచూకీని తెలుసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా, తనకు భర్త ఇష్టం లేదని తేల్చిచెప్పింది. ఈ యువకుడితోనే ఉంటానని, పిల్లలు కూడా తన వద్దే ఉంటారని పోలీసులకు తెలిపింది. అయితే ఆ అబ్బాయిని బలవంతంగా తన వెంట తీసుకొచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. మొత్తానికి వీరిద్దరిని సోమవారం అలప్పుజాకు తీసుకొచ్చారు. మహిళపై పోక్సో కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. బాలుడిని అతని తల్లిదండ్రులకు అప్పగించారు. అలప్పుజా నుంచి బెంగళూరుకు వచ్చిన తర్వాత బాలుడిని లైంగికంగా ప్రేరేపించిందా..? లేదా..? అన్నది తేలాల్సి ఉందన్నారు పోలీసులు.

# అలాంటి విదేశీ పౌరులకు భారత్‌లోకి ప్రవేశం లేదు




దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి దోషులుగా తేలిన వారిని భారత్?లోకి ప్రవేశించకుండా అడ్డుకుంటామని కేంద్రం వెల్లడించింది. దీంతో పాటు గూఢచర్యం, అత్యాచారం, హత్య, ఉగ్రవాద చట్టాలు, పిల్లల అక్రమ రవాణా, నిషేధిత సంస్థల్లో సభ్యులుగా ఉన్నవారిని దేశంలోకి రానివ్వమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ప్రవేశపెట్టిన ఇమ్మిగ్రేషన్? అండ్ ఫారెనర్స్ యాక్ట్? 2025 కింద ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీని ప్రకారం ప్రతి రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంత ప్రభుత్వాలు ఇందుకోసం చర్యలు తీసుకోవాలని సూచించింది. వీరిని దేశం నుంచి బహిష్కరించే వరకూ భారత్?లో తిరగకుండా ప్రత్యేక తనిఖీ కేంద్రాలు, నిర్బంధ క్యాంపులు ఏర్పాటు చేయాలని చెప్పింది. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డ్ హోల్డర్ కోసం రిజిస్ట్రేషన్‌తో సహా ఏదైనా వీసా కోసం దరఖాస్తు చేసుకునే ప్రతి విదేశీ పౌరుడు తన బయోమెట్రిక్ సమాచారాన్ని తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రం పేర్కొంది. ఒకవేళ ఎవరైనా అక్రమ చొరబాటుదారుడు భారత్?లో పట్టుపడితే దేశంలో తిరగకుండా నిర్బంధ క్యాంపుల్లో పెట్టి స్వస్థలానికి తరలిస్తామని తెలిపింది. ముఖ్యంగా అక్రమ చొరబాటుదారులు దేశంలోకి ప్రవేశించకుండా సరిహద్దు గస్తీ దళాలు, కోస్ట్ గార్డ్? చర్యలు తీసుకోవాలని చెప్పింది. వారి వద్ద నుంచి వ్యక్తిగత వివరాలు తెలుసుకుని కేంద్రం రూపొందించిన పోర్టల్?లో నమోదు చేయాలని సూచించింది."దేశ వ్యతిరేక కార్యకలాపాలు, గూఢచర్యం, అత్యాచారం, హత్య, మానవ అక్రమ రవాణా, ఉగ్రవాద కార్యకలాపాలు, మనీ లాండరింగ్, హవాలా, మాదక ద్రవ్యాలు, సైబర్ క్రైమ్ కేసుల్లో విదేశీ పౌరులు దోషులుగా తేలితే భారత్?లోకి ప్రవేశించేందుకు అనుమతి ఉండదు. ఇంకా భారత్?లో ఉద్యోగం చేసేందుకు చెల్లుబాటు అయ్యే వీసా ఉన్న విదేశీ పౌరులు, అధికారుల అనుమతి లేకుండా విద్యుత్, నీటి, పెట్రోలియం రంగాల్లోని ప్రైవేట్? సంస్థలు పనిలో పెట్టుకోకూడదు."కేంద్ర హోం శాఖపర్వతారోహణ యాత్రల పైనా కేంద్రం ఆంక్షలు ఒక విదేశీ పౌరుడు ఏదైనా ఫీచర్ ఫిల్మ్, డాక్యుమెంటరీ ఫిల్మ్, రియాలిటీ టెలివిజన్, వెబ్ షోలు లేదా సిరీస్, టీవీ సీరియల్స్ లేదా షోలు లేదా ఇతర మాధ్యమాల్లోనైనా నిర్మిస్తుంటే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని ఉత్తర్వులో పేర్కొంది. దీంతో పాటు విదేశీయులు చేసే పర్వతారోహణ యాత్రలపైనా కేంద్రం ఆంక్షలు విధించింది. ముందస్తు అనుమతి లేకుండా విదేశీ పౌరుడు లేదా విదేశీ గ్రూపు దేశంలోని ఏ పర్వత శిఖరాన్ని ఎక్కడానికి ప్రయత్నించకూడదని తేల్చి చెప్పింది. అంతేకాకుండా లేదా ఉండేందుకు అనుమతి పొందాల్సి ఉంటుందని చెప్పింది. ముఖ్యంగా ఆఫ్ఘనిస్థాన్, చైనా, పాకిస్థాన్?లో జన్మించిన ఎవరైనా నిషేధిత ప్రాంతాలను సందర్శించేందుకు అనుమతి లేదని పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మిజోరాం, నాగాలాండ్, సిక్కిం, జమ్మూ కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు, ఉత్తరాఖండ్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ సహా కొన్ని రాష్ట్రాలు నిషేధిత ప్రాంతాల జాబితాలో ఉన్నాయి. విదేశాలకు చెందిన నావికులు, విమాన సిబ్బంది భారత్?లోకి ప్రవేశించేందుకు ల్యాండింగ్ పర్మిట్?, షోర్? లీవ్ పాస్, భారత వీసా ఉండాలని సూచించింది.

# షాంఘై సదస్సులో దౌత్య విజయం !



షాంఘై సదస్సు ఎలా ఉన్నా దాని ఫలితాలు మాత్రం ఇండియా కోరుకున్నట్లుగానే కనిపిస్తున్నాయి. ప్రధానంగా పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌కు కొంత అవమానకర పరిస్తితి తలెత్తింది. అలాగే ట్రంప్‌కు చురకు అంటించేలా మోడీ, జిన్‌పింగ్,పుతిన్‌లతో స్వేచ్ఛగా కలియతిరుగుతూ కనిపించారు. ఓ రకంగా భారత్, చైనాల మధ్య పెద్దగా సంబంధాలు లేవు. ఈ క్రమంలో తాజా సదస్సు ఓరకంగా ట్రంప్‌కు చెక్ పెట్టేలా ఉందనే భావించాలి. సుంకాలతో రెచ్చిపోతున్న ట్రంప్‌కు ఇది మింగుడు పడని వ్యవహారంగా చూడాలి. అలాగే ట్రంప్ వ్యతిరేక వర్గం కూడా ఈ సదస్సు ద్వారా అమెరికాకు తీవ్రనష్టం కలిగించే వ్యవహారంగా భావిస్తోంది. ఇదే అదనుగా కొందరు అప్పుడే విమర్శలు మొదలు పెట్టారు. ట్రంప్ భారీ సుంకాల మోతల దశలో చైనా వేదికగా సాగిన షాంఘై భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇకపోతే పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ సమక్షంలోనే షాంఘై సదస్సు వేదికపై భారతదేశానికి అత్యంత కీలకమైన దౌత్య విజయం దక్కింది. భారత్‌లోని కశ్మీర్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు సంయుక్త తీర్మానంలో స్పందన వెలువడింది. ఇతర అంతర్జాతీయ విషయాలతో పాటు ఈ ఉగ్రదాడిని ప్రస్తావించిన షాంఘై సదస్సు విషయంలో భారతదేశానికి పూర్తి సంఘీభావం, సంపూర్ణ సహకారం ఉంటుందని ప్రకటించింది. రెండు నెలల క్రితం క్వింగ్డావో షాంఘైసదస్సులో తమ పట్టు నెగ్గకపోవడంతో వాకౌట్‌కు దిగిన భారత్ ఇప్పుడు తన పంతం నెగ్గించుకుంది. ఎప్రిల్ 22వ తేదీన పహల్గామ్ ఉగ్రదాడిని సభ్యదేశాలన్ని ఖండిస్తున్నాయని తీర్మానంలో తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి ఉగ్రదాడులకు ప్రేరకులు పాత్రధారులు సూత్రధారులు ఎవరైనా సరైన శిక్షలకు విచారణకు అర్హులు, వారికి తగు శిక్ష పడాల్సిందే అని తెలిపారు. ఉగ్రవాదం వేర్పాటువాదం, తీవ్రవాదం పట్ల ఎటువంటి ఉపేక్ష తగదు. ఏ దేశం కూడా ఉగ్రవాద స్థావరాలకు వేదికలు కారాదు. ఈ క్రమంలో ఎక్కడైనా ప్రయత్నాలు జరిగితే అటువంటి చర్యలను ఆయా దేశాల ప్రభుత్వాలు మొగ్గలోనే తుడిచిపెట్టాల్సి ఉంటుందని ప్రకటించారు. ఉగ్రవాదానికి ఊతం ఇస్తోన్న దేశాలను కూడా ఉగ్రవాద దేశాలుగా ప్రకటించాల్సి ఉందనే భారత్ వాదనకు షాంఘై సదస్సు మద్దతు పలికింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఏ కోణంలో ఉన్నా అది గర్హనీయం అవుతుంది. ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ ప్రమాణాలు, సాకులు వెతకడం కుదరదు. కేవలం ఈ జటిల సమస్య పరిష్కారమే లక్ష్యంగా అంతర్జాతీయ సమాజం కలిసికట్టుగా సాగాల్సి ఉందని ఈ సదస్సు ద్వారా పిలుపు నిచ్చారు. ఇది ఓ రకంగా పాక్‌కు చెంపదెబ్బగా భావించాలి. అలాగే పాక్‌ను సమర్థించిన చైనాకు కూడా ఓ హెచ్చరికగా చూడాలి. మొత్తంగా ఈ రెండు విషయాల్లో భారత్ ఓ రకంగా దౌత్య విజయం సాధించిందనే చెప్పాలి. ఎందుకంటే అంతకు ముందు రెండు నెలల క్రితం చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సదస్సులో ఇటువంటి ప్రకటన లేకపోవడంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వాకౌట్ జరిపారు. ఇప్పుడు షాంఘై సదస్సు ద్వారానే భారత్ వాదనకు బలం చేకూరింది. షాంఘై వేదిక పై ప్రసంగించిన ప్రధాని మోడీ ఉగ్రవాదం అణచివేతలో శషభిషలు వద్దు, దాటివేతలు, ద్వంద్వ ప్రమాణాలు పనికి రావని తేల్చిచెప్పారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేలవ హాజరీ, చైనా అధినేత జిన్‌పింగ్, రష్యా అధినేత పుతిన్ ఇతర దేశాల అధినేతలతో జరిగిన వార్షిక సదస్సులో ప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరు, కలిసికట్టు- పోరు మానవీయ కోణంలో జరిపే విద్యుక్త ధర్మంగా గుర్తు చేశారు. పాకిస్థాన్‌కు, ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోన్న ఇతరులకు ప్రధాని మోడీ ఈ వేదిక నుంచి నిర్థిష్ట హెచ్చరికలు చేశారని గుర్తించాలి. ఇకపోతే ఉగ్రవాదాన్ని భారత్ తిప్పికొడుతుంది. ఈ క్రమంలోనే భారత్ మే 10వ తేదీన ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించింది. ఇతర దేశంలోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిందని గుర్తు చేశారు. ఇక్కడ మిత్రదేశాల కలయికతో సాగే ఎస్‌సిఒ అంటే సెక్యూరిటీ, కనెక్టివిటి ఆపర్చునిటి అని భద్రతా అనుసంధాన సమాన అవకాశాల వేదిక ఇది కావాలని పిలుపు ఇచ్చారు. ఎస్‌సిఒ మరింత కీలక శక్తి కావల్సి ఉంది. ఇక్కడ నుంచి ప్రాంతీయ సహకారానికి, ప్రపంచ శాంతి సుస్థిరత భద్రతలకు సరైన పిలుపు వెలువడాల్సి ఉందన్నారు. ఎస్‌సిఒ నుంచి నాగరికతల పరిరక్షణ వేదిక కూడా ఏర్పాటు కావల్సి ఉందని పిలుపు నిచ్చారు. ఇకపోతే చైనాలోనే జరిగిన ఈ వేదిక ద్వారా ప్రధాని మోడీ చైనా ప్రతిపాదిత బెల్ట్ రోడ్ ఇన్షియేటివ్ పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఇతర దేశాల సార్వభౌమాధికారం, సమగ్రత, ప్రాదేశికతకు సవాలు విసిరే నిర్మాణాల పరస్పరం విశ్వాసం కోల్పోయే స్థితిక తీసుకువస్తాయని హెచ్చరించారు. ఈ దశలో ఆయన పాక్, చైనాలను కలిపి విమర్శించారు. ప్రధాని మోడీ తమ ప్రసంగంలో భారతదేశ ప్రగతి ప్రస్థానం వివరించారు. రిఫార్మ్ పర్‌ఫాం, ట్రాన్స్‌ఫామ్ ఆర్‌పిటితో కదులుతున్నామని, దీనిని ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియచేస్తానని వివరించారు. మొత్తంగా ప్రత్యక్షంగా పాకిస్థాన్‌కు, పరోక్షంగా ట్రంప్‌కు షాంఘై సదస్సు ద్వారా భారత్ గట్టి సమాధానం ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. ఇది మన దౌత్య విజయంగా కూడా చూడాలి. అలాగే మన వ్యవహారాలు ఎలా ఉన్నా కలసి నాడవాలని చైనాకు కూడా సూచించారు. రష్యాతో తమ బంధం విడదీయరానిదని తేల్చి చెప్పారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలను కలసికట్టుగా ఎదుర్కొనే అవకాశాలను పరోక్షంగా షాంఘై సదస్సు ప్రపంచానిక తెలిపింది.

# చొరబాట్ల పేరిట ప్రజాస్వామ్యానికి తూట్లు



కేంద్ర హోం మంత్రి అమిత్ షా గౌహతీలో మాట్లాడుతూ, చొరబాటుదారులను రక్షించేవారు అసోంను పాలించలేరని విలక్షణమైన ప్రకటన చేశారు. రాహుల్ గాంధీ ఓట్ అధికార యాత్రను ఘుసోటియా (చొరబాటుదారుల) అధికార యాత్రగా పేరు మార్చాలంటూ ఎద్దేవా చేశారు. ఆ ప్రకటన పార్టీ వర్గాల నుంచి హర్షధ్వానాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ అది ఆయన హిపోక్రసీ తప్ప మరేమీ కాదు. చొరబాటు అనే పదాన్ని అధికార రాజకీయాలకు ఒక సాధనంగా మార్చిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీయే. దశాబ్దాలుగా అక్రమ వలసల సమస్య అసోంను కుదిపివేస్తున్నది. ఆరేళ్లపాటు జరిగిన అసోం ఆందోళన 1995 అసోం ఒప్పందంతో ముగిసింది. ఇది రాష్ట్ర జనాభా సమతుల్యతను కాపాడేందుకు ఇచ్చిన ఓ గొప్ప హామీ పత్రం. దాని ప్రధాన నిబంధన సుస్పష్టంగా ఉంది. 1971 మార్చి 25 తర్వాత బంగ్లాదేశ్ నుంచి అసోంలోకి ప్రవేశించిన వారందరినీ, వారి మతంతో సంబంధం లేకుండా బహిష్కరించాలన్నదే ప్రధాన నిబంధన. అధికారంలో ఉన్న ఏ పారీకీ ఆ నిబంధనను నీరుగార్చే నైతిక హక్కు లేదు. అయినా, ఒప్పందాన్ని అక్షరాలా పూర్తి స్ఫూర్తితో అమలు చేస్తామని హామీతో అసోంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పూర్తిగా అందుకు విరుద్ధంగా చేసింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో నిర్వహించిన నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్‌ఆర్‌సి) కసరత్తు పౌరసత్వం ప్రశ్నకు చివరి జవాబుగా ప్రచారం జరిగింది. చాలా ఏళ్ల కసరత్తు తర్వాత తుది జాబితానుంచి దాదాపు 19 లక్షల మంది పేర్లు తొలగించబడ్డాయి. వీరిలో బంగ్లాదేశ్ నుంచి సరిహద్దు దాటి భారతదేశంలోకి వచ్చిన హిందువులే ఎక్కువ. బిజెపికి ఇది రాజకీయంగా అసౌకర్యంగా ఉంది. బిజెపి ఎల్లప్పుడూ ముస్లింలను చొరబాటుదారులుగా, హిందువులను శరణార్థులుగా చిత్రీకరించింది. కానీ ఎన్‌ఆర్‌సి వాస్తవికత ఈ అపోహను తుంగలోకి తొక్కింది. దీంతో దీనిని అంగీకరించే బదులు ఆ పార్టీ పౌరసత్వ చట్టాన్ని సవరించేందుకు తొందరపడి, అపఖ్యాతి పాలైన పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)ను తీసుకువచ్చింది. పొరుగుదేశాల నుంచి వచ్చిన ముస్లిమేతరులకు పౌరసత్వం ఇవ్వడం ద్వారా, అసోం ఒప్పందం ప్రకారం బహిష్కరించాలని డిమాండ్ చేసిన చొరబాటుదారులను కచ్చితంగా చట్టబద్ధం చేసేందుకు బిజెపి ప్రయత్నించింది. ఆరేళ్ల పాటు రూ. 1600 కోట్లు ఖర్చు చేసిన తర్వాత సవరించిన ఎన్‌ఆర్‌సిని సవరించాలని బిజెపి పట్టుబట్టింది. ఒకపక్క అమిత్ షా చొరబాటుదారులను రక్షించడం కోసం కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పిస్తుండగా, ఆయన పార్టీ ప్రభుత్వం, చట్టం ఆధారంగా కాకుండా, మతపరమైన గుర్తింపు ఆధారంగా ఎంపికచేసి రక్షించడంలో బిజీగా ఉంది. అసోం పోరాటానికి ద్రోహం జరిగింది. తమ భూమిని, సంస్కృతిని కాపాడుకునేందుకు డిమాండ్ చేస్తూ జరిగిన ఆందోళనలో వేలాది మంది అస్సామీ యువకులు ప్రాణాలను అర్పించారు. ఉద్యమానికి నాయకత్వం వహించిన ఆల్ అసోం స్టూడెంట్ యూనియన్ (ఆసు) ఈ ఒప్పందంపై చిత్తశుద్ధితో సంతకం చేసింది. ఈ రోజుకీ ఆసు 1971 తర్వాత వచ్చిన హిందువులు, ముస్లింలు అందరూ అసోం నుంచి తప్పనిసరిగా వెళ్లాలని దృఢంగా చెబుతోంది. కానీ, బిజెపి ఎన్నికల్లో ప్రయోజనం కోసం ఒప్పందాన్ని వాడుకుని, ఆ తర్వాత తన మతపరమైన ఎజెండాకు అనుగుణంగా దానిని పక్కనపెట్టింది. 2016 అసోం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో బిజెపి ఈ ఒప్పందాన్ని అక్షరాలా, పూర్తిగా స్ఫూర్తితో అమలు చేస్తామని వాగ్దానం చేసింది. కానీ, 9 సంవత్సరాల తర్వాత కూడా ఆ ఒప్పందం కాగితాలకే పరిమితమైంది. దానికి బదులుగా విస్తృత మోసం ఆవిష్కృతమైంది. భయాన్ని సృష్టించేందుకు ఓ కమ్యూనిటీని చొరబాటుదార్లుగా ముద్రవేయడం, అదే సమయంలో ఇతరులకు చట్టబద్ధతను కల్పించడం. ఇది పాలన కాదు రాజకీయపరమైన మోసం. అసోంలో ప్రస్తుతం నెలకొన్న కఠినమైన నిజం ఏమిటంటే, చొరబాటుదారులు అనే సాకు బెంగాలీ మాట్లాడే ముస్లింలను బయటి వ్యక్తులుగా చిత్రీకరించడానికి ఓ ఆయుధంగా మారింది. ముస్లింలే లక్ష్యంగా చేసుకుని ప్రచారం సాగిస్తూ, సామూహిక తొలగింపులు ఓటర్ల పేర్ల తొలగింపు ఘుస్పేటియాస్ అనే ముద్రవేసి ప్రచారం నిరంతరం సాగుతోంది. మరీ దారుణం ఏమిటం, ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేద కుటుంబాలను బుల్డోజర్ల ద్వారా వెళ్లగొట్టే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. వారికి పునరావాసం లేకుండా చేసింది. ర్యాలీలలో బిజెపి నాయకులు చొరబాటు దారులను కొట్టడం, దాడి చేయడంతోపాటు, గట్టి గుణపాఠం నేర్పిస్తామని బహిరంగంగా ప్రకటిస్తున్నారు. అధికార పక్షం అనుమతితోనే జనాల్ని రెచ్చగొట్టే పని సాగుతోంది. ఇంత చేస్తున్నా ఒక్క చొరబాటుదారుడిని కూడా దేశం నుంచి బహిష్కరించలేదు. భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌తో దౌత్యపరమైన ఒప్పందం కోసం కృషి చేయలేదు. బహిష్కరణలను అమలు చేసేందుకు ఓ యంత్రాగాన్ని ఏర్పాటు చేయలేదు. అందుకు కారణం చొరబాటుదారుడు శాశ్వత ఎన్నికల సమయంలో దిష్టబొమ్మలా చాలా ఉపయోగపడుతూ ఉండడమే. లక్షలాది మందికి ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులను జారీ చేసిన ప్రభుత్వం ఇప్పుడు ఆ పత్రాలను అదే ప్రభుత్వం పౌరసత్వం రుజువుగా అంగీకరించడానికి నిరాకరిస్తోంది. ఇది అనుమానాలకు తావు ఇస్తోంది. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? విశ్వాసంతో ఆ పత్రాలు అంగీకరించిన సామాన్యుడా? వాటిని జారీ చేసిన అధికారులా? పేదలకు ఓటు హక్కు లేకుండా చేస్తూ బిజెపి తన నిజమైన లక్ష్యాన్ని బయటపెట్టింది. సరిహద్దుల భద్రతే కాదు, దానికి మద్దతు ఇవ్వని వర్గాల ఓటరు జాబితాపై కోతపెడుతున్నారు. ఎన్నికల కమిషన్ కూడా ఈ ఆటలో భాగస్వామిగా మారింది. పారదర్శకత లేకుండా పేర్లను కొట్టివేసింది. తటస్థంగా ఉండడానికి బదులు అధికార పార్టీకి పావుగామారి జనాభా గణన అమలు చేసేదిగా కన్పిస్తోంది. అసోం ప్రయోగం ఆ రాష్ట్రానికే పరిమితం కాదు. ఇది జాతీయ వ్యూహంలో భాగం, ఇక్కడ బిజెపి సిద్ధాంతం లేదా విధానంపై ప్రతిపక్ష పార్టీలతో పోరాడానికి ఇష్టపడదు. కానీ, ప్రజాస్వామ్య నియమాలను తారు మారు చేస్తుంది. ఇటీవలి చట్టాలు చూడండి ఏ కోర్టు కూడా వారిని దోషులుగా నిర్ధారించకపోయినా, ఒక నెల కన్నా ఎక్కువ రోజులు నిర్బంధంలో ఉన్న రాజకీయ నాయకులను అనర్హులుగా ప్రకటించడానికి అనుమతించే నిబంధన. ఇది సహజ న్యాయసూత్రాలను ఉల్లంఘించడమే. ఏ ప్రజాస్వామ్యంలోనైనా కేవలం దోషిగా నిరూపింపబడే వరకూ నిందితుడు నిర్దోషి అనే సూత్రం పవిత్రమైనది. నిర్బంధంలో ఉన్నవారిని దోషితో సమానంగా పరిగణించడం దారుణం. ప్రత్యర్థులపై ఎటువంటి కేసును నిరూపించకుండానే వారిని ఎన్నికల రంగం నుంచి వెళ్లగొట్టడానికి బిజెపి ఒక కొత్త ఆయుధాన్ని సృష్టించింది. సమాంతరంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిఐబి, ఎన్ఐఎ వంటి కేంద్ర సంస్థలు ప్రతీకార చర్యలకు సాధనాలుగా దిగజారిపోయాయి. రాష్ట్రాలలో ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేయడం, ఎన్నికల ముందు అరెస్ట్ చేయడం, నేరస్థులుగా పేర్కొనడం నిత్యకృత్యంగా మారాయి. కొన్ని కేసులు న్యాయస్థానం ముందు పరీక్షలకు నిలబడతాయి. కానీ అధికార పక్షం లక్ష్యం మాత్రం న్యాయకాదు. ప్రత్యర్థులను బెదిరించడం, అనర్హులను చేయడమే. ఒకప్పుడు ప్రతిష్ఠాత్మకంగా నిలిచిన ఎన్నికల కమిషన్ నేడు కేవలం ఓ నీడలా మారిపోయింది. అధికార పార్టీ అక్రమాలపై చర్య తీసుకోవడానికి ఇష్టపడకుండా కేవలం, ప్రతిపక్ష పార్టీలపై సాంకేతిక సాకులతో విరుచుకుపడడం సంస్థాగతంగా ఎంత దిగజారిపోయిందో సూచిస్తోంది. ఈ పరిణామాలను గమనిస్తే బిజెపి రాజకీయ ప్రాజెక్టు చర్చ ద్వారా, ప్రజాస్వామ్య ఏకాభిప్రాయం ద్వారా నిర్మింతం కాలేదని స్పష్టమవుతోంది. బిజెపి రాజకీయ ప్రాజెక్టు 1 ప్రతిపక్షాల ఓటర్లను తొలగించడం, 2 మతపరమైన చట్టం ద్వారా ఎంపిక చేసుకున్న చొరబాటు దారులను చట్టబద్ధం చేయడం, 3, వక్రీకరించిన చట్టపరమైన నిబంధనల ద్వారా ప్రతిపక్ష నాయకులను అనర్హులను చేయడం, 4 ప్రతిపక్షాలను వేధించడం, నోళ్లు నొక్కడం, ఏజెన్సీలను ఆయుధాలుగా మార్చుకోవడం, 5 తటస్థంగా నిలిచే సంస్థలను అణగదొక్కడం అన్న సూత్రాలనే అనుసరిస్తున్నట్లు కన్పిస్తోంది. ఫలితంగా అధికారపార్టీ జవాబుదారీతనం నుంచి తప్పించుకుంటోంది. ప్రతిపక్షం నిరంతరం ఆందోళనలు, ముట్టడితో రంగంలో నిలుస్తోంది. ఇది ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం సహజ పరిణామం కాదు. నిరంకుశత్వాన్ని ఉద్దేశపూర్వకంగా రుద్దడమే. అమితి షా చొరబాటుదారులపై రంకెలు వేయవచ్చు. కానీ, అంతకంటే అతిపెద్ద చొరబాటు భారత ప్రజాస్వామ్య సంస్థలోకి నిరంకుశత్వం చొరబడడం. అందుకు అసోం నేడు ఒక ప్రయోగశాల. తర్వాత వరుసలో బీహార్, బెంగాల్, భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలు ఉన్నాయి. ఒక ప్రభుత్వం ఇష్టారాజ్యంగా ఓటర్ల తొలగింపులు, ఎంపిక చేసిన చట్టాలు, ఏజెన్సీల ఆధారంగా బెదిరింపులను కొనసాగించిన నాడు ప్రజాస్వామ్యం పునాదులు బలహీనపడిపోతాయి. గుర్తింపును కాపాడుకోవడం విలువ అందరికంటే బాగా తెలిసిన అసోం ప్రజలు తమను తాము ఇలా ప్రశ్నించుకోవాలి. వారు పోరాడి, పొందాలనుకున్న రక్షణ ఇదేనా అని. ప్రస్తుతం అసోంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రేపు తమ రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఏర్పడ వచ్చునని భారతదేశంలోని మిగతా రాష్ట్రాలు గ్రహించాలి. భారత స్వాతంత్ర్య పోరాటం అత్యున్నత ఆశయాలతో సాగింది. అది మతం ఆధారంగా పౌరసత్వాన్ని నిర్వహించే, రాజకీయాల కోసం ఓటర్ల జాబితాల నుంచి అమాయకులను తొలగించే, పోటీ కారణంగా నాయకులను జైలులో పెట్టే దేశం కోసం కాదు. సహజ న్యాయం, న్యాయమైన పాలన అందించే, ప్రజాస్వామ్యం కోసం సాగిన మహాయజ్ఞం. బిజెపి తన కపటత్వం, నిరంకుశ వ్యూహాలతో ఆ దార్శికతకు ద్రోహం చేస్తోంది. నిజమైన ప్రమాదం సరిహద్దు వద్ద చొరబాటు దారుడు కాదు.

# కృత్రిమ మేధతో ఉపాధికి ఊతం

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రస్తుతం విరివిగా వినిపిస్తున్న సాంకేతికత. రోజురోజుకు కొత్తపుంతలు తొక్కుతున్నది ఈ రంగం. వ్యాపార, వాణిజ్య, సేవా రంగాల్లో ఈ కృత్రిమ మేధ చాలా ఉపయోగపడుతున్నది. కృత్రిమ మేధ అంటే యంత్రాలు, ముఖ్యంగా కంప్యూటర్ వ్యవస్థల ద్వారా మానవ మేధస్సులో జరిగే ప్రక్రియలను అనుకరించడం. డేటా సేకరణ, డేటా ఎంట్రీ, కస్టమర్ ఫోకస్డ్ బిజినెస్, ఇ- మెయిల్ ప్రతిస్పందనలు, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, ఇన్వాయిస్ జనరేషన్ వంటి యాంత్రికంగా పునరావృతం చేసే రొటీన్ పనులను ఆటోమేషన్ చేసి పనిలో విసుగుదలను తగ్గించి మనిషి మరింత సృజనాత్మకంగా చేసుకోవాల్సిన పనులకు సమయం కల్పిస్తుంది. అనేక మంది మార్కెట్ పరిశోధకులు ఎఐ సమాజంలో అనేక సానుకూల మార్పులను తీసుకువచ్చే సామర్థ్యాన్ని కలిగి ఉందని, వాటిలో మెరుగైన ఉత్పాదకత, మెరుగైన ఆరోగ్య సంరక్షణ, విద్యకు ప్రాప్యత పెరగడం వంటివి ఉన్నాయని అంటున్నారు. కానీ మనం ఇప్పుడే దానికి అనుగుణంగా మారాలి. రోబోలు, సెల్ఫ్



డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ అసిస్టెంట్లు, హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్, ఆటోమేటెడ్ ఫైనాన్షియల్ ఇన్వెస్ట్‌మెంట్, వర్చువల్ ట్రావెల్ బుకింగ్ ఏజెంట్, సోషల్ మీడియా మానిటరింగ్, మార్కెటింగ్ చాట్ బోట్స్ వంటి రూపాలలో కృత్రిమ మేధ ఇప్పటికే మన నిత్యజీవితంలోకి ప్రవేశించింది. అది సాంకేతిక అభివృద్ధిలో గుణాత్మకమైన, పరిమాణాత్మకమైన పెద్ద మార్పును సూచిస్తున్నది. మరికొందరు, ఎక్కువగా మానవీయంగా పునరావృతమయ్యే మానవ పని రకాల ఉద్యోగాలలో పనిచేసే వారు, ఎఐ, రోబోటిక్స్ ఒక విధ్వంసకశక్తి అని, ఉద్యోగాల భవిష్యత్తు విషయానికి వస్తే అది ఉద్యోగాలను తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడుతుందని చెబుతారు. కానీ రోబోలు, ఎఐ టెక్నాలజీలు చాలా కొత్త వృత్తులను సృష్టించగలవు, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయి.

## చదరంగం క్రీడలో చిచ్చర పిడుగు శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్ ను సన్మానించిన ఎమ్మెల్యే అమిలినేని

**ఆర్ ఎ సి ఈ అకాడమీలో శిక్షణ కోసం క్రీడాకారుడికి స్పాన్సర్ చేయనున్న ఎమ్మెల్యే అమిలినేని**





**అనంతపురం :** అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్ అనే చదరంగం క్రీడాకారుడు 2019 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన అండర్ 10, అండర్ 11, అండర్12, అండర్ 13 ఏజ్ గ్రూప్స్ లో స్టేట్ చాపియన్, హైదరాబాద్ లో ఇంటర్ నేషనల్ వి4 టోర్నమెంట్ లో చాంపియన్, నేషనల్ స్కూల్ 2025 జనవరిలో ఈస్ట్ గోదావరిలో జరిగిన పోటీల్లో మొదటి స్థానం సాధించాడు.. అబుదాబిలో 60 దేశాలు పాల్గొన్న బి క్యాటగిరి టోర్నమెంట్ లో చాంపియన్ గా నిలిచాడు..ఇండియా తరుపున అషియన్ కంట్రీస్ టోర్నమెంట్ లో పాల్గొనాల్సి ఉంది.తదుపరి జరిగే ఓపెన్ టోర్నమెంట్ల కోసం మెరుగైన శిక్షణ తీసుకోవడం కోసం హైదరాబాద్ లోని ఉత్తమ చెస్ అకాడమీ రామరాజు చెస్ అకాడమీ( ఆర్ ఎ సి ఈ )కి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు 5లక్షల రూపాయలు ఎస్నార్సీ ట్రస్ట్ తరుపున స్పాన్సర్ చేశారు.అలాగే ఖర్చుల కోసం 50 వేల రూపాయలను అందించి ఎస్నార్సీ కార్యాలయంలో ఘనంగా చెస్ చిచ్చర పిడుగు శ్యామ్యూల్ స్టీఫెన్ నోబుల్ ను సన్మానించి ఉత్తమ ఆట తీరు కనపర్చి అంతర్జాతీయ పోటీల్లో చాంపియన్ గా నిలవాలని అకాంక్షించారు.ద

## ములగలంపాడు లో వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు



**ఏలూరు జిల్లా :**మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖరరెడ్డి గారి 16 వ వర్ధంతి సందర్భంగా, లింగపాలెంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో పాల్గొని, వైఎస్ఆర్ విగ్రహం దగ్గర నివాళు లు అర్పించిన, ములగలంపాడు గ్రామ సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు. మాజీ సర్పంచ్ బంటు రాఘవులు వైసిపి నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశ్రమం వీధిలో ఉప ముఖ్యమంత్రి కొండ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**ఏలూరు జిల్లా :**చింతలపూడి మండలం చింతలపూడి నగర పంచాయతీలో ఈ రోజున డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా చింతలపూడి లోని ఆశ్రమం వద్ద మరియు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద కూటమి నాయకులు పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి జరుపుకున్నారు ఈ సందర్భంగా జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ గురించి పలువురు కూటమి నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రం చీకట్లో ఉన్న సమయంలో మినుగురు పురుగు లాగా చీకటి నుండి వెలుగులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని మళ్లీ పాలలోకి తీసుకొచ్చిందని మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలయిక వల్ల కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో చింతలపూడి కుటమి నాయకులు జనసేన తూము విజయ్ కుమార్ చింతలపూడి టౌన్ ప్రెసిడెంట్ తాటి అప్పారావు కొత్త పూడి. శేషగిరిరావు.సింగం ప్రసాద్ నాయకులు ప్రజలు కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేనిమారెమ్మ, సేవాలాల్ మహారాజ్ లకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేఅమిలినేని కి ఘన స్వాగతం





**అనంతపురం :**అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం పీటీఆర్ పల్లి ఎగువతాండా గ్రామస్థులు, టీడీపీ నాయకుడు వెంకటేష్ నాయక్ ఆహ్వానం మేరకు మారెమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్థులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఊరేగింపుగా మారెమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి, పక్కనే ఉన్న సేవాలాల్ మహారాజ్ అలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. అక్కడే స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం వెంకటేష్ నాయక్ ఇంటికి వెళ్లి విందులో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వైసీపీ నాయకుడు దోణస్వామి మృతి నివాళులర్పించిన తలారి రంగయ్య



**అనంతపురం :**కళ్యాణదుర్గం మండలం గూబనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు బి దోణస్వామి అనారోగ్యంతో మృతి చెందారని దోణస్వామి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కళ్యాణదుర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త తలారి రంగయ్య గూబనపల్లి గ్రామానికి వెళ్లి దోణస్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు పార్టీ విలువైన నాయకున్ని కోల్పోయిందని తలారి రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారుదోణస్వామి కుటుంబానికి వ్యక్తిగతంగా పార్టీ పరంగా అండగా ఉంటామని తెలిపారుఅంత్యక్రియలకు దగ్గరుండి ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు తలారి రంగయ్య సూచించారుఈ కార్యక్రమంలో ఎంపీపీలు జడ్పిటిసిలు మండల కన్వీనర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# మహా నగరాలకే అందాలు ఆకాశహర్మ్యాలు

**(03 సెప్టెంబర్ "ప్రపంచ ఆకాశ హర్మ్యాల దినోత్సవం" సందర్భంగా)**

అత్యంత ఎత్తైన అనేక అంతస్తుల 'ఆకాశ హర్మ్యాలు' లేదా 'స్కైస్క్రాపర్స్' మహానగరాలకు ఎనలేని అందాలను అద్దుతున్నాయి. నేడు ప్రపంచ ప్రముఖ పట్టణాలన్నింటిలో అత్యద్భుతమైన బహుళ అంతస్తుల భవనాలు నిర్మించబడ్డాయి, నిర్మించబడుతూనే అన్నాయి. 1880ల్లోనే అమెరికాకు చెందిన చికాగో నగరంలో తొలిసారి బహుళ అంతస్తుల ఆకాశ హర్మ్యాల నిర్మాణం చేపట్టారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ మెట్రో నగరాల్లో వెలసిన బహుళ అంతస్తుల భవనాల్లో 40 లేదా అంత కన్న ఎక్కువ అంతస్తులు ఉన్న ఎత్తైన బహుళ అంతస్తుల భవనాలను ఆకాశ హర్మ్యాలు అని పిలుస్తున్నాం.

**ప్రపంచ ఆకాశ హర్మ్యాల దినోత్సవం-2025:**

అత్యద్భుతమైన నిర్మాణ విలువలు కలిగి బహుళ అంతస్తుల ఆకాశ హర్మ్యాల నిర్మాణంలో ఇమిడి ఉన్న సవాళ్లు, అద్భుత నిర్మాణ శైలి, ఇంజనీరింగ్ మహాద్భుతాలను చర్చించడానికి ప్రతి ఏట 03 సెప్టెంబర్ రోజున "ప్రపంచ ఆకాశ హర్మ్యాల దినోత్సవం (వరల్డ్ స్కైస్క్రాపర్స్ డే" పాటించడం జరుగుతోంది. ఇలాంటి 40 లేదా అంత కన్న ఎక్కువ అంతస్తులు కలిగిన ఆకాశహర్మ్యాలు రానున్న తీవ్రమైన గాలులు, భూకంపాలను కూడా తట్టుకునే పరిజ్ఞానాలతో ఆకాశహర్మ్యాల నిర్మాణం కొన సాగుతున్నది. ఆకాశహర్మ్యాల నిర్మాణంలో అపార కృషి చేసిన "లూయిస్ హెచ్. సుల్లివన్"ను "ఆకాశహర్మ్యాల పితామహుడు" గా పరిగణిస్తున్నారు. నేడు నిర్మింపబడుతున్న ఆకాశ హర్మ్యాలను ధనవంతుల అపార్ట్మెంట్స్ , వ్యాపార సంస్థలు, కార్యాలయాలు, హెూటల్స్ లాంటి అవసరాలకు వాడుకోవడం జరుగుతోంది. బహుళ అంతస్తుల భవనాల్లో దాగిన ఇంజనీరింగ్ అద్భుతాలు, వీటిలో పైకి వెళ్లి చూడడమే ఒక మరుపురాని అనుభూతిగా మారింది.

**భారత్‌లో ఆకాశ హర్మ్యాల నిర్మాణాలు:**

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఆకాశ హర్మ్యంగా "బుర్జ్ ఖలీఫా" నిలుస్తూ 828 మీటర్ల ఎత్తు, 163 అంతస్తులను కలిగి ఒక ప్రపంచ అత్యద్భుత కట్టడంగా నిలుస్తున్నది. రెండవ స్థానంలో కౌలాలంపూర్‌కు చెందిన "మెర్డెక్ 118" నిలుస్తూ 679 మీటర్ల ఎత్తుతో పాటు 118 అంతస్తుల నిర్మాణం జరిగింది. నేడు బారత మహానగరాల్లో ఆకాశ హర్మ్యాల సంస్కృతి క్రమంగా పెరుగుతోంది. అన్ని నగరాల కన్న ముంబాయి మహానగరంలో అధికంగా ఆకాశ హర్మ్యాలు ఉండగా, హైదరాబాదు, గుర్గావ్, థానే లాంటి మహానగరంలో కూడా ఈ కల్చర్ పెరుగుతోంది. భారత్‌లో అత్యంత ఎత్తైన ఆకాశ హర్మ్యం ముంబాయిలో 74 అంతస్తులతో 331 మీటర్ల ఎత్తైన బహుళ అంతస్తుల భవనం నిర్మాణం అయ్యింది. ఇండియాలోనే అత్యంత ఎత్తైన ఆకాశ హర్మ్యాల జాబితాలో 9వ స్థానంలో హైదరాబాద్ మెట్రో నగరంలో 244 మీటర్ల ఎత్తైన 59 అంతస్తుల బహుళ అంతస్తుల భవనం నిలిచింది.

**ఆకాశ హర్మ్యాల ప్రయోజనాలు, ప్రతికూలతలు:**

ఆకాశ హర్మ్యాల నిర్మాణంతో కొన్ని ప్రయోజనాలు, మరి కొన్ని నష్టాలు కూడా ఉండడం గమనించాలి. ఆకాశ హర్మ్యాలు చేకూర్చే ప్రయోజనాల్లో స్థల ఆదా, ఆధునిక సౌకర్యాల కల్పన, సుస్థిర నిర్మాణ శైలి, సామూహిక భావన పెరగడం లాంటివి వస్తాయి. వీటి వల్ల అధిక నిర్మాణ వ్యయం, మెయింటెనెన్స్ ఖర్చు పెరగడం, భద్రతాపరమైన ఇబ్బందులు, సంపన్నులకు మాత్రమే అందుబాటులో ఉండటం వంటి ప్రతికూలతలు ఉన్నాయి. ఆకాశ హర్మ్యాల నిర్మాణానికి ప్రత్యేక నిపుణులు అవసరం అవుతారు. సాంకేతిక సమస్యలను అధిగమించడానికి మట్టి నాణ్యత ప్రమాణాలు, గాలి వచ్చే అవకాశాలు, బరువును మోయగలిగే సామర్థ్యాలు లాంటి అంశాల్లో అధ్యయనం చేసిన అపార అనుభవం కలిగిన ఇంజినీర్లు, భవన నిర్మాణ కార్మికులు అవసరం అవుతారు. ఆకాశాన్ని ముద్దాడుతున్నట్లు కనిపించే ఆకాశ హర్మ్యాల నిర్మాణంలో భూకంపాలను తట్టుకోవడానికి, గాలి వీచినపుడు నిటారుగా నిలబడటానికి కావలసిన జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతోంది.

రానున్న రోజుల్లో భవన నిర్మాణ సాంకేతిక పరిజ్ఞానం మరింత అందుబాటులోకి రావడంతో ఆకాశ హర్మ్యాల నిర్మాణం కొత్త పుంతలు తొక్కనుందనడంలో అతిశయోక్తి లేదు.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఈషా ఫౌండేషన్ వ్యవస్థాపకులు - ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్

**(03 సెప్టెంబర్ "సద్గురు జగ్గీ వాసుదేవ్ జన్మదినం" సందర్భంగా)**

భారతీయ మోక్షకామి, ప్రవచన కర్త, యోగి, ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్ చొరవతో లాభాపేక్ష లేని సంస్థ "ఈషా ఫౌండేషన్"ను స్థాపించి ఇండియా, అమెరికా, యూకె, లెబనాన్, సింగపూర్, ఉగాండా, ఆస్ట్రేలియా లాంటి పలు దేశాలకు విస్తరించి యోగాతో పాటు పలు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. హిందూ సమాజానికి కాకుండా అన్ని మతస్థులకు అనుకూలంగా ప్రపంచ మానవాళికి జగ్గీ వాసుదేవ్ చేస్తున్న అమూల్య సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2017లో పద్మ భూషన్ పురస్కారాన్ని పొందడం, ఐరాస సామాజిక, ఆర్థిక సంస్థకు సలహాదారుగా నియమించబడ్డారు.

**జగదీష్ వాసుదేవ్ బాల్యం :**

03 సెప్టెంబర్ 1957 రోజుల కర్నాటక రాష్ట్ర మైసూర్‌లో తెలుగు కుటుంబానికి చెందిన సుశీల–డా: వాసుదేవ్ దంపతులకు నాలుగవ, చివరి సంతానంగా జన్మించారు జగదీష్ వాసుదేవ్. తండ్రి రైల్వేశాఖలో నేత్ర వైద్యులుగా పనిచేయడం వల్ల పలు చోట్లకు బదిలీ కావడం జరిగేది. జగ్గీ అనే ముద్దు పేరుతో పిలువబడే జగదీష్ చిన్నపాటి నుంచే ప్రకృతిని ప్రేమిస్తూ, తరుచుగా అడవులను వెళ్లి ఆనందంగా గడిపే వారు. తన 11వ ఏట మల్లాడి హళ్ళి శ్రీ రాఘవేంద్ర స్వామి పరిచయం తో యోగాసనాలు నేర్చుకొని నిత్యం యోగసాధన చేస్తూ లోతైన అనుభవాలను గడించారు. పాఠశాల విద్య అనంతరం మైసూర్ యూనివర్సిటీలో బి.ఎ. ఇంగ్లీష్ పట్టా పొందారు. జగ్గీ వాసుదేవ్‌కు మోటార్లు సైకిల్‌పై షికారుకి వెళ్లడం ఇష్టంగా ఉండేది. కాలేజి చదువుల అనంతరం ఫౌల్ట్రీ, ఇటుక తయారీ, భవన నిర్మాణ రంగాల్లో లాభదాయక వ్యాపారం చేశారు.

**ఈషా యోగా సెంటర్ నిర్వహణ:**

తన 25వ ఏట మధ్యాహ్నం మోటార్లు సైకిల్‌పై చాముండి కొండపైకి వెళ్ళి ఒక రాయిపై కూర్చొని నాలుగున్నర గంటల పాటు అపూర్వ ఆధ్యాత్మిక అనుభవం పొంది నేను, రాయి, చెట్టు, ప్రకృతి అంతా ఒక్కటే అంటూ ఒక్కటే అనే అనుభవానికి వచ్చారు. తన వ్యాపారాన్ని మిత్రులకు అప్పగించి ఆధ్యాత్మిక అనుభవ అంతరార్థాన్ని అవగతం చేసుకోవడానికి పలు చోట్ల తిరుగుతూ ధ్యానం, యోగాలను బోధించడానికి నిశ్చయించారు. 1983లో మైసూర్‌లో ఏడుగురితో ప్రారంభమా యోగా తరగతులు క్రమంగా పలు నగరాలకు, ప్రాంతాలకు, దేశాలకు విస్తరించడం విశేషం. 1989లో కోయంబత్తూర్‌లో యోగా శిబిరం ప్రారంభించి "ఈషా యోగ సెంటర్" ప్రారంభించి ప్రాణాయామం, యోగాసనాలు, ధ్యానం బోధించడం నిత్యకృత్యం చేసుకున్నారు. 1993లో తన శిష్యుల సహాయంతో ఒక ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. 1994లో కోయంబత్తూర్‌కు 40 కిమీ దూరంలో వెళ్ళంగిరి పర్వత పాదాల చెంత 13 ఏకరాల భూమిని కొనుగోలు చేసి "ఈషా యోగా సెంటర్"ను ఏర్పాటు చేశారు.

**ఈషా ఫౌండేషన్ స్థాపన, విస్తరణ:**

'ఈషా' అనే సంస్కృతి పదానికి పాలకురాలు, యజమాని, ప్రభువు, రక్షించేది, నిరాకార దైవం, దివ్యత్వం లాంటి పలు అర్థాలు ఉన్నాయి. 1994లో ప్రారంభమైన ఈషా యోగా సెంటర్‌లో యోగా తరగతులు ప్రారంభం అయ్యాయి. 1999లో ధ్యాన లింగాన్ని ప్రతిష్టించడంతో ఆ ప్రాంగణాన్ని ప్రజల సందర్శనార్థం తెరువబడింది. ఏ మతానికి, విశ్వాసానికి చెందని ధ్యానలింగ యోగాలయం నేడు ధ్యానానికి మాత్రమే కేంద్రంగా నిలుస్తున్నది. ప్రవేశ ద్వారం వద్ద నిర్మించిన సర్వధర్మ స్తంభం అన్ని మతాల ఏకత్వాన్ని చాటుతూ అందరినీ ఆకర్షిస్తున్నది. సద్గురు జగ్గీ వాసుదేవ్ మతాతీత, లాభాపేక్షలేని స్వచ్ఛంద కార్యకర్తలతో నిర్వహింపబడే "ఈషా ఫౌండేషన్"ను స్థాపించారు. ఆశ్రమంలో సద్గురు యోగా తరగతులు తీసుకోవడంతో ప్రారంభమైన "ఇన్నర్ ఇంజనీరింగ్" బోధనలు నేడు విశ్వవ్యాప్తం చేయడంలో విజయవంతం అయ్యారు. వివిధ పట్టణాల్లోన కాకుండా విదేశాల్లో సహితం సత్సంగాలు నిర్వహిస్తూ, ఈషా ఫౌండేషన్ సంస్థ కేంద్రాలను ప్రారంభిస్తూ, ప్రతి ఏట మానస సరోవర్ యాత్రలను భక్తులతో పాటు నిర్వహిస్తూ ప్రజల్లో ధార్మిక భావాలను చిగిరింపజేస్తున్నారు. ఐరాస నిర్వహించే ప్రపంచ శాంతి సమావేశాల్లో పలుమార్లా ప్రసంగించారు.

**సామాజిక చైతన్య కార్యక్రమాలు:**

సామాజిక చైతన్యానికి కంకణబద్దులైన జగ్గీ వాసుదేవ్ చొరవతో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన "ప్రాజెక్ట్ గ్రీన్ హాండ్స్' అనే హరిత రక్షణ ఉద్యమానికి పూనుకొని 20 లక్షల కార్యకర్తలతో 82 లక్షల మొక్కలు నాటించగలిగారు. గ్రామీణ పునరాభువృద్ధికి ప్రజారోగ్యం, జీవన ప్రమాణాలను పెంచడానికి యోగా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక చైతన్యం, సామూహిక క్రీడలు మొదలగు సామాజిక హిత కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం చేపట్టి 54,000 గ్రామాల్లో 7 కోట్ల ప్రజలకు ప్రయోజనం చేకూర్చారు. ఈషా ద్వారా గ్రామీణులకు విద్య బోధనలు కొనసాగించడానికి ఏడు పాఠశాలలు నిర్వహిస్తూ గ్రామీణ పేద యువతను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. వీరు నిర్వహించే పాఠశాలల్లో చదువుతో పాటు సంగీతం, కళలు, యోగా, వృత్తి విద్యలను కూడా సమాంతరంగా నేర్పిస్తున్నారు.78 ఏండ్ల ఆధ్యాత్మిక సద్గురు జగ్గీ వాసుదేవ్ ఇటీవల అనారోగ్యం కారణంగా ఢిల్లీలో మెదడు శస్త్ర చికిత్సను చేయించుకున్నారు. విజయకుమారిని వివాహమాడిన సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు ఒక కూతురు రాధే ఉన్నారు. తన అర్థాంగిని 1997లో కాలం చేయడం జరిగింది. పలు అంతర్జాత విశ్వవిద్యాలయాలు, ప్రఖ్యాత సంస్థల్లో అనేక ఉపన్యాసాలు ఇచ్చిన సద్గురు జగ్గీ స్థాపించిన ఈషా ఫౌండేషన్ వేదికగా 300లకు పైగా కేంద్రాల్లో 9 మిలియన్ల వాలంటీర్లతో యోగ, ధ్యానం, ప్రాణాయామం, ప్రజాహిత సేవా కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్వహిస్తున్నారు. ఒక సాధారణ వ్యక్తి తన నాలుగు దశాబ్దాల కాలంలో అసాధారణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, విద్య బోధన, ఆర్థికాభివృద్ధి, విశ్వ శాంతి స్థాపన యజ్ఞాలను కొనసాగిస్తూ, ప్రజలను ప్రభావితం చేస్తున్న సద్గురు జగ్గీ వాసుదేవ్ నిండు నూరేళ్లు సఫల జీవితం కొనసాగించాలని కోరుకుందాం, ఆయన ఆయురారోగ్యాలకు ప్రార్థనలు చేద్దాం.

డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రపంచ దౌత్యానికి కొత్త సందేశం ఇచ్చిన మోడీ



ప్రపంచ వాణిజ్య రంగంలో ఒక్క నిర్ణయమే ఎన్నో మార్పులను తెస్తుంది. అమెరికా–భారత్ సంబంధాలు దశాబ్దాలుగా ముందుకు సాగుతున్నా, ట్రంప్ తిరిగి అధికారంలోకి రాగానే కొత్త ఒత్తిడి సృష్టించబడింది. గ్లోబల్ రాజకీయాల నేపథ్యంలో, భారత ఆర్థిక వ్యవస్థను కుదిపేసే విధంగా కొత్త టారిఫ్‌లు అమలు చేయబడ్డాయి.పన్నుల ఈ భారంతో అనేక రంగాలు వణికిపోయాయి. చిన్న వ్యాపారాలు నుంచి పెద్ద పరిశ్రమల దాకా ప్రతిచోటా ప్రతికూల ప్రభావం మొదలైంది. వస్త్ర పరిశ్రమ, ఆభరణాలు, కెమికల్స్, ఫర్నిచర్ వంటి రంగాలు అత్యధికంగా దెబ్బతిన్నాయి. అమెరికాలో మన ఉత్పత్తులు పోటీ ఇవ్వలేని స్థితి ఏర్పడింది. ఇది కేవలం ఎగుమతులకే కాకుండా, వాటిపై ఆధారపడిన వేలకు పైగా చిన్న వ్యాపారస్తుల జీవన విధానంపైనా ప్రభావం చూపుతోంది. ఉద్యోగాల స్థిరత్వంపై కూడా ఆందోళన మొదలైంది.భారత్ తన స్థిరమైన వైఖరిని స్పష్టంగా తెలియజేసింది. చమురు కొనుగోలు ఆర్థిక అవసరమే అని ప్రధానంగా చెప్పింది. "మేడ్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి మరింత ప్రోత్సాహం ఇవ్వాలని, దేశీయ మార్కెట్లను బలోపేతం చేయాలని ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోంది. ఈ నిర్ణయాల వల్ల కొంతకాలం ఇబ్బందులు ఎదురైనా, దీర్ఘకాలంలో కొత్త మార్గాలు కనుగొనే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.గత పదేళ్లలో అమెరికా–భారత్ వాణిజ్య సంబంధాలు విశ్వాసంతో ముందుకు సాగాయి. కానీ ఒక్కసారిగా వచ్చిన ఈ నిర్ణయం ఆ బంధాన్ని కదిలించింది. అయినా కూడా ఇరు దేశాలు సమాలోచనల ద్వారా పరిష్కారాన్ని కనుగొనే ప్రయత్నం చేస్తే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు, ఈ పరిస్థితి భారత్‌ను కొత్త మార్కెట్ల కోసం వెతకమని ప్రేరేపిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా వంటి ప్రాంతాల్లో కొత్త వ్యాపార అవకాశాలను చూసే ప్రయత్నం వేగం పెంచింది.ఈ పరిణామంపై ప్రధాని మోడీ ధైర్యంగా స్పందించారు. టారిఫ్ ఒత్తిడికి భారత్ తలవంచబోదని ఆయన స్పష్టం చేశారు. దేశీయ మార్కెట్ శక్తిని పెంచడం, "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమాన్ని మరింత వేగంగా అమలు చేయడం, చిన్న పరిశ్రమలకు ప్రత్యేక మద్దతు ఇవ్వడం వంటి చర్యలు చేపట్టాలని మోడీ సూచించారు. ఆయన మాటల్లో ఒక స్పష్టమైన ఆత్మవిశ్వాసం కనిపించింది. "మనం ఎవరి ఒత్తిడికీ లోనుకాకుండా, మన అవసరాలకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకుంటాం" అని మోడీ వెల్లడించారు.మోడీ వైఖరి కేవలం ఒక రాజకీయ ప్రకటన మాత్రమే కాదు, వ్యూహాత్మక ఆలోచన అని చెప్పాలి. అమెరికా లాంటి మహా దేశం నుంచి ఇలాంటి ఒత్తిడి వచ్చినా, భారత్ తన మార్గాన్ని మార్చకుండా, కొత్త అవకాశాలను అన్వేషించాల్సిన అవసరం ఉంది. ఇదే మోడీ చెప్పిన సందేశం. ఈ సందర్భంలో "సంక్షోభాలు మన బలాన్ని పరీక్షించే సమయాలు" అన్న భావన స్పష్టంగా కనిపిస్తోంది.ట్రంప్ విధానాల వలన వాణిజ్య రంగంలో ఒక్కసారిగా కుదుపు ఏర్పడింది. ముఖ్యంగా ఎగుమతి కేంద్రాలుగా ఉన్న ముంబై, సూరత్, చెన్నై వంటి నగరాల్లో ప్రభావం తక్షణమే కనిపించింది. ముంబై, సూరత్, చెన్నై వంటి పెద్ద ఎగుమతి కేంద్రాల్లో జెమ్స్, జ్యువెలరీ రంగం మొదట కుదిరిపోయింది. దానికి తోడు వస్త్ర పరిశ్రమలో ఇప్పటికే ఉన్న మాంద్యం మరింతగా పెరిగింది. ఈ టారిఫ్ ప్రభావం కేవలం పెద్ద కంపెనీలకే కాకుండా, వేలాది చిన్న వ్యాపారులపై పడింది. ఎగుమతులలో వచ్చే ప్రతి రూపాయి కష్టపడి సంపాదించిన వారి జీవితానికి ఆధారమవుతుంటే, అదనపు పన్ను వల్ల కలిగిన దెబ్బ వారిని తీవ్ర ఆందోళనలోకి నెట్టింది.ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ టారిఫ్ కేవలం ఒక ఆర్థిక భారమే కాదు, అమెరికా ధోరణికి ఒక సంకేతం కూడా. అమెరికా తన ప్రయోజనాల కోసం ఎప్పుడైనా వాణిజ్య విధానాన్ని మార్చేస్తుందనే సందేశం ఇది. దీని వలన భారత్ కొత్త మార్కెట్లను సంప్రాప్తించే ప్రయత్నం వేగవంతం చేయక తప్పదు. లాటిన్ అమెరికా దేశాలు, ఆఫ్రికా ఖండం, ఆగ్నేయ ఆసియా దేశాలు మన వస్తువులకు కొత్త అవకాశాలుగా కనిపిస్తున్నాయి. వీటిని సద్వినియోగం చేసుకోవడమే ఇప్పుడు అత్యవసరం.మన పరిశ్రమలు లోపల నుంచి మార్పులు చేసుకోవాల్సిన అవసరం వచ్చింది. ఎగుమతులపై ఆధారపడిన రంగాలు ఇప్పుడు దేశీయ మార్కెట్ల వైపు మళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వ విధానాలు కూడా ఈ దిశగా సాగుతున్నాయి. చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహకాలు, కొత్త టెక్నాలజీలను తీసుకురావడానికి రాయితీలు, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించే చర్యలుఇవన్నీ అమలు చేస్తేనే ఈ దెబ్బ నుంచి బయటపడగలమని నిపుణులు చెబుతున్నారు.ఈ సంక్షోభం యువతపై చూపే ప్రభావం కూడా గమనించదగ్గది. ఎందుకంటే ఎగుమతి రంగం ఎక్కువ ఉద్యోగాలను సృష్టించే విభాగం. ఆ ఉద్యోగాలపై టారిఫ్ ప్రతికూల ప్రభావం చూపవచ్చని అంచనాలు ఉన్నాయి. అయితే దీన్ని ప్రతికూలంగా కాకుండా, కొత్త ఆవిష్కరణల దిశగా నడిపితే అవకాశాలు పెరుగుతాయని భావిస్తున్నారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడం, కొత్త ఉత్పత్తి రంగాలను విస్తరించడం, దేశీయ వినియోగాన్ని పెంచడంఇవన్నీ ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి ఒక మార్గం కావచ్చు. రాజకీయంగా కూడా ఈ నిర్ణయం ఒక పరీక్షగా మారింది. ఇరుదేశాల మధ్య ఉన్న విశ్వాసం ఒక్క నిర్ణయంతో కదిలినా, చర్చల ద్వారా దీన్ని సరిదిద్దే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. భారత్ తలవంచకపోయినా, సహకారం కొనసాగించే ప్రయత్నం చేస్తుందని స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ద్వంద్వ ధోరణి భవిష్యత్తులో మేలును కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. సంక్షోభాలను ఎదుర్కొనే ధైర్యం భారత జాతి మనసులో ముడి పడి ఉంది. ఈ టారిఫ్ ప్రభావం మనకు ఒక పరీక్ష మాత్రమే, ఆపదలో అవకాశాలను కనుగొనే సంప్రదాయం మనకున్నదే. చిన్న పరిశ్రమల శక్తి, కొత్త మార్కెట్ల అన్వేషణ, దేశీయ వినియోగ పెంపుఈ మూడు దిశల్లో ముందడుగు వేస్తే భారత్ మరింత బలంగా ఎదుగుతుంది. ఈ సంఘటన మనను కుదిపినా, భవిష్యత్తు కోసం మరింత స్థిరత్వాన్ని ఇచ్చే పాఠంగా నిలుస్తుంది.

డా. చిటికెన కిరణ్ కుమార్

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన బైక్ రైసర్ ప్రమాదం?



**అనంతపురం :**సింగనమల నియోజకవర్గం పరిధిలో రెండు రోజుల క్రితం వరకు జోరుగా సాగిన కారు-బైక్ రేసులు. పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామం వద్ద రైతు బాలాజీని రేస్ జరుగుతున్న సమయంలో బైక్ ఢీ కొని తీవ్రంగా గాయ పరిచిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదాన్ని ఇప్పటి వరకు గోప్యంగా ఉంచడమే కాకుండా, కేసు నమోదు చేయని పోలీసుల వ్యవహారం చర్చ నీయాంశంగా మారిందని చిన్న చిన్న సంఘ టనలకే కేసులు నమోదు చేసే పోలీసులు, ఇంతటి ప్రమాదంపై ఎందుకు చర్యలు తీసుకోలేదనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. బాధ్యత ఎవరిదన్న అంశంపై గ్రామాల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయని రైతుల ప్రాణాలను ప్రమాదంలో పెట్టే ఇలాంటి కారుబైక్ రేసులు అవసరమా అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు

# నసనకోట గ్రామంలో ఎస్సీ ఎస్టీలకు ఇంటి స్థలాలు పరిశీలించిన మాజీ జెడ్పిటిసి రామ్మూర్తి నాయుడు



**అనంతపురం :**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాలు మేరకు నసనకోట గ్రామ ఎస్సీ కాలనీ ఇంటి స్థలాలను బీసీ కాలనీ లో ఉన్న లే అవుట్ ను పరిశీలించిన టీడీపీ సీనియర్ నాయకులు రామమూర్తి నాయుడు మండల తహసీల్దార్ రవి ఎస్సీ ఎస్టీ బీసీ మరియు లలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ (అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ) కూడా ఇల్లు స్థలం ఇచ్చి ఇల్లు మంజూరు చేసి ఇల్లు కట్టివడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యం అని సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ రామమూర్తి నాయుడు తెలిపారు ఈ కార్యక్రమం లో సిబ్బంది ఆర్ ఐ వి ఆర్ ఓ,సర్వేయర్ తో పాటు నాయకులు దళిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు హెచ్ ముత్యాలప్ప, కట్టుబడి రామాంజనేయులు ,శ్రీనివాసులు రామకృష్ణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# లింగపాలెం వైఎస్ఆర్ విగ్రహం వద్ద 16వ వర్ధంతి.





**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా.లింగపాలెం మండలం లింగపాలెం ప్రాధాన సెంటర్లో ఉన్న వైయస్సార్ విగ్రహం దగ్గర ఈరోజు వైయస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నపనేని శాంతారావు, లింగపాలెం జడ్పిటిసి వడ్లాని హరినాథ్ రాజు,మాజీ రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ వైస్ చైర్మన్ దయాల నవీన్ బాబు ఎంపీపీ ముసునూరు వెంకటేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ మట్ట సురేష్, రాష్ట్ర లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగ సందీప్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, సుమన్, పంచాయతీ సర్పంచులు, జడ్పిటిసిలు ఎంపిటిసిలు, వైయస్సార్ గ్రామ పార్టీ అధ్యక్షులు, వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి నివాళులర్పించారు.ద

# ధర్మాజీగూడెంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి



**ఏలూరు జిల్లా :** స్వర్గీయ డా..వై యస్ రాజశేఖరరెడ్డి గారి 16 వ వర్ధంతి సందర్భంగా ధర్మాజీగూడెంలోని పేద, వృద్ధ మహిళలు మరియు వింతంతువులకు మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ ఆధ్వర్యంలో 40 దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో దివంగత నేత వైస్సార్ సంక్షేమాన్ని, ఆయన స్మృతులను గుర్తు చేస్కుంటూ మహనీయుని సేవలను కొనియాడారు. వీరితో పాటుగా వైస్ ఎంపీపీ మట్టా సురేష్ , మాజీ సొసైటీ అధ్యక్షులు ఉప్పలపాటి ప్రసాద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మోరంపూడి జగన్ ధర్మాజీగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు గోపీ గ్రామ వైసీపీ నాయకులు మేకల రాజు మైనారిటీ సెల్ వలీ ఎస్సీ సెల్ నూతులపాటి శ్రీనివాస్ విజిలెన్స్ మానిటరింగ్ భూపతి పుల్లయ్య , ముళ్ళపూడి సుమన్ నాయి బ్రాహ్మణి నేత శ్రీను (వీరప్పన్) వైసీపీ యూత్ అధ్యక్షులు నాగేంద్ర, సోమరాజు, అశోక్, మధు, కాట్రూ సురేష్ తదితరులు పాల్గొని మహానేత కు మరొకసారి ఘన నివాళులు అర్పించారు.

# నగరం లో రోడ్డు పనులు ను పరిశీలిచిన జిల్లా కలెక్టర్




**కర్నూలు :** కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, విజ్ఞాన మందిర్, బంగారు పేట, మున్సిపల్ కార్యాలయం, సుంకేసుల రోడ్, తదితర ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ, రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అనంతరం నగరంలోని వినాయక్ ఘాట్ వద్ద వినాయక నిమజ్జనం కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

# మండల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అష్మిత్ రెడ్డి

**తాడిపత్రి :**తాడిపత్రి నియోజకవర్గం లోని యాడికి మండల కేంద్రమైన యాడికిలో మంగళవారం ఎంపీడీవో మీటింగ్ హాల్ నందు తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి అన్ని శాఖల మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించినారు. శాసనసభ్యులు జె.సి. అష్మిత్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించిన ఆదాయం గురించి పంచాయతీ ఇన్చార్జ్ ఈ.వో. శశికళలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నేను యాడికి గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే నా మొదటి లక్ష్యం అని ఆయన తెలిపారు. ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. డ్రైనేజీ సమస్యపై ప్రజలు నాకు వ్యక్తిగతంగా కలిసి చెత్తను తీసుకుపోయే రిక్షాలు వీధులలో వారాలు, గడిచిన వారాల నుంచి చెత్తను తీసుకువెళ్లే రిక్షాలు రావడంలేదని నాకు వ్యక్తిగతంగా చెప్పారని ఆయన అధికారులకు తెలిపారు. చాలా వీధులలో వీధిలైట్లు లేక ప్రజలు





ఇబ్బంది పడుతున్నారని త్వరలోనే సొంత నిధులతో వీధులలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. కోన రోడ్డులో చౌడేశ్వరి దేవాలయం ఎదురుగా డ్రైనేజీ సమస్య చాలా విపరీతంగా ఉందని దానిని అధికారులు ఒక ప్రణాళిక వేసి విధివిధానాలు రూపొందించాలని ఆయన అధికారులకు కోరారు. తాడిపత్రి పట్టణాన్ని ఎలాగైతే అభివృద్ధి చేశామో యాడికి ని అలా చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని కోరారు. ప్రతి ఒక శాఖకు సంబంధించిన అధికారులను మీకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి తక్షణమే పరిష్కరిస్తానని శాసనసభ్యులు జె.సి. అష్మిత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు సంబంధించిన మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు .

# చైతన్య రథసారది, పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన గొప్ప నాయకుడు నందమూరి హరికృష్ణ..ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం :**సినీ, సామాజిక సేవ, రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఒక సంచలనం ఎమ్మెల్యే అమిలినేనిఅన్నారు నందమూరి హరికృష్ణ 69వ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారుఅలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు వేడుకలుకూడా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో నందమూరి హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అనంతరం స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ రాజ్యసభలో తెలుగు వారి గొంతును తెలుగులోనే వినిపించిన మేధావి, టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు చైతన్య



రథసారది, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్యాబినెట్ లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా హిందూపురం ఎమ్మెల్యేగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా పనిచేశారని గుర్తుచేసారు. ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 54వ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని స్థానిక టీడీపీ, జనసేన నాయకులతో కలసి కేక్ కట్ చేసారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఏర్పడటంలో కీలక పాత్ర పోషించారని, నేడు రాష్ట్ర అభివృద్ధిలో కూడా ముఖ్యమంత్రి కి చేదోడు వాదోడుగా ఉంటున్నారని ఎమ్మెల్యే అమిలినేని అన్నారు.

# ఆదివాసుల మరణాలకు కేరాఫ్ గా మారిన రంపచోడవరం ఏజెన్సీ

**అల్లూరి. :**సంఘటన జరిగిన తర్వాత విచారణ పేరుతో అధికారులు దాగుడుమూతలు. మరణాలకు కారణమవుతున్న ఉద్యోగాలను సస్పెండ్ చేస్తే సమస్యలు పరిష్కారం అవుతున్నాయా.? ఆసుపత్రిలో పాఠశాలలో ఉన్నత అధికారుల నిరంతరన పర్యవేక్షణ లోపం ఉద్యోగాల నిర్లక్ష్యమే మరణాలకు కారణం పాఠశాల విద్యార్థుల మరణాలకు కారకు లైన ఉద్యోగులపై ఆస్పత్రులలో మరణాలకు కారు కలవుతున్న డాక్టర్లపై ఇంత జరుగుతున్నా నిర్లక్ష్య వైఖరితో నడుచుకుంటున్న ఉన్నత అధికారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలి - కుంజ శ్రీను డిమాండ్ గతంలో జరిగిన వాటితో పోలిస్తే ఎన్నడూ లేని విధంగా 2025 సంవత్సరంలో రంపచోడవరం ఏజెన్సీ ఆదివాసుల మరణాలకు కేరాఫ్ గా మారిందని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజశ్రీను ఆవేదన వ్యక్తి పరిచారు. ఒకపక్క ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఆదివాసులు మృత్యువాత పడతా ఉంటే మరో పక్క పాఠశాల వసతి గృహాల లోని సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆది వాసి విద్యార్థులు మృత్యువాత పడుతున్నారని ఎంత జరుగుతున్న రంపచోడవరంలో నియోజకవర్గం లోనే ఉన్నత అధికారులు జిల్లా అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యక్తిపరుస్తున్నారని మరణాలు సంభవించిన తర్వాత విచారణ పేరుతోటి ఐఏఎస్ అధికారులు కాలయాపనాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. జరిగిన ప్రతి సంఘటనపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారు విచారణలకు ఆదేశిస్తున్నారని కానీ ఇప్పటివరకు ఏ విచారణకు సంబంధించినటువంటి వివరాలు బయటకు రాలేదని ఆయన



ఆరోపించారు. గతంలో రంపచోడవరం ఆసుపత్రిలో మరణించిన కాకూరు పార్వతి మృతి పై విచారణ చేపడుతానని చెప్పిన రంపచోడవరం ఐటీడీఏ పిఓ ఇప్పటివరకు ఆ విచారణ ఏమైంది కూడా తెలీదని అంతకుముందు ఆ తర్వాత అదే ఆసుపత్రిలో అడ్మిట్ అయి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా చాలామంది రోగులు మృత్యువాత పడ్డారని ఇప్పటివరకు వాటిపై ఎటువంటి చర్యలు లేవు అని ఆయన మండిపడ్డారు. మారేడుమిల్లి రంపచోడవరం ఆశ్రమం పాఠశాలకు సంబంధించి విద్యార్థుల మృతిపై కూడా విచారణ ఆదేశించి ఐటిడిఏ పిఓ రెండు రోజుల తర్వాత వాటిని మర్చిపోతారని ఆయన విమర్శించారు సంఘటన జరిగిన తర్వాత పాఠశాల సిబ్బందిని వైద్య సిబ్బందిని బాధితులను మభ్య పెట్టడానికి సస్పెండ్ చేస్తున్నారు తప్ప ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నత అధికారులు లేదని ఆయన విమర్శించారు. సస్పెండ్ చేస్తే సరిపోదని పాఠశాలల్లో విద్యార్థులు ఆసుపత్రిలో రోగులు ముత్యువాత పడటానికి నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల వసతి గృహ సిబ్బందిపై ఆసుపత్రి సిబ్బంది లపై అలాగే సరైన పర్యవేక్షణ చేయని ఉన్నత అధికారులపై క్రిమినల్ కేసులు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటువంటి కఠిన చర్యలు తీసుకోకుండా విచారణ పేరుతో ఉన్నత అధికారులు దాగుడుమూతలు ఆడుకుంటూ బాధితులను ప్రజల్ని మభ్యపెట్టడానికి కంటి తుడుపు చర్యగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై సస్పెన్షన్ వేటు ఏ రకమైన మార్పులకు దారి తీయదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది కఠిన చర్యలు తీసుకుంటేనే ఇటువంటి ఘటనలు పునరావృతం కావని ఆయన అన్నారు. నిత్యం పర్యవేక్షణ చేయవలసిన అధికారులు నెల నెల కేసులకు కక్కుర్తి పడుతూ వసతి గృహాల్లో పాఠశాలల్లో ఏం జరుగుతున్నాయో తెలుసుకోకుండా కళ్ళు మూసుకుపోయిన హాస్టల్ వెల్ఫేర్ (ATWs) అధికారులపై విద్యాశాఖ (MEOs) విద్యాశాఖ (superdents, Dy&Addl. DM&HOs) అధికారులపై మరియు అధికారులను చూసుకోవాల్సిన ఐఏఎస్ (ఐటీడీఏ పి ఓ లు సబ్ కలెక్టర్లు జిల్లా కలెక్టర్లు ) అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులను మరియు ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను.

# ఘనంగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు...

## పూలమాలలు నివాళులర్పించిన మండల కన్వీనర్ ఎల్లారెడ్డి

**గార్లదిన్నె :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైయస్సార్సీపి మండల కన్వీనర్ ఎల్లారెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణరెడ్డి, సింగనమల నియోజకవర్గ బూత్ కమిటీ వింగ్ ఓబిరెడ్డి, కల్లూరు ప్రసాద్, తూర్పింటే మీసేవ నరసింహ, నరసింహ తిరుపాల్, ఆధ్వర్యంలో గార్లదిన్నె మండల కేంద్రంలో వైయస్సార్సీపి నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం డాక్టర్ వైయస్సార్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి, మరియు రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చి రైతుల హృదయాల్లో చిరస్మరణీయమైన సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. పేద విద్యార్థులు ఇంజనీర్లుగా ఉద్యోగాలను చేస్తున్నారంటే అదంతా రాజన్న పుణ్యమే అని





ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో రాజశేఖర్ రెడ్డి తర్వాతే ఎవరైనా అని . రైతులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు అండదండగా ఉంటూ, అభివృద్ధి అన్నా, ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించాలన్న డాక్టర్ వైఎస్ఆర్ మాత్రమే కొనియాడారు. అపర భగీరథుడు వైయస్సార్...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్సార్ ఉన్న సమయంలో రైతుల సంక్షేమం కోసం ఏకకాలంలో మొత్తం 26 ప్రాజెక్టులను ప్రారంభించి జలయజ్ఞం చేసిన అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, పేదలకు ఆరోగ్యం ఉచితంగా అందించాలనే ఆశయంతో ఆరోగ్యశ్రీని స్థాపించి రాష్ట్ర ప్రజల హృదయంలో సుస్థిర స్థానాన్ని సంపాదించారని, అలాగే 108 వాహనాలను ప్రవేశపెట్టిన మహానుభావుడని, ఎన్ని ప్రభుత్వాలు మారినా వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్,108 తదితర పథకాలను మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలో కూడా కొనసాగిస్తున్నయని కొనియాడారు. రాబోవు 2029 ఎన్నికలలో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసత్వంగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కిసాన్ డ్రోనును ప్రారంభించిన తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అస్మిత్ రెడ్డి

**తాడిపత్రివార్తలు :**తాడిపత్రి నియోజవర్గంలోని యాడికి నందు తహసీల్దార్ కార్యాలయం ఆవరణం నందు కిసాన్ డ్రోను ప్రారంభించి డ్రోను పనితీరు, ఎన్ని గంటలకు ఎన్ని ఎకరాలకు మందు కొట్టవచ్చని, డ్రోను ఆపరేటర్ ను అడిగి తెలుసుకున్నారు. దానికి ఏమైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే ఎవరిని సంప్రదించాలి, డ్రోన్ యొక్క బ్యాటరీ పనితీరును, బ్యాటరీ ఎన్ని గంటలు చార్జ్ చేయాలని ఆపరేటర్ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రోన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు, మండల అధికారులు, పోలీసు సిబ్బంది, సచివాలయ సిబ్బంది,మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అనంతలో మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళి

**అనంతపురం, :** మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా అనంతపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఘన నివాళి వైసీపీ జిల్లా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అనంతపురంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘన నివాళి అర్పించిన అనంత, వైసీపీ శ్రేణులు అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేసిన అనంత వెంకటరామిరెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజనా స్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ... ముఖ్య అతిథిగా హాజరైన అనంత వెంకటరామిరెడ్డి తపోవనంలో లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంత వెంకటరామిరెడ్డి నగరంలోని 4వ రోడ్డులో ఉన్న స్పందన ఫౌండేషన్‌లో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం.. ముఖ్య అతిథిగా హాజరైన అనంత వెంకటరామిరెడ్డి అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికం గా లేకపోయినా లక్షలాది మంది హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారు. వైఎస్ఆర్ సీఎం అయ్యాక రైతు రాజ్యం తెచ్చారు. రాయలసీమ ప్రాంతానికి కృష్ణా జలాలు తీసుకురావడంలో వైఎస్ కృషి మరువలేనిది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను వైఎస్ రాజశేఖరరెడ్డి తెచ్చారు. విద్య, వైద్యరంగాలకు పెద్దపీట వేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకంతో సామాన్యులకు కూడా కార్పొరేట్ వైద్యం







అందింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వల్ల ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించారు. వైఎస్ హయాంలో తెచ్చిన 104, 108 వాహనాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. గతంలో చంద్రబాబు వ్యవసాయం దండగ అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టలను నిర్లక్ష్యం చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక వ్యవసాయాన్ని పండుగ చేశారు. చివరకు చంద్రబాబు కూడా వైఎస్ బాటలోనే నడవాల్సి వచ్చింది. రాయలసీమకు కృష్ణా జలాల కోసం అనేక పోరాటాలు జరిగాయి. ఎన్టీఆర్, చంద్రబాబు పునాదులకే పరిమితం అయ్యారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవాను పరుగు పెట్టించారు. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన సాగింది. పేద వర్గాల సంక్షేమం కోసం పెద్దపీట వేశాం. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన సంక్షేమ పథకాలను ఆ తర్వాత వచ్చిన ఏ ప్రభుత్వాలు కూడా నిలిపివేసే పరిస్థితి రాలేదంటే ఆయన తెచ్చిన పథకాలు ఎంత గొప్పవో అర్థం చేసుకోవచ్చు. వైఎస్ జగన్ నాయకత్వంలో వైఎస్ ఆశయ సాధన కోసం వెఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుంది. హంద్రీనీవాను నేటి పాలకులు స్వార్ధ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. 6 లక్షల ఎకరాలకే కాకుండా ఇంకా ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీనికోసం పోరాటాలు చేస్తాం.

## మాజీ ముఖ్యమంత్రి, ప్రజాహిత నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి

**ఏమిగనూరు :**వైయస్సార్సీపి ఎమ్మిగనూరు ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక మరియు పార్టీ సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠ గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో పట్టణంలోని హెచ్ బి ఎస్ కాలనీలో పూలే అంబేద్కర్ అనాధాశ్రమానికి, వైయస్సార్ సర్కిల్లో మానసిక వికలాంగుల పాఠశాలలోని విద్యార్థులకు, శివ సర్కిల్లోని వేద సంస్థ అనాధశ్రమాలకు, గురుదత్త వృద్ధాశ్రమాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన



విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ కోట్లాది ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, ఆయన చూపిన ప్రజా సేవా మార్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గం పట్టణ అనుబంధ అధ్యక్షులు,నాయకులు కౌన్సిలర్లు,వార్డ్ ఇంచార్జు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో**

**దీన్నేపాడు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దీన్నేపాటి గజేంద్ర రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 2:**లక్కిరెడ్డిపల్లి మండల దీన్నే పాడు గ్రామంలో బెస్తపల్లి హరిజనవాడ స్కూల్ దగ్గర వైఎస్ఆర్ విగ్రహం, నరసింహ రాజు గారి పల్లె విగ్రహం దగ్గర , వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డాక్టర్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో పండగ వాతావరణంగా వైఎస్ఆర్ వర్ధంతి జరుపుకున్నారు. ఈ సందర్భం గా యువ నాయకులు గజేంద్ర రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల బలహీను వర్గాలకు చెందిన వారని, పేదలకు ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు , గృహాలు, పింఛన్లు, చదువును, మరెన్నో, పేదలకు ఇంజనీరింగ్ చేయాలని ఆలోచన చేసిన వ్యక్తి , గుర్తు వచ్చేది వైఎస్ రాజశేఖర్ రెడ్డి , ఇలా ఎన్నెన్నో ఆ కార్యక్రమంలో చేస్తూ ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా గూడులో ,దేవుడు లాగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్సార్, ఆరోగ్య విషయంలో పేద ప్రజలకు కుయ్ కుయ్ అనే మాట గుర్తుకొచ్చేది 108, 104, ప్రతి పేదవాడికి గుర్తుంటే పోయే విధంగా అభివృద్ధి






దాత, సృష్టికర్త, చెప్పుకుంటే పోతే ఎన్నెన్నో మంచి పథకాలు ప్రజలకు మేలు చేసిన వ్యక్తి ఆయన మరొకసారి గుర్తు చేసుకుంటున్నాము. 2029లో మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డిని, అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించుకొని స్వయంకృషిగా ఆయనకు గిఫ్ట్ ఇస్తానము అనుక్షణం కార్యకర్త లాగా పనిచేస్తూ నిత్యం పని చేస్తూ పేదలకు అండగా నిలిచిపోతానని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నరసరాజు, నాగరాజు, ట్రాక్టర్ రాజు, వాసు, ఓబులేసు, అంజి, మదన్, శీను, దామోదర్, బాబు, రఘురామ, జయరామ, హరి, వెంకటేశ్వర్లు, మోహన్ బాబు, రామచంద్ర, దామోదర్, ధర్మ, సూరి, రెడ్డయ్య, సుభహాన్, విజయ్, అర్జున్, సుధాకర్, ఓబులేష్, శీను, రామయ్య, వెంకటరమణ, అనిల్, మోహన్ బాబు, ఆంజనేయులు, శివ శంకర్, మహమ్మద్ హుస్సేన్, మల్లికార్జున, చిన్నరెడ్డయ్య, రెడ్డి, రాంబాబు, లక్ష్మయ్య, రవీంద్ర, మరొకసారి వైయస్సార్ గుర్తు చేసుకుని ఉత్సాహంగా కేరింతతల్లో , పూలదండలతో, ఘనంగా పాల్గొన్నారు.

# చంద్రగిరి నియోజకవర్గంలో.. ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు..!

**ఆరు మండలాల్లో మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళులు**

**- నాలుగు మండలాలకు హాజరైన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**

**-పలు చోట్ల అన్నదానాలు, పాలాభిషేకాలు, రక్తదానాలు**

**చంద్రగిరి :**చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆరు మండలాల్లో మహానేత వైఎస్ఆర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాలుగు మండలాల్లో జరిగిన వర్ధంతి వేడుకలకు హాజరవగా మిగతా రెండు మండలాల్లో స్థానిక పార్టీ నేతలు నిర్వహించారు. రామచంద్రాపురం మండలం నెన్నూరు, పీవీపురం నుంచి ప్రారంభమైన వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు ప్రతి పంచాయతీలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలంలో కుంట్రపాకం పంచాయతీలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం గ్రామస్తులు వైఎస్ఆర్‌పై అభిమానంతో 14 మంది రక్తదానం చేశారు. అలాగే చిగురువాడ పంచాయతీలోని వైఎస్ఆర్ విగ్రహానికి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేతులు మీదుగా పాలాభిషేకం చేయించారు. అనంతరం స్థానికులకు అల్పాహారం వితరణ





చేయగా మండల పార్టీ నేతలు అక్కడకు చేరుకుని మహానేతకు శ్రద్ధాంజలి ఘటించారు. అదేవిధంగా చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద జరిగిన వర్ధంతి వేడుకలకు మండల పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన తరువాత పేదలకు అన్నదానం చేశారు. అలాగే పాకాల పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి నిలువెత్తు పూలమాలతో అంజలి ఘటించిన నేతలు అక్కడి ప్రజలకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హాజరై పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి వైఎస్ఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అలాగే చిన్న గొట్టిగల్లు మండలంలో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎర్రావారిపాళెం మండలంలో పార్టీ నేతలు, కార్యకర్తలు మహానేత వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను పెద్ద



ఎత్తున నిర్వహించారు. మహానేత వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలకు పెద్ద ఎత్తున పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరై వైఎస్ఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## అంబరాన్ని అంటుతున్న జనసేన సంబరాలు. కేక్ కట్ చేసిన జిల్లా అధ్యక్షుడు టీ సి వరుణ్







**అనంతపురం :**జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పండగగా జరుపుకుంటున్న జనసైనికులు, వీరమహిళలు. జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి.సి. వరుణ్ ఆధ్వర్యంలో విశేషసేవ కార్యక్రమాలు. పాతూరుచెన్నకేశవ స్వామి దేవాలయం వద్ద డొక్కా సీతమ్మబిపేరిట రైతులకు పాదాచారులకు భోజన వసతి.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలు దగ్గర ఉండి అందరికీ ఆప్యాయంగా పలకరిస్తూ వడ్డించిన టి.సి. వరుణ్ జనసేన నాయకులు. పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలతో హోరెత్తించారు ప్రజలు.

## రాష్ట్ర రాజకీయలను మలుపు తిప్పిన ప్రజా నాయకుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ... కొనియాడిన పుంగనూరు జనసేన నాయకులు వేణుగోపాల్ రెడ్డి

**పుంగనూరు :** వేణుగోపాల్ రెడ్డి ఆద్వర్యంలో పుంగనూరు పట్టణంలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పుంగనూరు టౌన్ NTR సర్కిల్ నందు జనసేన నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ, కేక్ కటింగ్ చేస్తూ, అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది మరియు పుంగనూరు రూరల్ మండలం లో వెంకటాద్రి కాలనీ,పాలెంపల్లి, నెక్కుంది, సుగాలిమిట్ట మరి కొన్ని చోట్ల ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో జనసేనా టీడీపీ మండల అధ్యక్షులు మాధవ రెడ్డి, విరూపాక్షి , నాయకులు శివ కుమార్ రెడ్డి, హరి నాయక్, బాలాజీ నాయక్, చిన్నా, పాముల హరి, మంజు, జయపాల్ రెడ్డి ,మనోహర్ రెడ్డి, శ్రీరాములు, బొట్టు శ్రీనా , రేవంత్,నాయుడు, పవన్ నాయక్, వెంకటేష్, చిట్టి మరియు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వామి ఉత్సవాలు (దశమి) ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

**గోనెగండ్ల :** గోనెగండ్ల మండల కేంద్రంలో జరుగు "శ్రీ చింతలముని నల్ల రెడ్డి స్వామి వారి ఉత్సవాల (దశమి) ఏర్పాట్ల గురించి గోనెగండ్ల MPDO కార్యలయంలో అధికారులతో ఎమ్మెల్యే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే BVజయ నాగేశ్వర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు, ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, భక్తి శ్రద్ధలతో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు అలాగే, గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామా సమస్యలపై కూడా చర్చించారు ఈ కార్యక్రమంలో గోనెగండ్ల మండల తాసిల్దార్, ఎంపీడీఓ, ఇఓ ఆర్ డి, RWS DE, CI, టీడీపీ మండల అధ్యక్షులు మరియు నాయకులు పాల్గొన్నారు



## మహమ్మద్ ప్రవక్త గౌరవం ముస్లింలకు ప్రాణం కంటే విలువైనది

**ఈనెల 19, 20, 21వ తేదీలలో సర్కస్ గ్రౌండ్లో ఎక్స్ పోకు కు తరలిరండి**

**జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు సోహైబ్ అహ్మద్ ఖాన్**









**కరీంనగర్, సెప్టెంబర్ 02-:**మహమ్మద్ ప్రవక్త జీవితం యావత్తు మానవజాతికి అనుసరణీయమని, ప్రవక్త గౌరవం యావత్తు ముస్లిం లందరికీ ప్రాణం కంటే విలువైనదని, మహమ్మద్ ప్రవక్త సూచించిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు సూహైబ్ అహ్మద్ ఖాన్ అన్నారు. మంగళవారం రబిఉల్ అవ్వల్ మాసం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాసోత్సవాల సందర్భంగా నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జల్సా సిరతున్నబి ఆధ్యాత్మిక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు సోహైబ్ అహ్మద్ ఖాన్, మంకమ్మ తోట ఏరియా అధ్యక్షుడు మహమ్మద్ ఖైరుద్దీన్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఆధ్యాత్మిక సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ వారసత్వంగా మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని భవిష్యత్తు తరాలకు చెప్పాల్సిన బాధ్యత ప్రతి ముస్లింపై ఉన్నదని చెప్పారు. నేటి కంప్యూటర్, స్మార్ట్ ఫోన్ యుగంలో యువత, విద్యార్థులు పెడదారిన పట్టకుండా, చెడు వ్యసనాల బారిన పడకుండా మహమ్మద్ ప్రవక్త జీవిత సూత్రాలు చెప్పారని, వాటిని కుల, మతాలకు అతీతంగా తెలియజేయాల్సిన అవసరం ఖచ్చితంగా ఉందన్నారు. ఈ జన్మ దిన మాసరోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లాలో ఒక లక్ష మందిని కుల మతాలకతీతంగా కలిసి మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను ఆయన జీవితంలో చేసినటువంటి మంచి కార్యక్రమాలను యావత్తు సమాజానికి తెలియపరచి వారిని చైతన్యవంతులుగా చేయడమే జమాతే ఇస్లామీ హింద్ ముఖ్య ఉద్దేశమని ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలా కేంద్రాలలో, మేజర్ గ్రామపంచాయతీలలో, మున్సిపల్ ఏరియాలలో కలియతిరిగి మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్రను యావత్తు మానవులందరికీ వివరిస్తామని చెప్పారు. ఎవరు అంగీకరించినా, అంగీకరించక పోయినా మహమ్మద్ ప్రవక్త కేవలం ముస్లింలకే ప్రవక్త కాదని, యావత్తు మానవులందరి కోసం ఏకేశ్వరుడైన అల్లాహ్ పంపించిన ప్రవక్త అని వివరించారు. సెప్టెంబర్ 19, 20, 21తేదీలలో నగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే మైదానము సర్కస్ గ్రౌండ్లో మహమ్మద్ ప్రవక్త జన్మదిన మాస ఉత్సవాలకు సంబంధించి ఎక్స్ పో- 2025ను నిర్వహిస్తున్నట్లు ఇందులో వివిధ స్టాళ్లను ఏర్పాటు చేసి ప్రవక్త జీవిత చరిత్ర కు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచుతామన్నారు. చివరి రోజు 21న సుమారు వేలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆధ్యాత్మిక బహిరంగ సభకు జమాతే ఇస్లామీ హింద్ జాతీయ అధ్యక్షునితోపాటు, రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈఆధ్యాత్మిక సదస్సులో పిఆర్వో మహమ్మద్ రఫీ ఖిరాత్ కలాం చదువగా, దాదాపు 200మంది పైచిలుకు ఎంఐఎం నాయకులు, మాజీ కార్పొరేటర్లు హాజరై విజయవంతం చేశారు. సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి గులాం అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర కమిటీ నాయకులు బర్కత్ అలీ, అతిఫ్ ఆతిన, ఖమరొద్దీన్, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలిబాబా, అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్, ఆరిఫ్ అహ్మద్, నాయకులు అన్నేమల్ల సురేశ్, సాజిద్, వాజిద్ అలీఖాన్, ఖాజా మజారోద్దీన్, తాజుద్దీన్, అబ్దుల్లా అసిమ్, కాజమ్ అలీఖాన్, అన్వర్ ఖాన్, ఇస్మాయిల్, సాజిద్ మాజిద్, రజాక్, షాకిర్ నహ్దా, అబ్దుల్లా ఖాన్,షకిలోద్దీన్, ఇలియాజ్ ఫైజాన్, షెహరాజ్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

# మా హృదయం ముక్కలైంది మీరంతా త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం



అఫ్గనిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. వందలాది మందిని పొట్టనబెట్టుకున్న ఈ ప్రకృతి విలయంపై ఐపీఎల్ ఫ్రాంచైజీ విచారం వ్యక్తం చేసింది. విపత్తు వేళ కుటుంబ సభ్యులను, ఆత్మీయులను కోల్పోయిన వాళ్లకు సానుభూతి తెలియజేసింది. ఈ భూకంపం వార్త విని తమ హృదయం ముక్కలైందని.. ఈ కష్ట సమయంలో తామ అఫ్గనిస్థాన్ ప్రజల గురించి ప్రార్థిస్తామని చెన్నై సూపర్ కింగ్స్ తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. అఫ్గనిస్థాన్‌లోని నంగర్హర్, కునార్ ప్రాంతంలో ఉన్న జలాల్‌బాద్ కేంద్రంగా రాత్రి 11:47 సమయంలో భూకంపం ఏర్పాడింది. రిక్టర్ స్కేలుపై 6.0 తీవ్రతగా నమోదైన ఈ భూకంపం భారీగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. అఫ్గన్‌లో ఇంతటి విషాదం నెలకొన్న వేళ చెన్నై సూపర్ కింగ్స్ ఆ దేశ ప్రజలకు మద్దతుగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. 'అఫ్గనిస్థాన్‌లో సోదరులు, సోదరీమణులారా.. మీ భూభాగంపై వచ్చిన భూకంపం గురించి తెలిసి మా హృదయం ముక్కలైంది. ఈ కష్టకాలంలో మానసిక నిబ్బరం, ఆశతో మీరంతా కోలుకోవాలని ఆశిస్తున్నాం. ప్రకృతి విలయానికి అల్లాడిపోయిన అఫ్గన్ ప్రజల గురించి దేవుడిని ప్రార్థిస్తాం' అని సీఎస్కే భూకంప తీవ్రతకు అద్దం పట్టే ఫొటో పోస్ట్‌లో వెల్లడించింది. ఐపీఎల్‌లో పలువురు అఫ్గన్ క్రికెటర్లు సీఎస్కే తరఫున ఆడారు. ప్రస్తుతం చెన్నై స్క్వాడ్‌లో యువ స్పిన్నర్ నూర్ అహ్మద్ ఉన్నాడు. ముక్కోణపు సిరీస్ సందర్భంగా అఫ్గనిస్తాన్, యూఏఈ క్రికెటర్లు భూకంప బాధితుల కోసం మైదానంలో మౌనం పాటించా రు. అంతేకాదు తమ మ్యాచ్ ఫీజుతో పాటు విరాళంగా వచ్చిన సొమ్మును కునార్ రాష్ట్రంలో నష్టపోయిన కుటుంబాలకు అందిస్తామని అఫ్గన్ ఆటగాళ్లు తెలిపారు. 800కు పైగాఅఫ్గనిస్థాన్‌లో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత భూకంపంసంభవించింది. కునార్ నాన్గర్‌హర్ ప్రాంతంలో భూమి 6.0 తీవ్రతతో కంపించింది. ఆ భూకంపం వల్ల సుమారు 800కు పైగా మృతిచెంది ఉంటారని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కున్వార్‌లోనే 812 మంది చనిపోయినట్లు ప్రభుత్వ ప్రతినిధి మౌలావి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. సుమారు 3000 మందికిపైగా గాయపడ్డారు. నాన్‌గర్‌హార్ ప్రావిన్సులో ఉన్న జలాలాబాద్ సిటీకి 27 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కానీ, పర్వత ప్రాంతాలు, దెబ్బతిన్న రోడ్లు, విరిగిపడిన కొండచరియలు రెస్క్యూ ఆపరేషన్‌కు ఆటంకం కలిగిస్తున్నాయి

# జీఎస్‌టీ వసూళ్లు రూ 1.86 లక్షల కోట్లు





ఆగస్టులో 6.5 శాతం పెరుగుదలఏపీలో 21%, తెలంగాణలో 12% వృద్ధి ఈ ఏడాది ఆగస్టులో వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) స్థూల వసూళ్లు వార్షిక ప్రాతిపదికన 6.5 శాతం వృద్ధితో రూ.1.86 లక్షల కోట్లు దాటాయి. దేశీయంగా వ్యాపార లావాదేవీలు పుంజుకోవడం ఇందుకు దోహదపడింది. పండగ సీజన్ కూడా ప్రారంభమవడంతో మున్ముందు నెలల్లో జీఎసటీ వసూళ్లు మరింత పెరిగే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ జూలైలో నమోదైన రూ.1.96 లక్షల కోట్ల ఆదాయంతో పోలిస్తే మాత్రం గత నెలలో వసూళ్లు కాస్త తగ్గాయి. మరిన్ని విషయాలు ఆగస్టులో దేశీయ ఆర్థిక లావాదేవీల నుంచి వసూలైన స్థూల పన్ను ఆదాయం వార్షిక ప్రాతిపదికన 9.6 శాతం పెరిగి రూ.1.37 లక్షల కోట్లుగా నమోదైంది. దిగుమతుల నుంచి పన్ను వసూళు మాత్రం 1.2 శాతం తగ్గి రూ.49,354 కోట్లకు పరిమితం అయ్యాయి. ఆగస్టులో జీఎసటీ రిఫండ్లు వార్షిక ప్రాతిపదికన 20 శాతం తగ్గి రూ.19,359 కోట్లుగా నమోదయ్యాయి. అందులో ఎగుమతులకు సంబంధించిన రిఫండ్లు రూ.8,346 కోట్లకు తగ్గడం సుంకాల ప్రభావానికి స్పష్టమైన సంకేతమని ఈవై ట్యాక్స్ పార్ట్‌నర్ సౌరభ్ అగర్వాల్ అన్నారు. రిఫండ్ల అనంతరం జీఎసటీ నికర ఆదాయం రూ.1.67 లక్షల కోట్లుగా ఉంది. 2024 ఆగస్టులో నమోదైన నికర ఆదాయంతో పోలిస్తే 10.7 శాతం అధికం ఇది. పండగ సీజన్‌లో డిమాండ్ వృద్ధి నవంబరు వరకు కొనసాగనుందని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ ఎంఎస్ మణి అన్నారు. అయితే, ప్రతిపాదిత జీఎసటీ రేట్ల తగ్గింపుతో మాత్రం వసూళ్లు కాస్త తగ్గుముఖం పట్టవచ్చున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వసూళు ఆగస్టు నెలలో ఆంధ్రప్రదేశ్‌లో జీఎసటీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 21 శాతం పెరిగి రూ.3,989 కోట్లకు చేరగా.. తెలంగాణలో వసూళ్లు 12 శాతం వృద్ధితో రూ.5,103 కోట్లకు పెరిగాయి.

# టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన ఆసీస్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్




ఆస్ట్రేలియా వెటరన్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ రిటైర్మెంట్ ప్రకటించారు. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. ఇకపై టెస్టులు, వన్డేల్లో మాత్రమే కొనసాగుతానని స్పష్టం చేశాడు. అయితే ఐపీఎల్ సహా దేశవాలీ టీ20 లీగ్‌లకు అందుబాటులో ఉంటానని వెల్లడించాడు. ఆస్ట్రేలియా తరఫున పొట్టి ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఈ 35 ఏండ్ల ఫాస్ట్ బౌరల్.. 2012లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌తో అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేశాడు. మొత్తం 65 మ్యాచ్‌లు ఆడిన అతడు 7.74 ఎకానమీరేట్‌తో 79 వికెట్లు పడగొట్టాడు. ఓవరాల్‌గా ఆడమ్ జంపా (130) తర్వాత ఆస్ట్రేలియా తరఫున రెండో లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. కాగా, 2024 నుంచి స్టార్క్ టీ20లకు దూరంగా ఉంటున్నాడు. అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌లో స్టార్క్ 2021 వరల్డ్‌కప్‌లో అత్యుత్తమ దశను అనుభవించాడు. దుబాయ్ వేదికగా జరిగిన ఆ టోర్నీలో ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. టీ20ల్లో ఆసీస్‌కు అదే తొలి వరల్డ్‌కప్. ఈ ఫార్మాట్‌లో ఇప్పటివరకు మొత్తం ఆరు ప్రపంచకప్‌లు జరుగగా స్టార్క్.. ఐదింటిలో పాల్గొన్నాడు. 2016 ఎడిషన్‌కు దూరంగాఆస్ట్రేలియా తరఫున రెండో లీడింగ్ వికెట్ ఉన్నాడు. టీ20 కెరీర్‌లో ప్రతి మ్యాచ్‌ను, ప్రతి క్షణాన్ని ఆస్వాదించానని స్టార్క్ తన రిటైర్మెంట్ సందేశంలో పేర్కొన్నాడు. ఇందులో 2021 వరల్డ్‌కప్ హైలైట్‌గా ఉంటుందని చెప్పాడు. ఆస్ట్రేలియా తరఫున పొట్టి ఫార్మాట్‌ను ఆడటాన్ని బాగా ఎంజాయ్ చేశానని చెబుతూనే, టెస్టులకే తన మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేశాడు. భారత పర్యటన, యాషెస్ సిరీస్, 2027 వన్డే వరల్డ్‌కప్ కోసం ఎదురుచూస్తున్నానని చెప్పాడు. ఆయా టోర్నీలకు ఫిట్‌గా, ఫ్రెష్‌గా ఉండేందుకు అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాని వెల్లడించాడు.

# అద్దె ఒప్పందం 11 నెలలు మాత్రమే ఎందుకు



చాలా మంది అద్దెదారులు ఒక విషయం గమనించి ఉండాలి. అద్దె ఒప్పందం ఎప్పుడూ 11 నెలలు మాత్రమే ఎందుకు ఉంటుంది..? ఒక అద్దెదారు ఒకే ఇంట్లో సంవత్సరాలు నివసిస్తున్నప్పటికీ, ఒప్పందం ప్రతి 11 నెలలకు ఒకసారి దాన్ని తిరిగి మారుస్తుంటారు.. కొందరు దీనిని ఇంటి యజమాని చేస్తున్న తెలివైన పనిగా భావిస్తారు. మరికొందరు ఇది కేవలం ఒక ఫార్మాలిటీ అనుకుంటారు.. అయితే, దీని వెనుక బలమైన చట్టపరమైన కారణాలు ఉన్నాయని మీకు తెలుసా..? ఇది చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఆ పూర్తి డిటెల్స్ ఇక్కడ చూద్దాం%ొ%11 నెలల ఒప్పందం చట్టపరమైన దృక్పథం. ఇండియన్ రిజిస్ట్రేషన్ చట్టం 1908 లోని సెక్షన్ 17(%ః%) ప్రకారం అద్దె ఒప్పందం 12 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉంటే, దాని రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ చెల్లింపు తప్పనిసరి అవుతుంది. దీని ఫలితంగా ఇంటి యజమానికి అధిక ఖర్చు, చట్టపరమైన విధి విధానాలు(కొన్ని కఠినమైన) ఉంటాయి. ఈ ఇబ్బందిని నివారించడానికి ఇంటి యజమానులు కేవలం రూ. 100 లేదా రూ. 200 స్టాంప్ పేపర్‌పై 11 నెలల ఒప్పందాన్ని తయారు చేసుకుంటారు. కోర్టులో దీని విలువ ఎంత?11 నెలల అద్దె ఒప్పందం సాధారణంగా ఒక అధికారిక పత్రం మాత్రమే. వివాదం తలెత్తినప్పుడు, అది నమోదు చేయబడనందున కోర్టులో దాని చట్టపరమైన విలువ పరిమితం. అయితే, ఇది ఇంటి యజమాని, అద్దెదారు మధ్య నిబంధనలను స్పష్టం చేస్తుంది. వివాదం సంభవించినప్పుడు ప్రారంభ సాక్ష్యంగా పనిచేస్తుంది. కిరాయి దారులు ఎదురుతిరిగిన ప్పుడు ఇలాంటి రెంటల్ అగ్రిమెంట్లు తప్పనిసరి అవసరం. అయితే, ప్రతి 11నెలలకు దీనిని మార్చాలి ..ఆస్తి బదిలీ చట్టం ప్రకారం ఒక వ్యక్తి క ఆస్తిని ఎక్కువ కాలం ఆక్రమించినట్లయితే, ఆ ఆస్తిపై తాత్కాలిక హక్కు ఉండే అవకాశం ఉంది. ఈ ప్రమాదం నుండి రక్షించడానికి ఇంటి యజమానులు ప్రతి 11 నెలలకు ఒక కొత్త ఒప్పందాన్ని తయారు చేస్తారు. అద్దె అద్దె చట్టం ప్రకారం, ఇంటి యజమానులు ఇష్టానుసారంగా అద్దెను పెంచలేరు. అద్దెదారులకు ఆస్తిపై శాశ్వత హక్కు లభించదు. , ఒప్పందం నమోదు చేయబడితే, అది రెండు పార్టీలకు బలమైన చట్టపరమైన రక్షణను అందిస్తుంది.

# అమ్మాయిలపై కాసుల వర్షం

# ఐసీసీ వన్డే ప్రపంచకప్‌నకు భారీ ప్రైజ్‌మనీ

**టోర్నీకి రూ. 122 కోట్లు**
**విజేతకు రూ. 40 కోట్లు**
**గతంతో పోల్చితే నాలుగు రెట్లు అధికం**



**దుబాయ్:** మరికొద్దిరోజుల్లో భారత్, శ్రీలంక వేదికలుగా మొదలుకాబోయే మహిళల వన్డే ప్రపంచకప్ ముందు మహిళా క్రికెటర్లకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) శుభవార్త చెప్పింది. వన్డే ప్రపంచకప్ ఈవెంట్‌కు మునుపెన్నడూ లేని విధంగా, పురుషుల క్రికెట్ కంటే ఎక్కువగా ప్రైజ్‌మనీని పెంచి అమ్మాయిలపై కాసుల వర్షం కురిపించనుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 02 వరకు 8 జట్లు పాల్గొనబోయే వన్డే ప్రపంచకప్ కోసం 13.88 యూఎస్ మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 122.5 కోట్లు) నగదు బహుమతిని ప్రకటించింది. న్యూజిలాండ్‌లో జరిగిన 2022 ఎడిషన్‌తో (రూ. 31 కోట్లు) పోల్చితే ఇది సుమారు నాలుగింతలు అధికం. ఈ మెగా ఈవెంట్‌లో విజేతగా నిలిచే జట్టుకు రూ. 39.55 కోట్లు (4.48 మిలియన్ యూఎస్ డాలర్లు) అందనుంది. గత ఎడిషన్‌లో టైటిల్ గెలిచిన ఆస్ట్రేలియాకు రూ. 11.65 కోట్ల ప్రైజ్‌మనీ దక్కింది. దానితో పోలిస్తే ఇది మూడింతలు ఎక్కువ కావడం విశేషం. 2025 ఎడిషన్‌లో రన్నరప్‌నకు రూ. 19.77 కోట్లు (2022లో రూ. 5.30 కోట్లు) దక్కనుంది. అబ్బాయిల కంటే అధికంభారత్ వేదికగా 2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ప్రైజ్‌మనీ (రూ. 88.26 కోట్లు) కంటే విజేతగా నిలిచే జట్టుకు రూ. 39.55 కోట్లు తాజా పెంపు అధికం. అప్పుడు ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా జట్టుకు దక్కిన మొత్తం (రూ. 35 కోట్లు) కంటే ఇప్పుడు మహిళల వరల్డ్ కప్ గెలుచుకున్న జట్టుకు (రూ. 40 కోట్లు) మరో రూ. 5 కోట్లు అదనంగా దక్కనుంది. ఇక ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో సెమీస్ చేరిన జట్లకు రూ. 9.89 కోట్లు (గత ఎడిషన్‌లో రూ. 2.65 కోట్లు) అందజేయనుండగా ఐదు, ఆరు స్థానాల్లో నిలిచే జట్లకు రూ. 4.50 కోట్లు అందనుంది. 7,8 స్థానాల్లో నిలిచే జట్లకు రూ. 2. 2 కోట్లు ఇవ్వనుండగా ప్రపంచకప్‌లో పాల్గొన్న ప్రతి జట్టుకూ అదనంగా రూ. 2 కోట్లు దక్కుతాయి. మహిళల క్రికెట్‌కు ప్రోత్సహించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఐసీసీ తెలిపింది.

# భారీగా పెరుగుతున్న బంగారం ధరలు



దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ హైకి చేరాయి. ఇటీవలికాలంలో గోల్డ్, సిల్వర్ రేట్లు క్రమేణా పెరుగుతూ సరికొత్త రికార్డులను సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సోమవారం తులం పసిడి, కిలో వెండి విలువ మరో రూ.1,000 చొప్పున ఎగిశాయి. దీంతో మునుపెన్నడూ లేనివిధంగా ఢిల్లీలో 99.9 స్వచ్ఛత (24 క్యారెట్) కలిగిన 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,05,670గా నమోదైంది. అలాగే కిలో వెండి రూ.1,26,000కు చేరిందని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. కాగా, శనివారం ఒక్కరోజే రూ.6,000 ఎగబాకడం గమనార్హం. సాధారణ కొనుగోలుదారులతోపాటు పరిశ్రమ వర్గాల నుంచి పెరుగుతున్న డిమాండ్ ధరలు విజృంభించేలా చేస్తున్నదని వ్యాపారులు అంటున్నారు. ఇదీ సంగతిఅంతర్జాతీయ కారణాలతోనే దేశీయంగా బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతున్నాయని బులియన్ మార్కెట్ వర్గాలు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నాయి. ఈ నెలలో వడ్డీరేట్లను అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ తగ్గిస్తుందన్న అంచనాలు, విదేశీ మార్కెట్లలో పసిడికి పెరుగుతున్న డిమాండ్, స్టాక్ మార్కెట్ల నుంచి గోల్డ్ వైపునకు మదుపరుల పెట్టుబడులు మారుతుండటం వంటివి రేట్లను ఎగదోస్తున్నట్టు నిపుణులు అభిప్రాయపడుతు న్నారు. డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం, భౌగోళిక-రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లు సైతం గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తునాయి. ఇదిలావుంటే గ్లోబల్ స్పాట్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు 22.51 డాలర్లు పుంజుకొని 3,470.51 డాలర్లు పలికింది. వెండి ఔన్స్ 40.47 డాలర్లుగా ఉన్నది. ఫ్యూచర్స్ మార్కెట్లలో నూఫ్యూచర్స్ మార్కెట్‌లోనూ రేట్లు ఎగిసిపడు తున్నా యి. దేశీయంగా మల్టీ ఎంసీఎక్స్‌పై అక్టోబర్ కాంట్రాక్ట్‌కుగాను తులం రూ.1,05, 937గా నమోదైంది. డిసెంబర్‌కు రూ.1,06, 539గా పలికింది. వెండి డిసెంబర్ కాంట్రాక్ట్‌కుగాను కిలో రూ.1,24,990గా ఉన్నది. ఇక అంతర్జాతీయంగా కోమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో డిసెంబర్ కాంట్రాక్ట్ రికార్డు స్థాయిలో ఔన్స్ 3,556.87 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ 14 ఏండ్ల గరిష్ఠాన్ని తాకుతూ ఔన్స్ 41 డాలర్లు పలకడం విశేషం. హైదరాబాద్‌లో. హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. 24 క్యారెట్ పసిడి రేటు తులం రూ.1,05,880గా నమోదైంది. ఈ ఒక్కరోజే రూ.930 పెరిగింది. అలాగే 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) ధర రూ.850 అందుకుని రూ.97,050 పలికింది. వరుసగా గత 6 రోజులుగా ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. 24 క్యారెట్ గోల్డ్ విలువ రూ.4,370 పెరిగింది. శనివారం ఒక్కరోజే 1,640 ఎగబాకడం విశేషం. 22 క్యారెట్ రేటూ రూ.3,550 ఎగిసింది. శనివారం రూ.1,500 పుంజుకున్నది.

# రిబకినాకు షాక్



న్యూయార్క్: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో మరో సీడెడ్ క్రీడాకారిణి ఇంటిబాట పట్టింది. వింబుల్డన్ మాజీ చాంపియన్, 9వ సీడ్ ఎలెనా రిబకినాకు నాలుగో రౌండ్లో చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి మార్కెటా వొండ్రుసోవా షాకిచ్చింది. వొండ్రుసోవా 4-6, 7-5తో రిబకినా (కజకిస్థాన్)ను కంగుతిని పించి యూఎస్ ఓపెన్‌లో రెండోసారి క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇక, టాప్ సీడ్ సబలెంక (బెలారస్) 6-1, 6-4తో క్రిస్టియానా బుక్సా (స్పెయిన్)ను, రెండో సీడ్ స్వియటెక్ 6-3, 6-1తో ఎకటరీనా (రష్యా)ను ఓడించి క్వార్టర్స్ చేరారు. బార్బరా క్రెజికోవా (చెక్) 1-6, 7-6(13), 6-3తో టేలర్ టౌన్‌సెండ్‌పై అద్భుత విజయం సాధించింది. అమెరికా ప్లేయర్ టేలర్ ఫ్రిట్జ్ 6-4, 6-3, 6-3తో 21వ సీడ్ థామస్ మచాక్ (చెక్)పై, అలెక్స్ డి మినార్ 6-3, 6-2, 6-2తో లియాండ్ర రైడీపై గెలిచారు. 15వ సీడ్ రుబ్లేవ్ 5-7, 3-6, 4-6తో ఫెలిక్స్ అగర్ అల్అస్సిమీ చేతిలో ఓడాడు. ఆసీస్ జోడీ యుకీ భాంబ్రి-మైకేల్ వీనస్ 6-1, 7-5తో ఎస్కోబార్-మిగ్వెల్ వరేలాను ఓడించింది.

# సామ్‌సంగ్ పలుచని మరో స్మార్ట్‌ఫోన్.




హైదరాబాద్, ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ సామ్‌సంగ్ దేశీయ మార్కెట్లోకి మరో 5జీ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఏ సీరిస్‌లో భాగంగా విడుదల చేసిన ఈ గెలాక్సీ ఏ17 5జీని ఏఐ ఇన్నోవేషన్‌తో తీర్చిదిద్దింది. రెండు రకాల్లో లభించనున్న ఈ స్మార్ట్‌ఫోన్ ప్రారంభ ధర రూ.18,999. దీంట్లో 6జీబీం12 8జీబీ రకం ధర రూ.18,999గాను, 8జీబీం 128 జీబీ రకం రూ.20,499, 8జీబీం256 జీబీ రకం రూ.23,499కి లభించనున్నట్టు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఆదిత్యా బాబర్ తెలిపారు. హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్బీఐకి చెందిన కార్డులతో కొనుగోలు చేసిన వారికి రూ.1,000 వరకు క్యాష్‌బ్యాక్‌తోపాటు సున్న వడ్డీతో జీరో డౌన్‌పేమెంట్, జీరో ప్రాసెసింగ్‌తో 10 నెలల వరకు ఎలాంటి వడ్డీ లేకుండా ఈఎంఐ చెల్లింపులతో కొనుగోలు చేయవచ్చును. 7.5 మిల్లీమీటర్ల మందం, 192 గ్రాముల బరువు, వాయిస్ మెయిల్, 50 మెగాపిక్సెల్ నో షేక్ కెమెరా, 6.7 ఇంచుల ఫుల్ హెచ్‌డీ-సూపర్ అమోలెడ్ డిస్‌ప్లే, 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 25 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ ఫోన్ దేశవ్యాప్తంగావున్న అన్ని రిటైల్ స్టోర్లు, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూ జివ్ స్టోర్లు, ఇతర ఆన్‌లైన్లోనూ లభించనున్నది.

## పెళ్లైన 13 ఏళ్లకి ప్రెగ్నెంట్ బేబి బంప్ ఫొటోలు షేర్ చేసిన జల్సా హీరోయిన్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన సూపర్ హిట్ సినిమాల్లో జల్సా చిత్రం ఒకటి. ఈ మూవీ త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కగా ఇందులోని పవర్ ఫుల్ డైలాగ్స్ ప్రేక్షకులకి పూనకాలు తెప్పించాయి. యుద్ధంలో గెలవడమంటే శత్రువును చంపటం కాదు శత్రువును ఓడించటం అంటూ పవన్ చెప్పిన డైలాగ్స్ కి థియేటర్ హోరెత్తిపోయింది. ఇక ఈ సినిమాలో పవన్ కళ్యాణ్‌కి జంటగా ఇలియానాతో పాటు పార్వతీ మెల్టన్ నటించింది. పార్వతి 2005లో వచ్చిన వెన్నెల అనే సినిమాతో హీరోయిన్ గా పరిచయం కాగా, ఆ తర్వాత గేమ్, అల్లరే అల్లరి,మధుమాసం సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాలు ఏవి పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి.జల్సా సినిమాలో నటించే అవకాశం రాగా, అందులో తన పాత్రతో మెప్పించింది. ఆ తర్వాత మహేష్ బాబు హీరోగా నటించిన దూకుడు సినిమాలో స్పెషల్ సాంగ్ లో మెరిసి అలరించింది. ఇక 2012లో వచ్చిన యమహో యమహ సినిమా తర్వాత ఈ అమ్మడు మళ్లీ వెండితెరపై కనిపించలేదు. కాగా సినిమాలకు దూరంగా ఉంటున్న పార్వతి.. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ తన క్యూట్‌నెస్‌తో అలరిస్తూ ఉంటుంది. పార్వతి మెల్టన్ 2012 లో అమెరికాలో ఉన్న బిజినెస్ మెన్ ని పెళ్లి చేసుకొని అక్కడే సెటిల్ అయింది. సినిమాలు మానేసి అక్కడ బిజినెస్‌లు చూసుకుంటూ ఉంది.తాజాగా పార్వతి మెల్టన్ తన బేబీ బంప్ ఫోటోలను తర్వాత ఈ అమ్మడు మళ్లీ వెండితెరపై సోషల్ మీడియాలో షేర్ చేయగా, ఇవి చూసిన నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. బేబి బంప్‌లోను మరీ ఇంత హాట్ గా ఫొటో షూట్ చేయాలా అని అంటున్నారు. మరి కొందరు కాబోయే మామ్ కి కంగ్రాట్స్ అంటూ విషెస్ చెబుతున్నారు. ఇటీవల తన కేరీర్ పై పార్వతి ఆసక్తికర కామెంట్స్ చేసింది. తన కెరీర్ పాడవడానికి కారణం ఇద్దరు డైరెక్టర్స్ అని చెప్పుకొచ్చిన ముద్దుగుమ్మ వారి పేర్లు మాత్రం చెప్పలేదు. కాని అప్పట్లో కొంతమంది డైరెక్టర్ల పేర్లు వినిపించాయి.ఆ డైరెక్టర్లు ఎవరో సినీ ఇండస్ట్రీ గురించి తెలిసిన చాలా మందికి తెలుసు అని పేర్కొంది.

## ఖైదీ 2'కి సంగీత దర్శకుడిని మార్చబోతున్న లోకేష్ కనగరాజ్




తమిళ హీరో కార్తీ , తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ ఖైదీ . 2019లో విడుదలైన ఈ చిత్రం కార్తీ కెరీర్‌లో మంచి విజయాన్ని నమోదు చేసింది. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఎప్పుడు రాబోతుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. కూలీ సినిమా విడుదల తర్వాత ఖైదీ 2 ఉండబోతుందని దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఇప్పటికే ప్రకటించాడు. దీంతో త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ సినిమా సంగీత దర్శకుడికి సంబంధించిన ఒక విషయం ప్రస్తుతం హాట్‌టాప్‌కిగా మారడంతో పాటు అభిమానులలో అందోళనకి గురిచేస్తుంది. ఇంతకీ ఆ విషయం ఏమిటంటే. .తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ మాట్లాడుతూ.. తన తదుపరి సినిమాలన్నింటికీ అనిరుధ్ రవిచందర్‌తోనే కలిసి పనిచేస్తానని లోకేష్ సంచలన ప్రకటన చేశాడు. అనిరుధ్ రిటైర్ అయ్యేంతవరకు మరొకరితో పనిచేయబోనని లోకేష్ తెలిపాడు. దీంతో లోకేష్ చేసిన వ్యాఖ్యలు 'ఖైదీ' అభిమానులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. 'ఖైదీ' మొదటి భాగం బ్లాక్ బస్టర్ హిట్ కావడానికి ముఖ్య కారణం సంగీత దర్శకుడు సామ్ సి.ఎస్అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్. పాటలు లేని ఈ చిత్రానికి సామ్ అందించిన బీజీఎం ప్రాణం పోసింది. ముఖ్యంగా కార్తీ బిర్యానీ తినే సీన్‌లో వచ్చే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అయితే సినిమాకే హైలైట్‌గా నిలిచింది. దీంతో 'ఖైదీ 2'లో కూడా సామ్ సి.ఎస్. మ్యాజిక్‌ను మరోసారి చేశాడు. అనిరుధ్ రిటైర్ అయ్యేంతవరకు చూస్తామని అభిమానులు ఆశించారు. అయితే సడన్‌గా లోకేష్ మాత్రం నేను అనిరుధ్‌తో తప్ప ఇంకా ఎవరితో పని చేయనని చెప్పడం మూవీ లవర్స్‌ని అందోళన పరుస్తుంది.అనిరుధ్ గొప్ప సంగీత దర్శకుడే అయినప్పటికీ 'ఖైదీ' మొదటి భాగంలో సామ్ సి.ఎస్. సృష్టించిన బీజీఎం స్థాయిని ఆయన అందుకో గలరా అని అభిమానులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు 'ఖైదీ 2' చిత్రం మరింత ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయని కూడా వార్తలు వస్తున్నాయి. లోకేష్ 'కూలీ' తర్వాత రజనీకాంత్, కమల్ హాసన్‌లతో ఒక భారీ ప్రాజెక్ట్‌ను రూపొందించే పనిలో ఉన్నారని, అలాగే నటుడిగా కూడా అరంగేట్రం చేయబోతున్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 'ఖైదీ 2' ఎప్పుడు మొదలవుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## ఇది కదా రా సినిమా అంటే. పెట్టింది రూ.30కోట్లు





ప్రస్తుతం ఉన్న ట్రెండ్ లో చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేదు.. కథ కథనం బాగుంటే చాలు సినిమాలు భారీ విజయాలు అందుకుంటుంటాయి. కొన్ని సినిమాలు అంచనాలు లేకుండా వచ్చి మంచి విజయాలను అందుకున్న సినిమాలు ఎన్నో ఉన్నాయి.. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన సినిమాలు ఊహించని విధంగా ఫ్లాప్ అవుతున్నాయి. అలాగే కొన్ని సినిమాలు వందలకోట్లు వసూల్ చేస్తున్నాయి. అలాగే చిన్న సినిమాలు అంటే తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన సినిమాలు వందల కోట్లు వసూల్ చేస్తున్నాయి. చిన్న సినిమాలు కూడా పాన్ ఇండియా రేంజ్ లో హిట్ అవుతున్నాయి. ఇప్పుడు ఓ చిన్న సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లు రాబడుతుంది. ఆ సినిమా బడ్జెట్ రూ.30 కోట్లు..కేవలం మూడు రోజుల్లోనే రూ.35 కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకూ ఆ సినిమా ఏదంటే..ఈ సినిమాలో ఓ యంగ్ బ్యూటీ ప్రధాన పాత్రలో నటించింది. ఈ సినిమా రానున్న రోజుల్లో భారీ కలెక్షన్స్ సాధించడం ఖాయం. ఇంతకూ ఈ సినిమా పేరు ఏంటంటే.. లూకా చాప్టర్ వన్: చంద్ర. ఈ సినిమాలో అందాల భామ కళ్యాణి ప్రియదర్శన్ హీరోయిన్ గా నటించింది. డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను దుల్కర్ సల్మాన్ తన బ్యానర్ వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్ పై తెరకెక్కించారు. మలయాళంలో తెరకెక్కిన సూపర్‌హీరో థ్రిల్లర్ ఇది.ఇంత పెద్ద స్టార్ ఎలా అయ్యాడో అర్థంకావడం లేదు..ప్రభాస్ కల్కి 2లో ఆ యంగ్ హీరో కూడా.. అభిమన్యుడి పాత్రలో ఎవరంటే ఈ సినిమా మంచి టాక్ తో దూసుకుపోతుంది ఈ సినిమా.. మొదటి రోజు రూ.2.7 కోట్ల ఓపెనింగ్‌తో మొదలయ్యింది. ఆగస్టు 28న విడుదలైన పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. మొదటి మూడు రోజుల్లో ఇండియాలో రూ.13.95 కోట్ల నెట్ కలెక్షన్స్ . గ్రాస్ కలెక్షన్స్ రూ. 16.46 కోట్లు వసూల్ చేసింది. ప్రపంచవ్యాప్తంగా రూ. 35 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసుకుంది. ఈ సినిమా బడ్జెట్ రూ. 30 కోట్లతో తెరకెక్కింది. ఇక ఈ సినిమాలో అరుణ్ కురియన్, చందు సలీంకుమార్, నిశాంత్ సాగర్, రఘునాథ్ పాలేరి, విజయరాఘవన్ కీలక పాత్రలో నటించారు. మలయాళ బాక్సాఫీస్ దగ్గర నయా రికార్డ్ క్రియేట్ చేస్తుంది.

## పవన్ కళ్యాణ్‌కి మోదీ విషెస్




ఏపీ డిప్యూటీ సీఎం, హీరో పవన్ కళ్యాణ్ ఈ రోజు తన పుట్టిన రోజు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి బర్త్ డే విషెస్ తెలపడం విశేషం. శ్రీ పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకంక్షాలు. ఎంతో మంది ప్రజల హృదయాల్లో, మనస్సులో మీరు చెరగని ముద్ర వేశారు. సుపరిపాలనపై దృష్టి సారిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయేను బలోపేతం చేస్తున్న మీరు దీర్ఘాయుష్షుతో సంతషంగా జీవించాలని ప్రార్థిస్తున్నాను అంటూ మోదీ ట్వీట్ చేశారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా తన మామ పవర్ స్టార్ కి బ్యూటిఫుల్ విషెస్ తెలియజేశారు. "పవర్ స్టార్, డిప్యూటీ సీఎంకి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు" అంటూ ట్వీట్ చేశారు.ప్రముఖ నిర్మాత బండ్ల గణేశ్ తనదైన శైలిలో సోషల్ మీడియా ద్వారా తన బాస్‌కి బర్త్ డే శుభాకాంక్షలు తలిపారు. చరిత్రలో ఒకే ఒక్కడు. కోట్ల మంది గుండెల్లో ఆశాజ్యోతిగా మారిన మహోన్నత వ్యక్తి పవన్ కల్యాణ్. మీ పుట్టుకే ఒక అద్భుతం. హ్యాపీ బర్త్ డే మై బాస్" అని ఆయన తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆనందంగా, మహోన్నతంగా జీవించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్లు తెలిపారు.కాగా, పవన్ హీరోగా బండ్ల గణేష్.. 'తీన్ మార్', 'గబ్బర్ సింగ్' చిత్రాలను నిర్మించిన విషయం తెలిసిందే.ఇక పవన్ కళ్యాణ్‌కి సాయి ధరమ్ తేజ్ కూడా ప్రత్యేక విషెస్ తెలిపారు.నాకు పట్టుదల నేర్పించి, నాలో ఆత్మవిశ్వాసం నింపిన నా గురువుకి జన్మదిన శుభాకాంక్షలు. హ్యాపీ బర్త్ డే మామ అని ట్వీట్ చేశారు. మీరు లక్షల మందికి స్ఫూర్తి. నిజమైన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ దర్శకుడు జ్యోతికృష్ణ ట్వీట్ చేశారు. ఇక పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ చిత్రం నుండి ఓ పోస్టర్ విడుదల చేసి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసింది చిత్ర బృందం. ఈ పోస్టర్‌తో ఓజీ మూవీని సెప్టెంబర్ 25 విడుదల చేయనున్నట్టు కన్ఫాం చేశారు.

## తమ్ముడు పవన్ కు చిరు శుభాకాంక్షలు



సెప్టెంబర్ 2... పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా పవన్ అభిమానులు, జనసేన కార్యకర్తలు, సినిమా రంగానికి చెందిన వ్యక్తులు, రాజకీయ పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి సైతం తమ్ముడు పవన్ కళ్యాణ్ కు తన శుభాకాంక్షలు తెలియచేశారు. 'చలన చిత్ర రంగంలో అగ్రనటుడిగా, ప్రజా జీవితంలో జనసేనానిగా, ఏపీ డిప్యూటీ సీఎం గా ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్న కళ్యాణ్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు. ప్రజాసేవలో నువ్వు చూపుతున్న అంకిత భావం చిరస్మరణీయం. ప్రజలందరి ఆశీస్సులతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యలతో ప్రజలకు మార్గదర్శకుడిగా నిలవాలని ఆశీర్వదిస్తున్నాను. దీర్ఘాయుష్మాన్ భవ' అని తమ్ముడు పవన్ తో ఉన్న ఫోటోను చిరంజీవి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మెగాభిమానులు ఈ పోస్ట్ ను వైరల్ చేస్తున్నారు

## ఒక్క సినిమాతోనే సెన్సేషన్



మీద దూసుకుపోతుంది. ఒక్క సినిమాతోనే స్టార్ డమ్ సంపాదించుకున్న ఈ హీరోయిన్.. ఇప్పుడు స్టార్ హీరోల పక్కన కనిపించనుంది. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.. ? సౌత్ ఇండస్ట్రీలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది.ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ రుక్మిణి వసంత్. కన్నడ భామ.. రక్షిత్ శెట్టి నటించిన సప్త సాగరాలు దాటి సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. ఇందులో ఆమె మిడిల్ క్లాస్ అమ్మాయిలా కనిపిస్తూనే ఒక మంచి భార్యగా నటించి మెప్పించింది. ఈ మూవీ తెలుగులోనూ భారీ హిట్ అయ్యింది. ఆమె మరెవరో కాదండి.. హీరోయిన్ రుక్మిణి వసంత్. కన్నడ భామ.. రక్షిత్ శెట్టి నటించిన సప్త సాగరాలు దాటి సినిమాతో ఒక్కసారిగా సెన్సేషన్ అయ్యింది. ఇందులో ఆమె మిడిల్ క్లాస్ అమ్మాయిలా కనిపిస్తూనే ఒక మంచి భార్యగా నటించి మెప్పించింది. ఈ మూవీ తెలుగులోనూ భారీ హిట్ అయ్యింది.సప్త సాగరాలు దాటి సినిమాతో నటిగా మంచి మార్కులు కొట్టేసిన ఈ అమ్మడు.. ఆ చిత్రంలో ఆమె లుక్స్, యాక్టింగ్ కు జనాలు ఫిదా అయ్యారు. సప్త సాగరాలు దాటి రెండు సినిమాలతో బాగా పాపులర్ అయ్యి వరుస అవకాశాలు తెచ్చుకుంది. సప్త సాగరాలు దాటి సినిమాతో నటిగా మంచి మార్కులు కొట్టేసిన ఈ అమ్మడు.. ఆ చిత్రంలో ఆమె లుక్స్, యాక్టింగ్ కు జనాలు ఫిదా అయ్యారు. సప్త సాగరాలు దాటి రెండు సినిమాలతో బాగా పాపులర్ అయ్యి వరుస అవకాశాలు తెచ్చుకుంది.కన్నడలో బానదారియల్లి, భగీర, భైరతి రణగల్ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. తమిళంలో ఎస్, తెలుగులో అపుడో ఇపుడో ఎపుడో సినిమాలతో అలరించింది. ఇక తాజాగా తమిళంలో శివకార్తికేయన్ సరసన మదరాసి సినిమాలో నటించింది. ఈ మూవీ సెప్టెంబర్ 5న విడుదల కానుంది. కన్నడలో బానదారియల్లి, భగీర, భైరతి రణగల్ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. తమిళంలో ఎస్, తెలుగులో అపుడో ఇపుడో ఎపుడో సినిమాలతో అలరించింది. ఇక తాజాగా తమిళంలో శివకార్తికేయన్ సరసన మదరాసి సినిమాలో నటించింది. ఈ మూవీ సెప్టెంబర్ 5న విడుదల కానుంది.ప్రస్తుతం ఈ అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ డ్రాగన్ సినిమా, యష్ టాక్సిక్, రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 సినిమాల్లో నటిస్తుంది. ఇవన్నీ భారీ పాన్ ఇండియా సినిమాలు కావడం విశేషం. ఇవే కాకుండా తెలుగు, తమిళంలో మరిన్ని అవకాశాలు అందుకుంటుంది. ప్రస్తుతం ఈ అమ్మడు ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ డ్రాగన్ సినిమా, యష్ టాక్సిక్, రిషబ్ శెట్టి కాంతార చాప్టర్ 1 సినిమాల్లో నటిస్తుంది. ఇవన్నీ భారీ పాన్ ఇండియా సినిమాలు కావడం విశేషం. ఇవే కాకుండా తెలుగు, తమిళంలో మరిన్ని అవకాశాలు అందుకుంటుంది.

## నా వోడ్కా ఎక్కడ



జగపతిబాబును ఆడేసుకున్న ఆర్జీవీఆర్జీవీ, సందీప్ కు సంబంధించిన ప్రోమో రిలీజ్ అయ్యి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మొదటిసారి వర్మ.. జగపతి షోలో డ్యాన్స్ వేశాడు. బోటనీ పాఠముంది సాంగ్ కు చిందులు వేసి షాక్ ఇచ్చాడు. ఇక అందరినీ జగపతి ఆడుకుంటే.. ఆయనను వర్మ ఆడేసుకున్నాడు. ఇక వర్మకు తోడుగా మరో డైరెక్టర్ సందీప్ రెడ్డిని పిలిచిన జగపతి ఆయనకు వెళ్లే ముందు వోడ్కా బాటిల్ ఇవ్వడం దానికి వర్మ.. నాకెందుకు ఇవ్వలేదు వోడ్కా.. సందీప్ సూపర్ డైరెక్టర్ నేను కాదు అనా అని బాంబ్ లు పేల్చాడు.ఇక ఈ ప్రోమో అంతా సరదాసరదాగా కట్ చేశారు. జగపతి.. ఇద్దరినీ ప్రశ్నలు అడగడం.. వర్మ రివర్స్ లో సమాధానాలు చెప్పడం ఆకట్టుకుంటుంది. గర్ల్ ఫ్రెండ్స్ సంగతి ఏంటి అంటే.. మమ్మల్ని మేము ప్రేమించుకోవడానికే టైమ్ లేదన్నప్పుడు.. వేరేవారి గురించి ఏం ఆలోచిస్తామని వర్మ సెటైర్ వేశాడు. ఇక సార్ మనిద్దరం క్లాస్మేట్స్ అయితే ఎలా ఉండేది అని సందీప్ అనగా.. ఒకరు అమ్మాయి అయితే బావుండేది అని వర్మ జోక్ వేశాడు. ఒక డెవిల్, ఒక యానిమల్ కలిసి కూర్చొని మూసి మూసి నవ్వులు నవ్వుతుంటే బావుందని జగపతి బాబు చెప్పడం అదిరిపోయింది. ప్రస్తుతం ఈ ప్రోమో నెట్టింట వైరల్ గా మారింది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com